ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 279, పేజీలు : 12 వెల : 6.50

పంజాబ్ రైతులు వ్యర్థాల కాల్చివేత ఆపేయాలి: సుప్రీం
5లో
జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత

మంచి చెడులు గుర్తించి

# అండగా నిలవండి


మంగళవారం పుటపర్తిలో బహూకరించిన నాగలితో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

## అన్నివర్గాల ప్రజాసంక్షేమానికి అహరహం కృషి చేశా..
## సత్యసాయి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి
## ఎన్నో విప్లవాత్మక మార్పులతో మీ భవిష్యత్తుకు బాటలు వేశా: సిఎం జగన్
## రైతుభరోసా నిధులను పంపిణి చేసిన ముఖ్యమంత్రి

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తమ ప్రభుత్వ హాయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఓ విప్ల వాత్మకమైన మార్పులుతీసుకువచ్చి మంచి చేశామని, ఆ మంచే ప్రజా దరణగా మారి నన్ను ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళ వారం పుట్టపర్తిలో రైతుభరోసా, పిఎంకిసాన్ 5వ సంవత్సరం రెండవ విడత మొత్తాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మీ కుటుంబంలో మంచి జరిగి ఉంటే నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించండి అని ఆయన కోరుకున్నారు. ప్రజాసంక్షేమంలో ఏ ప్రభుత్వం ఏమి చేసిందో తేడాను గుర్తించి ఆ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుకున్నారు. భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులు మాకు మెండుగా ఉన్నాయన్నారు. చంద్రబాబు ప్రజా సంక్షేమంకంటే స్వామ్యుల కోసమే ఆ నాడు ఆలోచించారు తప్ప అభి వృద్ధి చేసింది శూన్యమన్నారు. 14 సంవత్సరాల బాబు హాయాంలో విప్లవాత్మకమార్పులు శూన్యమని, నేడు ఎన్నో విప్లవాత్మక మార్పులతో ప్రజా సంక్షేమానికి బాటలు వేశామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజులలో అబద్ధాలు, మోసాలు ఎక్కువ అవుతాయి జాగ్రత్త సుమా, ప్రతి ఇంటికి కెజి బంగారం, బెంజ్ కారు అంటూ మోసాలకు గురి చేసే పరిస్థితులు దాపురిస్తాయన్నారు. 4సంవత్సరాల వైఎస్ఆర్‌సిపి పాల నలో మీ కుటుంబంలో మంచి జరిగిందా?లేదా? తెలుసుకొని మీ బిడ్డ లకు తోడుగా నిలవండని కోరారు. గెలవడానికి దేవుని దయ ప్రజలకు మంచిచేసినందుకు మీ దయా తప్ప ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.53లక్షల మంది
≫2


మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఫిర్యాదు చేస్తున్న నారా లోకేష్ ఇతర టీడీపీ నేతలు

## అణచివేత వైఖరితో
# నిరంకుశ ప్రభుత్వం
### జగన్ సర్కార్‌పై గవర్నర్‌కు లోకేష్ బృందం ఫిర్యాదు

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభుత్వం నిరంకుశంగా, అణచివేత వైఖరితో వ్యవహరిస్తుందని తెలుగుదేశంపార్టీ నాయకులు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. సీఎం జగన్ నేతృత్వంలోని వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం విపక్షాలపై అడుగడుగునా కక్షసాధింపు వైఖరితో వ్యవహరిస్తుందని అభియోగించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా
≫2


మంగళవారం కర్నూలులో రైతుగర్జన ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రైతు గర్జన మహార్యాలీలో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గిడుగు
## అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వాలు
## ముఖ్యఅతిథిగా రఘువీరా రాక

# రైతును ఆదుకోండి

**కర్నూలుకలెక్టరేట్, నవంబర్7,ప్రభాతవార్త:** దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెడితే దేశానికి అరిష్టమని పల్లెలు దేశానికి పట్టుకొమ్మలమని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పారని కాని నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను చిన్న చూపు చూస్తున్నాయని,రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నా నివారణ చర్యలు చేపట్టడంలేదని ఆంధ్ర ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విమర్శించారు. మంగళవారం కర్నూలు,నంద్యాల జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారీగా రైతుగర్జన ర్యాలీ స్థానిక అంబేద్కర్ భవన్ నుండి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు,రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిడుగు రుద్ర రాజు మాట్లాడుతూ గుంటూరు, నర్సరావుపేట, ఆదోని, అనంతపురం జిల్లాల్లోని కరువు ప్రాంతాల ను పరిశీలించడం జరిగిందని ఇటీవల పల్నాడు ప్రాంతంలో శ్రీకాంత్ అనే యువరైతు ఆత్మహత్య చేసుకోవడం ఎంతో విచారకరమని కౌలుకు తీసు కున్న భూమిని సాగుచేసుకోలేక పెట్టుబడి అధిక భారమై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఆలూరు ప్రాంతంలో సుమారు 15 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రాష్ట్రంలో 685 మండ లాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 13 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం జాతీయ విపత్తు సంస్థ అంచనాల ప్రకారం వర్షాభావాన్ని బట్టి సుమారు 449 మండలాలు కరువు మండ లాలుగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిపితే ప్రభుత్వాలు స్పందించకపోవడం శోచనీ యమన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుం బాలకు రూ.25లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పంటనష్టం కింద ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడం,వినతిపత్రాన్ని కలెక్టర్ ద్వారా ముఖ్యమం త్రికి పంపాలని కోరడం జరిగిందని ఈ విధమైన రైతు గర్జన కార్యక్రమాలు రాష్ట్రం మొత్తం మీద చేపట్టడం జరుగుతుందని ఈనెల 9వ తేదీ విజయ నగరంలో,10వతేదీ శ్రీకాకుళంలో రైతుగర్జన ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రమం తా కరవు విలయతాండవం చేస్తుందని రాష్ట్రంలో చినుకు పడటంలేదని కాలువల కింద సాగుచేసు కున్న పంటలు కూడా పండటంలేదని అన్ని పంటలు ఎండిపోయి రైతులు పెట్టిన
≫2



## చంద్రబాబు ఐఆర్ఆర్ కేసు ముందస్తు బెయిలుపై విచారణ 22కు వాయిదా

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసులో తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. తదుపరి విచారణ ను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసారు. స్కిల్‌డెవలప్మెంట్ కేసులో చంద్ర బాబు మధ్యంతర బెయిల్‌పై ఉన్నందున ఆ గడువు వరకు ఆయనను అరెస్ట్ చేయబోమని ఏపీప్రభుత్వ అడ్వోకేట్ జనరల్(ఏజీ) హైకోర్టు తెలిపారు. మధ్యం తర బెయిల్ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. తొందరపాటు చర్యలేమీ తీసు కునే ఉద్దేశంలేదని ఏజీ తెలిపారు. రాజధాని నగర బృహత్ ప్రణాళిక,ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ నిర్ణయం వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నా యంటూ అందిన ఫిర్యాదుతో ఏపీ సీఐడీ చంద్రబాబుపై కేసు నమోదు చేసారు. చంద్రబాబు స్కిల్‌స్కామ్‌లో నాలుగువారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఆయనకు బెయిల్ లభించింది. మంగళవారం ఆయన హైదారాబాద్ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఐవోఎల్ చికిత్స చేయించుకున్నారు.

**ఇసుక స్కామ్‌లో చంద్రబాబుపై నమోదైన నేడు విచారణకు వచ్చే అవకాశం:** ఉచిత ఇసుక పథకం పేరుతో స్కామ్‌కు పాల్పడ్డారన్న అభియోగంతో చంద్ర బాబుపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు
≫2

## దొంగ ఓట్ల కేసు విచారణ నుంచి తప్పుకొన్న 'సుప్రీం'న్యాయమూర్తి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ దొంగ ఓట్లపై సుప్రీం కోర్టులో మంగళ వారం విచారణకు వచ్చింది. ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు సుప్రీంకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. గతంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసినందున ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు మిశ్రా ప్రకటించారు. ఏపీలో దొంగ ఓట్లపై మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఆధ్వర్యంలోని సిటిజెన్స్ ఫర్ డెమె క్రసీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేప ట్టింది. ఈ క్రమంలో కేసు విచారణ నుంచి తాను తప్పుకుంటున్నట్లు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రకటించారు. దీంతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలతో మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని రిజిస్ట్రీకి బిఆర్ గవాయి సూచించారు. జస్టిస్ పికే మిశ్రా గతంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా వెళ్ళారు. దొంగ ఓట్ల కేసు విచారణ సందర్భంలో తన పూర్వ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకునే పీకే మిశ్రా విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేసారు. అంతకు మించి ఆయన ఎటువంటి వా ఖ్యానం చేసారు. ఈ కేసు విచారణ ఏ బెంచి లిస్టు అవుతుందనే విషయంపై రెండు,మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో
# పలు సంస్కరణలు
### పిల్లలకు పైలట్ ప్రాజెక్టుగా ఫ్లేవర్డ్‌మిల్క్ అందజేత
### ఆదివాసీ గురుకుల పాఠశాలల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారుల నియామకం

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ, శిశు సంక్షేమం ప్రధాన అభివృద్ధి లక్ష్యంగా అం గన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలను చేపట్టి నట్లు సీఎం జగన్ పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యంలో భాగంగా రక్తహీనత సమస్య పరిష్కారాన్ని ఒక నిర్దేశిత లక్ష్యంతో పూర్తి పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామీణ స్త్రీలల్లో అత్యధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. బాలింతలు,చూలింతల ఆరోగ్యం విష యంలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇదే సందర్భంలో రూ.3,364 కోట్లతో సంక్షేమ హాస్ట ళ్ళతోసహా అన్ని గురుకుల పాఠశాలల్లో నాడు, నేడు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి హాస్టల్‌లో 10 రకాల వస్తువులను వంటగదిలో ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా,శిశు సంక్షేమశాఖ, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లా డుతూ హాస్టళ్ళ సంక్షేమానికి మొదటి విడుతలో భాగంగా హాస్టళ్ళ కోసం రూ.1500కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పనులన్ని వచ్చే యేడాది జనవరిలో ప్రారంభానికి కార్యచరణను సిద్ధం చేస్తున్నామన్నారు. అంగన్‌వా డీలలో సూపర్‌వైజర్ల పోస్టులను భర్తీ చేసా మన్నారు. అంగన్‌వాడిల్లో పాలసరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వాటి ఫలితాలను సమీ క్షించాలన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరుశాతం పంపిణీ జరిగినట్లు అధికారులిచ్చిన సమాచారం పట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు. డిసెంబరు 1 నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్లేవర్డు మిల్క్‌ను అమలు చేయడానికి చర్యలు తీసుకున్నా మన్నారు. మొదట పైలెట్ ప్రాజెక్ట్ కింద ముందుగా కొన్ని అంగన్‌వాడీ అమలు చేస్తా మన్నారు, ఆ తరు వాత మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని అంగన్ వాడీల్లో సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాల న్నారు, అంగన్‌వాడీలలో టాయిలెట్లు నిర్వహణ, పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలన్నారు, మొత్తం మూడు దశల్లో నాడు,నేడు కార్యక్రమం అమలవు తుందన్నారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్ళతో కలిపి 3013చోట్ల నాడు,నేడు పనులు జరుగుతు న్నాయన్నారు. ఇందులో భాగంగా సుమారు 1366 చోట్ల నాడు,నేడు పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని హాస్టళ్ళన్నిం టిని కుడా నాడు,నేడులో యుద్ధప్రతిపాదికన బాగు చేయాలని సీఎం జగన్ సమావేశంలో ఆదేశించారు. హాస్టళ్ళు,అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్షేమానికి సంబంధించి టోల్‌ఫ్రీ నెంబర్లు ప్రత్యేకంగా ఉం డాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కార్య క్రమం అమలులో లోపాలు తలెత్త కూడదన్నారు. ఈ పథకం కింద మనం మహిళలు,పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడు లేని రీతిలో రూ.1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీ చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోం దన్నారు. ఆదిశలో మనం చర్యలను
≫2





మంగళవారం పుట్టపర్తిలో రైతుభరోసా మెగా చెక్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# మంచి చెడులు గుర్తించి అండగా నిలవండి

రైతన్నలకు 2204.77 కోట్ల రైతుభరోసా పీఎం కిసాన్ సాయాన్ని నేడు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ అవుతున్నాయన్నారు. నేటి ప్రభుత్వంలో ఎలాంటి దళారీ వ్యవస్థ లేదన్నారు. రాష్ట్రంలో అర ఎకరా ఉన్న రైతాంగం 50శాతం ఉన్నారని, పెట్టుబడిక్తై రైతులు అప్పులు చేసి ఇబ్బంది పడుతున్న దృష్ట్యా రైతన్నలకు వైఎస్ఆర్ ప్రభుత్వం వైఎస్ఆర్ రైతుభరోసా అందజేసి అండగా నిలుస్తోందన్నారు. ప్రతి యేటా ఒక్కో రైతుకు రూ.13,500లు చొప్పున ఇప్పటి వరకు ప్రతి రైతుకు రూ.65,500లు రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వ హయాంలో రైతుభరోసా క్రింద 33,209.81 కోట్లు రైతులకు అందించామన్నారు. 14సంవత్సరాలపాటు 3సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నచంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి నిరుపేద, అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఏమిచేశారో చెప్పాలని ప్రశ్నించారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయిలో 10,700 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైతన్నను చెయ్యిపట్టుకొని నడిపించే పరిస్థితి ఈ ప్రభుత్వంలో జరుగుతున్నదన్నారు. వైసిపి,టిడిపి ప్రభుత్వాలలో రైతు సంక్షేమంలో తేడాను గుర్తించాలన్నారు. గతటిడిపి ప్రభుత్వంలోఎప్పుడూ కరువు కాటకాలతోరైతులు తల్లడిల్లేవారని,నేడు వాటికి తావేలేదన్నారు.ఇన్‌పుట్ సబ్సిడీ, పంటనష్టపరిహారం సకాలంలోఅందిస్తున్నది వైసిపి ప్రభుత్వమేనన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి అందులో కనీస మద్దతు ధరకై ఆర్‌బికె ద్వారా 8వేల కోట్లను వెచ్చించి రైతులకు అందించామన్నారు. గతంలో సున్నావడ్డీ,రుణమాఫీ, వంటివి అటకెక్కాయని, సున్నావడ్డీ అంటే ప్రస్తుత ప్రభుత్వంలో నిజమైన అర్థంతో అందిస్తున్నామన్నారు. భూముల రికార్డులను ఆధునీకరిస్తూ సమగ్ర భూ సర్వే చేపట్టడంతో పలు సమస్యలకు శాశ్వత పరిష్కారం మార్గం సుగమం అయ్యిందన్నారు. 20 సంవత్సరాలకు పైబడ్డ అస్సైన్ భూములకు, చుక్కల భూములకు శాశ్వత భూ హక్కు కల్పిస్తున్నామని, ఆనాడు చంద్రబాబునాయుడు వీటిపై ఎందుకు దృష్టి సారించలేదని సిఎం ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో కరువు మాశాం,కరువు ఉన్నప్పుడు చంద్రబాబు ఏం చేశారంటే రుణమాఫీ చేస్తామని రైతాంగాన్ని మోసం చేశారన్నారు.గత ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో రైతు సంక్షేమం కోసం 15వేల కోట్లు కేటాయించగా, నేడు 53 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి 1.75 లక్షల కోట్లు వెచ్చించామన్నారు. నేడు అక్కచెల్లెమ్మల కోసం రూ.2.40 లక్షల కోట్లు వారి ఖాతాల్లోకి చేర్చామని, అవి చంద్రబాబు హయాంలో ఎవరిజేబుల్లోకి వెళ్లాయో తెలియజేయాలన్నారు. చంద్రబాబుకు అధికారం ఎందుకు కావాలి? రాష్ట్రాన్ని దోచుకునేందుకు, పంచుకునేందుకా? అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభ్యర్థన మేరకు నియోజకవర్గంలోని 31రహదారుల అభివృద్ధికి రూ.35కోట్లు మంజూరుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. కాగా, ముఖ్యమంత్రి ప్రసంగం ఆద్యంతం ఎక్కడా కూడా శ్రీసత్యసాయిజిల్లా ప్రస్తావన లేకుండా అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో అంటూ ముఖ్యమంత్రి ఉప్పరిచడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్ది రెడ్డిరామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, ఉష శ్రీ చరణ్, కాకాని గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పి ఛైర్ పర్సన్ బోయగిరిజమ్మ, ఎంపిలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తిప్పేస్వామి,మాలగుండ్ల శంకర్‌నారాయణ, సిద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి,తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి,అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, రాష్ట్ర రజక కార్పొరేషన్ ఛైర్మన్ మీసాల రంగన్న, ప్రభుత్వ విద్యాసలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు,ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా వైస్ ఛైర్‌పర్సన్ జి.లక్ష్మీనరసమ్మ, ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఃత, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సిడబ్ల్యూసి ఛైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, వాల్మీకి బోయ కార్పొరేషన్ ఛైర్మన్ పోగాకు రామచంద్రలతో పాటు వివిధ శాఖల రాష్ట్ర అధికారులు, జిల్లా అధికారులు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# అణచివేత వైఖరితో నిరంకుశ ప్రభుత్వం

లోకేష్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ప్రభుత్వంపై పలు అభియోగాలతో కూడిన వినతి పత్రం అందజేశారు.టీడీపీ సానుభూతిపరులపై 60వేలకు పైగా కేసులు ఎటువంటి ఆధారాలు లేకుండా పెట్టారన్నారని వినతపత్రంలో పేర్కొన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి రాకుండా అడ్డుకున్నారన్నారు.గవర్నర్‌ను కలుసుకున్న అనంతరం నారా లోకేష్ రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై ఆధారాలు లేకుండా కేసులు పెట్టారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని గవర్నర్‌ను కోరామన్నారు. 53నెలల జగన్ పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీలపై జరిగిన దాడుల గురించి గవర్నర్‌కు వివరించామన్నారు.పదో తరగతి చదివే బాలుడు అమర్నాథ్‌గౌడ్ హత్యోదంతం మొదలుకుని దళితుడైన శ్యామ్‌కుమార్‌పై మూత్రంపోసి దాడి చేసిన ఘటన వరకు వివరించామన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి తెలియజేసామన్నారు. ప్రజల కోసం పోరాడితే దొంగకేసులు పెడుతున్నారన్నారు. భయం మా బయోడేటాలోనే లేదన్నారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తామన్నారు.దొంగకట్టు చేర్చడంపై మా పోరాటం కొనసాగిస్తామన్నారు.ముఖ్యమంత్రి పేరుపైనా దొంగ ఓట్లు ఉన్నాయన్నాయన్నారు.అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం బృందం బుధవారం ఎన్నికల సంఘాన్ని కలుస్తుంది,జనసేనతో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సమస్య ఉందన్నారు.ఈ సమస్యలపై జనసేనతో కలిసి ప్రజాఉద్యమం చేపడతామన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర,పీతల సుజాత,ఎంఎల్‌సీ పర్చూరి అశోక్‌బాబు,దూళిపాళ నరేంద్ర గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# చంద్రబాబుకు కేటరాక్ట్ ఆపరేషన్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7: టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు కేటరాక్ట్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.ఇప్పటికే రెండు సార్లు గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చంద్రబాబు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నాలుగు రోజుల క్రితం ఏఐజి ఆసుపత్రి ఒకరోజు ఆక్కడే ఉండి పలు వైద్య పరీక్షలు చేయించుకుని ఇంటికి వెళ్లారు. సోమవారం మరోసారి ఆసుపత్రికి వెళ్లిన ఆయనకు వైద్యుల బృందం వివిధ వైద్యపరీక్షలు చేయడంతోపాటు చర్మ సంబంధిత చికిత్స అందించింది. మంగళవారం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో కేటరాక్ట్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.

# రైతును ఆదుకోండి

పెట్టుబడి వ్యథాగా మట్టిపాలవుతుందని కావునా రైతుల బాధలను అర్థం చేసుకుని కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.రైతులను ఆదుకోకపోతే దూరప్రాంతాలకు వలస వెళ్లడం కూలీలుగా మారి ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసీసీ సె క్రటరీలు,టీడీ మయప్పన్,టీడీ జేడీ శీలం,కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్,రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ ఎం.తులసిరెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఛైర్మన్ తాంతియ కుమారి,రా ష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏ.కరుణాకర్‌బాబు, కర్నూలు సిటీ అధ్యక్షులు జాన్ విల్సన్,ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బి.అతుకున్న మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



మంగళవారం కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

**డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బాబురావు :** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మంత్రాలయ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాబురావు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలల్లో రాబోయే కాలంలో కాంగ్రెస్ రా ష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సహాయ సహకారాలు తీసుకుంటామని కాంగ్రెస్ నాయకులు అయినటువంటి రాహుల్ గాంధీ మరియు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,పీసీపీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు వారి ఆదేశాలతో పార్టీని ముందుకు తీసుకువెళ్తానని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.



మంగళ వారం ఉత్తరా ఖండ్‌లోని కేదారనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాహుల్ గాంధీ

# ముందస్తు బెయిలుపై విచారణ 22కు వాయిదా

న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేససారు.ఈ కేసు బుధవారం విచారణకు వచ్చే అవకాశ మున్నట్లు ఆయన తరపు న్యాయవాదులు తెలిపారు..ఉచిత ఇసుక పథకం పేరుతో చంద్రబాబు ఆయన అనుచరణ వర్గీయులు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారన ఏపీఎండీసీ డైరెక్టర్ సిఐడికి ఫిర్యాదు చేసారు. దాని మీదట సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ వ్యవహారంలో చంద్రబాబు ఏపీ హైకోర్టును ముందస్తు బెయిల్ కోసం ఆశ్రయించారు.ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై సీఐడీ కేసు నమోదు చేయటం సరికాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్‌లో పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలు

వేగవంతంగా చేపట్టాలన్నారు.సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్థికంగా లక్షాధికారి కావాలన్నారు.ఇంట బయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మహిళలు,పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మూడేళ్ళ తమ పాలనలో అమ్మ ఒడి,రైతు భరోసా, ఫించను కానుక,సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన,వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465 కోట్లు సుమారు నాలుగు కోట్ల లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.4500 కోట్లు ఇచ్చామన్నారు. 45-60 ఏళ్ళలోపు మహిళలకు చేయూతను అందిస్తామన్నారు.ఎంపిక చేసిన మహిళలకు ఏటా రూ.18,750లు ఇస్తామన్నారు. మొత్తంగా ఈ పథకం కింద మహిళలకు నాలుగేళ్ళలో రూ.75వేలు అందజేస్తామన్నారు. మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.దాదాపు కోటి మందికిపైగా మహిళలకు చేయూత,ఆసరా ద్వారా ప్రయోజనం లభిస్తోందన్నారు.తొమ్మిదిలక్షల మందికిపైగా మహిళలకు రూ.6700కోట్లు ఆసరా కింద ఇస్తున్నామన్నారు.ఏటా రూ.11వేల కోట్లు చొప్పున నాలుగేళ్ళలో రూ.44వేల కోట్లు మహిళలకే అందజేయనున్నామన్నారు.ఆ దిశలో కార్యచణ సాగుతుందన్నారు.తద్వారా కోటి మంది మహిళలకు చేతికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు,మహిళలు ఆర్థికంగా కుటుంబాలను స్థిరం చేస్తారన్నారు.ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, మహిళల జీవితాలను మారుస్తుం దన్నారు. సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవితాల్లో వెలుగును నింపుతుం దన్నారు.వారి కాళ్ళమీద వాళ్ళు నిలబడగలిగేలా వారికి మనం సహకారం అందించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన మహిళలకు ఈ వైఎస్సార్ చేయూత ద్వారా పూర్తి ప్రయోజనం జరుగుతుందన్నారు.పారదర్శకంగా,సంతృప్త స్థాయిలో తాము ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఈ వర్గాల మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారనా న్నరు.వీరు సుదీర్ఘ కాలం నుంచి నిరాదరణకు గురయ్యారన్నారు. వీరంతా స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారన్నారు.చేయూత కింద ఎంపిక అయిన మహిళలకు అందించే సహాయం వారి జీవితాలను మార్చేందుకు ఉపయోగపడాలన్నారు.స్థిరమైన ఆదాయాలను కల్పించే దిశగా వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు.మహిళలకు సున్నా వడ్డీ రుణాలతో ఇప్పటికే ప్రయోజనం కలిగించామన్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కార్యక్రమం ద్వారా 45 నుంచి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవర్గాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్ళల్లో రూ.45వేలు నగదు ప్రోత్సహం అందజేస్తున్నామని తెలిపారు. వీరందరు ఆర్థికంగా స్వావలంబన పొందే విధంగా మూడేళ్ళలో మొత్తంగా రూ.1800కోట్లు అందజేస్తున్నామన్నారు.ఈ ఏడాది రూ.600కోట్లు కేటాయించామన్నారు.ఈ పథకం పట్ల అగ్రవర్ణ మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 864873
2nd Prize Rs.7000/- 69771
3rd Prize Rs.3500/-
03461 12979 32651 62112 66740
72364 72802 73632 96848 98978
4th Prize Rs.200/-
0799 1426 1701 1784 2382 3154 5831
6689 6875 8492
5th Prize Rs.100/-
0679 4811 5102 5478 5700 5847 5975
6679 6984 9900
6th Prize Rs.50/-
0134 1772 2887 5193 6391 7905 9254
0163 1911 2914 5306 6523 8032 9428
0237 1914 3101 5362 6543 8134 9474
0348 1936 3125 5527 6650 8176 9555
0526 1950 3293 5587 6674 8209 9582
0719 2000 3317 5620 6739 8257 9593
0838 2058 3414 5663 6746 8370 9616
1165 2303 3489 5750 6766 8526 9648
1422 2316 3576 5816 6922 8825 9707
1452 2442 3927 5875 7202 8927 9805
1506 2444 4354 5895 7459 8956
1614 2470 4553 5921 7605 8998
1631 2553 4571 6184 7669 9110
1681 2595 4949 6246 7773 9194
1761 2702 4963 6281 7876 9232

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 659509
2nd Prize Rs.7000/- 96749
3rd Prize Rs.3500/-
06814 14594 15543 19509 28069
40551 58941 70885 78443 91943
4th Prize Rs.200/-
0240 0440 0463 1238 1675 2396 2639
2903 2938 9153
5th Prize Rs.100/-
0309 0465 2413 4930 6820 7448 8249
8611 9679 9834
6th Prize Rs.50/-
0124 1841 3166 4746 6156 7223 8758
0265 1843 3300 4995 6252 7365 8818
0297 1873 3475 5009 6337 7416 8885
0349 2128 3781 5359 6396 7619 9021
0351 2137 3880 5431 6410 7671 9169
0371 2145 3950 5436 6471 7681 9212
0430 2337 4030 5445 6568 7735 9523
0562 2343 4065 5551 6633 7737 9552
0745 2490 4077 5646 6674 7800 9609
0802 2560 4151 5650 6687 8409 9857
1211 2563 4220 6026 6731 8482
1277 2615 4495 6039 6791 8483
1412 2718 4526 6058 6848 8555
1551 2774 4617 6084 6872 8624
1827 3081 4685 6142 7020 8728

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 757728
2nd Prize Rs.7000/- 54125
3rd Prize Rs.3500/-
07068 17973 33632 50548 53494
55543 61428 66107 66920 69661
4th Prize Rs.200/-
1316 1321 1580 2572 3630 4741 4871
8564 8571 9805
5th Prize Rs.100/-
0045 1262 1804 3692 4687 5017 5567
6844 7242 9267
6th Prize Rs.50/-
0293 2244 3330 4324 5523 7862 8899
0506 2276 3375 4340 5585 7957 8941
0580 2317 3400 4429 5597 7999 9065
0647 2355 3424 4491 5934 8020 9068
1015 2490 3492 4565 6016 8025 9350
1081 2582 3783 4639 6282 8063 9503
1201 2585 3884 4826 6473 8067 9542
1204 2762 3951 5054 6984 8104 9706
1297 2825 3971 5154 7298 8160 9855
1313 2974 3978 5162 7316 8185 9957
1372 3061 3982 5189 7416 8320
1750 3097 4085 5232 7489 8556
1890 3235 4195 5412 7543 8632
1969 3326 4212 5441 7736 8674
2109 3329 4271 5472 7831 8859

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 568192
2nd Prize Rs.7000/- 43546
3rd Prize Rs.3500/-
01023 28904 33225 40054 64487
68119 76878 80857 82382 83371
4th Prize Rs.200/-
0651 1461 2442 2882 4313 4782 5174
6369 8186 9136
5th Prize Rs.100/-
0022 2534 4742 5065 5103 5440 6999
7575 8280 8762
6th Prize Rs.50/-
0077 1315 2822 4469 5871 7132 8824
0138 1454 3033 4470 6024 7359 8865
0149 1485 3211 4523 6171 7373 9215
0238 1743 3237 4552 6383 7454 9228
0350 1795 3344 4597 6404 7578 9285
0488 1857 3355 4738 6610 7675 9401
0611 1981 3434 4816 6643 7697 9453
0763 2053 3636 4975 6764 7707 9489
0863 2165 3974 5157 6771 7832 9843
0888 2199 4064 5253 6792 7935 9931
0962 2220 4269 5288 6987 7937
1178 2254 4296 5533 7038 8353
1230 2373 4314 5572 7057 8463
1260 2426 4353 5638 7088 8532
1281 2434 4395 5826 7094 8562

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 998611
2nd Prize Rs.7000/- 19913
3rd Prize Rs.3500/-
25766 46670 47349 54939 56110
61381 67345 75874 77628 87695
4th Prize Rs.200/-
0134 0812 2014 2315 2586 4701 5256
6174 7616 9797
5th Prize Rs.100/-
0564 0579 3511 4240 4560 4582 5515
7017 8365 8593
6th Prize Rs.50/-
0204 1433 2838 4050 6202 7429 8412
0435 1468 2959 4150 6206 7553 8823
0479 1614 2981 4174 6231 7731 9014
0617 1664 2987 4199 6235 7739 9086
0785 1781 3081 4764 6274 7873 9244
0829 1872 3137 4783 6340 8010 9698
1040 2089 3309 4907 6576 8101 9765
1061 2206 3336 5109 6689 8114 9844
1086 2244 3449 5146 6808 8121 9925
1088 2582 3498 5649 6834 8139 9928
1105 2618 3513 5692 7067 8250
1140 2622 3544 5856 7226 8286
1181 2660 3612 5928 7245 8315
1187 2737 3614 6104 7397 8391
1270 2792 3678 6151 7418 8406

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 672916
2nd Prize Rs.7000/- 71199
3rd Prize Rs.3500/-
04407 16422 29038 31047 41857
44643 47748 52985 53916 63224
4th Prize Rs.200/-
1041 1890 2046 2240 2567 3321 4712
5361 8122 8182
5th Prize Rs.100/-
2468 3516 4390 5132 6148 6834 7036
7270 8384 9418
6th Prize Rs.50/-
0027 2199 3870 5150 6470 7335 9133
0394 2284 3995 5310 6486 7388 9320
0475 2292 4037 5318 6560 7429 9421
0676 2312 4040 5380 6566 7501 9431
0730 2321 4048 5393 6591 7541 9522
0955 2738 4292 5534 6811 7607 9537
1149 2926 4295 5782 6873 7672 9547
1216 2955 4458 5822 6920 7715 9656
1345 3025 4660 5957 6974 7864 9816
1630 3070 4724 6063 7055 8080 9879
1649 3184 4766 6171 7093 8317
1705 3278 4887 6189 7142 8914
1744 3285 4997 6303 7165 8929
1758 3328 4998 6441 7226 9052
2074 3745 5141 6466 7331 9122

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 276167
2nd Prize Rs.7000/- 76687
3rd Prize Rs.3500/-
02369 14781 30697 30980 40887
46726 56841 63101 73828 87924
4th Prize Rs.200/-
0901 1871 2056 3560 3984 5731 6320
7386 8335 9549
5th Prize Rs.100/-
0208 0448 4472 5042 6149 7319 7902
8013 8671 9656
6th Prize Rs.50/-
0057 1138 2953 4183 6137 7748 9187
0205 1269 2994 4301 6267 7766 9305
0259 1488 3106 4504 6328 7944 9463
0267 1875 3160 4638 6388 8011 9471
0313 1919 3258 4808 6396 8255 9569
0356 2063 3326 4878 6647 8288 9645
0381 2085 3650 5105 7151 8511 9676
0385 2256 3722 5173 7175 8585 9890
0669 2335 3773 5464 7211 8834 9945
0767 2409 3889 5516 7217 8885 9980
0771 2434 3935 5532 7270 8887
0846 2518 3939 5717 7328 8894
0951 2746 4019 6003 7392 8919
1062 2752 4048 6050 7562 8986
1107 2802 4131 6120 7726 9076

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 494385
2nd Prize Rs.7000/- 29316
3rd Prize Rs.3500/-
02846 05902 07528 23493 50210
64574 83088 91790 94688 98398
4th Prize Rs.200/-
0400 1294 1912 3462 5372 6445 7023
7359 8253 8545
5th Prize Rs.100/-
0980 3442 3977 4291 5740 6776 7268
7973 8429 9709
6th Prize Rs.50/-
0054 1173 2641 3778 6062 7245 9218
0074 1297 2644 3797 6301 7333 9248
0136 1303 2760 3876 6311 7506 9394
0173 1462 2822 3916 6320 7510 9431
0197 1515 2880 4396 6422 7596 9642
0431 1549 2916 4439 6432 7766 9824
0451 1579 2992 4441 6447 7884 9840
0547 1680 3046 4514 6502 8011 9847
0549 1749 3079 4899 6505 8017 9934
0566 2018 3203 5033 6590 8170 9978
0664 2158 3299 5545 6660 8440
0745 2195 3392 5664 7095 8533
0792 2325 3471 5697 7130 8733
1024 2570 3608 5949 7172 8812
1029 2620 3712 5979 7210 9056

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 358284
2nd Prize Rs.7000/- 47590
3rd Prize Rs.3500/-
11259 18383 25138 28744 33648
37200 50112 56345 88311 98410
4th Prize Rs.200/-
0637 0776 1114 5019 5716 7594 8695
9501 9860 9930
5th Prize Rs.100/-
1706 2634 3901 4686 4713 4890 5351
6094 7344 8963
6th Prize Rs.50/-
0106 1458 3126 5237 6202 7171 8865
0230 1474 3127 5279 6317 7235 8956
0337 1580 3161 5327 6349 7281 8974
0436 1598 3278 5330 6390 7461 9183
0482 1678 3627 5426 6469 7588 9395
0576 1693 3730 5818 6470 7819 9423
0725 1869 3755 5841 6629 7848 9495
0824 1936 3839 5860 6644 7971 9626
0846 2082 3891 5866 6678 8029 9714
0936 2111 3902 5903 6871 8097 9925
1018 2130 3948 5948 6983 8147
1032 2399 3998 6003 6988 8189
1083 2462 4336 6061 6997 8486
1218 2516 4837 6142 7068 8503
1452 2934 5018 6176 7129 8856

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 946846
2nd Prize Rs.7000/- 34714
3rd Prize Rs.3500/-
03950 09574 36805 58004 64813
68213 76485 79996 84122 93064
4th Prize Rs.200/-
0538 1066 1150 1820 2909 4572 5217
5773 8143 8622
5th Prize Rs.100/-
0185 1022 1024 2246 2954 3884 3944
5399 7952 8221
6th Prize Rs.50/-
0065 1948 3135 5033 6581 7654 9140
0190 1974 3148 5081 6582 7860 9186
0727 2151 3240 5116 6683 7866 9540
0792 2258 3257 5183 6720 8013 9683
0810 2438 3813 5391 6728 8028 9697
0862 2511 3917 5611 6776 8086 9713
1054 2535 3985 5781 6816 8301 9750
1221 2582 4118 5981 7069 8334 9901
1293 2638 4203 5985 7182 8375 9902
1504 2684 4292 6051 7340 8402 9932
1507 2815 4378 6124 7431 8425
1575 2840 4405 6175 7501 8800
1707 2914 4637 6267 7531 8868
1761 2999 4876 6440 7559 8949
1870 3094 4906 6506 7580 8983

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 173336
2nd Prize Rs.7000/- 95206
3rd Prize Rs.3500/-
16501 27273 27904 38421 38898
49942 51230 62648 73927 84349
4th Prize Rs.200/-
0128 0274 0976 2620 4350 5431 5598
5962 6911 8033
5th Prize Rs.100/-
0265 0934 1039 2166 3334 4710 7219
7284 7540 9126
6th Prize Rs.50/-
0001 1643 2940 4658 6004 7606 8950
0085 1731 3019 4782 6243 7684 8963
0133 1773 3088 4950 6250 7758 8977
0183 1779 3135 5173 6381 7922 8982
0245 2005 3290 5310 6684 8039 9262
0350 2092 3325 5319 6704 8136 9462
0429 2248 3365 5377 6729 8221 9498
0495 2361 3385 5644 6744 8242 9551
0580 2476 3663 5658 6871 8315 9559
0947 2492 3781 5675 7099 8486 9990
1015 2582 3909 5696 7207 8630
1207 2593 4244 5729 7225 8706
1549 2679 4286 5772 7240 8750
1577 2778 4303 5780 7441 8831
1583 2809 4612 5907 7446 8907

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 761109
2nd Prize Rs.7000/- 72782
3rd Prize Rs.3500/-
15541 26477 37168 48752 59744
61456 72394 83765 94343 94838
4th Prize Rs.200/-
0299 2901 2920 3111 3837 7322 7504
9150 9662 9736
5th Prize Rs.100/-
0347 1503 3661 3927 6116 6815 6991
7777 8885 9622
6th Prize Rs.50/-
0025 0920 2870 4479 6081 7265 9288
0045 0937 3177 4536 6228 7351 9297
0329 1309 3259 4952 6231 7450 9384
0333 1436 3420 5024 6241 7568 9452
0337 1494 3486 5148 6303 7861 9471
0362 1508 3496 5319 6330 7879 9663
0365 1544 3508 5406 6347 8007 9684
0580 1549 3609 5478 6365 8284 9690
0632 1708 3682 5481 6377 8402 9863
0711 1753 3831 5620 6406 8435 9914
0735 1772 3942 5688 6585 8454
0762 2274 3952 5780 6756 8588
0794 2497 4110 5933 7183 8644
0815 2836 4130 5961 7185 8958
0870 2855 4392 6049 7211 9196

# కుమారుడికి బర్త్‌డే గిఫ్ట్‌గా గ్రెనేడ్

## అదికాస్తా పేలి మిలటరీ అడ్వైజర్ మృతి..!

**మాస్కో,నవంబర్7:** ఉక్రెయిన్‌కు చెందిన ఓ సైనిక సలహాదారుడికి గ్రనేడ్‌ల పెట్టె బహుమతిగా వచ్చింది. దీనిని అతడి కుమారుడికి చూపే క్రమంలో ఒకటి పేలింది. తన కుమారుడికి గ్రనేడ్‌ను చూపించే క్రమంలో ఉక్రెయిన్ అత్యున్నత సైనిక అడ్వైజర్ ఒకరు ప్రాణాలు కోల్పోయారు. అతడు ఆ దేశ మిలటరీ కమాండర్ ఇన్ చీఫ్ సలహాదారుడిగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకొంది. "నా స్నేహితుడు, సహాయకుడు మేజర్ హెన్నాడి చెస్ట్యకోవ్ విషాదకర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయాడు. అతడికి వచ్చిన బహుమతుల్లో గుర్తు తెలియని పరికరం పేలి మృతి చెందాడ్ను అని జనరల్ వాలేరి జలుజ్నీ ప్రకటించారు. మరోవైపు ఈ ఘటనపై ఆ దేశ ఇంటీరియర్ మినిస్టర్ ఇగోర్ క్లైమెంకో వెల్లడించారు. హెన్నాడి కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా బహుమతుల రూపంలో ఒక గ్రనేడ్‌ల పెట్టె వచ్చింది. దీనిని అతడు తన కుమారుడికి చూపించాడు. ఆ సమయంలో ఆ బాలుడు గ్రనేడ్‌ను చేతిలోకితీసుకొని దూరంగా వెళ్లాడు. ఈ క్రమంలో అది పేలింది. హెన్నాడికి దానిని ఎవరు గిఫ్ట్‌గా ఇచ్చారో గుర్తించాం. మరి కొన్ని గ్రనేడ్లు కూడా ఆ బహుమతుల్లో ఉన్నట్లు కనుగొన్నాం. దర్యాప్తు కొనసాగుతోంద్ణి అని వెల్లడించారు. ఈ ఘటనలో 13 ఏళ్ల హెన్నాడి కుమారుడు కూడా తీవ్రంగా గాయపడ్డారు. తొలుత పోలీసులు దీనిని గిఫ్ట్‌బాంబు ఘటనగా అనుమానించారు. కానీ ఆ తర్వాత అది సహచరుడి నుంచి అందిన బహుమతిగా గుర్తించారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. రష్యాతో యుద్ధం మొదలైన నాటి నుంచి అతడు చురుగ్గా ఉక్రెయిన్ సైనిక వ్యూహాలను నడుపుతున్నారు. గతేడాది ఇలానే ఓ బొమ్మలో పేలుడు పదార్థాలను ఉంచి క్రెమ్లిన్ సన్నిహితుడిగా పేరున్న ఓ మిలటరీ బ్లాగర్‌కు పంపాను. అది పేలి అతడు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# బీహార్ కీలక నిర్ణయం..

## రిజర్వేషన్లు 65శాతానికి పెంచాలని ప్రతిపాదన

**పాట్నా, నవంబర్ 7:** బీహార్‌లో ప్రసుతమున్న 50శాతం రిజర్వేషన్లను 65శాతానికి పెంచాలని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రతిపాదించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రిజర్వేషన్లు 65శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింద. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన వారికి న్యాయ సర్వీసులు, ప్రభుత్వ న్యాయ కళాశాలలు, యూనివర్సిటీలోలన 10శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు నీతీశ్ ప్రభుత్వం ఇటీవేల ప్రకటించిన విషయం తెలిసిందే తాజాగా ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ లభిస్తుంది. ప్రస్తుతం ఓబీసీ, ఈబీసీలు కలిపి 30శాతం ఉండగా.. తాజా పెంపుతో అవి43శాతం కానున్నాయి. మరోవైపు ఎస్టీలకు 2శాతాన్ని ప్రతిపాదించారు.దీంతో రాష్ట్రంలో రిజర్వేషన్లు 65శాతానికి చేరుకుంటాయి.

# క్రికెట్ బోర్డును రద్దు చేసిన శ్రీలంక

## భారత్‌పై 55 రన్స్‌కే ఆలౌట్ పర్యవసానం

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రపం చ కప్‌లో శ్రీలంక ఘోరంగా పరాజయం పాలైంది. ఇప్పటి వరకూ ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో రెండింటిలో మాత్రమే విజయం సాధించింది. తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన లంక జట్టు బంగ్లాదేశ్‌పై గెలిచి ఈ మెగా టోర్నీలో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత మళ్లీ ఓటముల దారి పట్టింది. ఇంగ్లాండ్‌పై విజయం మినహా ఈ టోర్నీలో శ్రీలంక టీమ్‌కు చెప్పుకోవడానికి ఏమీ మిగల లేదు. ప్రధానంగా భారత్‌పై 55 పరుగులకే శ్రీలంక టీమ్ ఆలౌట్ కావడం జట్టు మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీసింది. ఈ మ్యాచ్‌లో కనీస ఆట తీరును కూడా ప్రదర్శిం లేకపోయి భారత్‌పై అవమానకర రీతిలో ఓడిపోవడం జరిగింది. శ్రీలంక జట్టు ఏకంగా 5 గురు ఖాతా తెరవకుండానే పెవిలియన్ బాట పట్టారు. ఈ విధంగా వరుస పరాజయం పాలవుతున్న శ్రీలంక టీమ్ వ్యవహారి శైలి, సమర్థత పట్ల ఆ ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ నేపథ్యంలోనే శ్రీలంక క్రీడా శాఖ మంత్రి రోషన్ రణసింఘే సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా లంక క్రికెట్ బోర్డును రద్దు చేస్తూ కీలక నిర్ణయాన్ని అమలు చేశారు. క్రికెట్ టీమ్‌లో అవినీతి ఎక్కువగా ఉందని, తక్షణమే మధ్యంతర బోర్డును ఏర్పాటు చేస్తూ తాజాగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కొత్త మధ్యంతర బోర్డుకు అర్జున రణతుంగను చైర్మన్‌గా నియమించారు. ఈ ప్యానెల్‌లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, క్రికెట్ బోర్డు మాజీ ప్రెసిడెంట్‌తో కలిపి ఏడుగురు సభ్యులను నియమించారు. మరి ఈ సారి ఈ నూతన బోర్డు ఎటువంటి జట్టును ఎంపిక చేస్తుందనేది సర్వత్రా ఆసక్తికరంగా తయారయింది.

# దేశంలో కరోనా తాజా కేసులు-8

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,392 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,904మంది కోలుకోగా 194 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 08-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి ఉ.8.23, పుబ్బ రా.7.19
వ.రా.3.18-5.08
దు.ఉ.11.28-12.13
శుభసమయం ఉ.6.00-7.00
స్వాతి కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభప్రదమైన చర్చలలో పాల్గొంటారు. కష్టించి పనిచేసే తత్త్వం వలన లాభపడతారు.

**వృషభం :** విదేశీయాన యత్నాలు సానుకూల పడతాయి. కొత్త వారితో పరిచయం ఏర్పడుతుంది.

**మిథునం :** ఆర్థికపరమైన సర్దుబాట్లు నేర్పుగా చేయగలుగుతారు. ఆర్థికంగా ఇబ్బందులు చోటు చేసుకోవు.

**కర్కాటకం :** గృహోపకరణ వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రశాంతత కలిగి ఉంటారు.

**సింహం :** కాంట్రాక్టుదారులకు లాభసాటిగా ఉంటుంది. రాయబారాలు సాగిస్తారు.

**కన్య :** క్రమబద్ధమైన ప్రణాళికలను రూపొందించుకుంటారు.ఇరువర్గాల మధ్యలో సయోధ్యను కుదర్చగలుగుతారు.

**తుల :** ఉచిత సలహాలు ఇచ్చేవారి వలన విసుగు కలుగుతుంది. నూతన వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** ప్రతి విషయంలోనూ ఆచితూచి నేర్పుగా వ్యవహరిస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

**ధనుస్సు :** మీ పరోక్షంలో మీపై నేరారోపణలు చేస్తున్న వారిని గుర్తించగలుగుతారు.

**మకరం :** వాయిదా వేయకుండా పనులను సానుకూల పరచుకోవడం చెప్పదగినది.

**కుంభం :** ముఖ్యమైన అగ్రిమెంట్లలోని కీలకమైన లోపాలు మీ దృష్టికి వస్తాయి.

**మీనం :** సంతాన ఆరోగ్య విషయంలో శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## మరో యేడాది పాటు ఎస్వీబిసి ఛైర్మన్‌గా సాయికృష్ణయాచేంద్ర

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి ఏకాంతసేవ వరకు జరిగే నిత్యకైంకర్యాలు, సేవలతోబాటు ఇతరత్రా ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు, దేశంలోని హిందూ ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు ఎస్వీబిసి ప్రసారం చేస్తోంది. ఈ ఛానెల్ అభివృద్ధి, పాలనా వ్యవహారాలు, నాణ్యమైన కార్యక్రమాలు పర్యవేక్షణ, నిర్వహణకు నియమితులైన ఛైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణయాచేంద్ర పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ దేవాదాయ రెవెన్యూశాఖ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ యాచేంద్ర ఆధ్వర్యంలో ఎస్వీబిసి మెరుగైన నాణ్యమైన కార్యక్రమాలు ప్రసారమవుతున్నాయి.

## రాష్ట్రంలో రైల్వే కారిడార్ పనులతో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 7 ప్రభాతవార్త** దక్షిణ మ ధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేసింది. గుంటూరు న ఉంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 13 నుంచి 19 వరకు, డోన్ ను ంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14 నుంచి 20 వరకు వారం రోజులపాటు రద్దు చేశారు. గుంటూరు-కాచిగూడ-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17251/52 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మెదక్-కాచిగూడ-మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 13 న ఉంచి 19 వరకు రద్దు చేశారు. కాగా విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఈ నెల 14 న ఉంచి 20 వరకు రద్దు చేశారు. కాచిగూడ-నడికూడి-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07791/92, ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 07783 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు-మాచర్లల మధ్య తిరిగే నెంబర్ 07779 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, మాచెర్ల-నడికూడి-మాచెర్లల మధ్య తిరిగే నెంబర్ 07580/79 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మాచర్ల-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 07780 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 0 7788 ప్రత్యేక రైలు సర్వీసులను ఈనెల 13 నుంచి 19 వరకు రద్దు చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు

**రాజంపేట అర్బన్, నవంబరు 7 ప్రభాతవార్త** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించాలని నిర్ణయం తీసుకుంది. జగన్‌సర్కార్ తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థలో భాగంగా సచివాలయాల వారిగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు సిద్ధం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఈ యేడాదిలోగా ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని నిర్ణయం తీసు కున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించే పనిని అప్పగిం చేందుకు టెండర్లను కూడా ఆహ్వానించింది. ఈ పనిని వైద్య ఆరోగ్యశాఖ మౌళిక సదుపాయాల సంస్థకు అప్పగించింది.

# 'ప్రయోగాత్మకంగా బండారుపల్లిలో పశుఆరోగ్య సురక్ష' శిబిరం

## - జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి



పశువైద్యశిబిరంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన' పశు ఆరోగ్య సురక్ష' ప్రయోగాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ శిబిరానికి చుట్టుపక్కల సుమారు పాతిక గ్రామాల నుంచి వేలాది పశువులను రైతులు తీసుకొచ్చి వైద్యపరీక్షలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాన్ని పశుసంవర్థక శాఖ సంచాలకులు అమరేంద్ర కుమార్, అదనపు సంచాలకులు వెంకటరావు, సత్యకుమారిలో పర్యవేక్షించారు. నోరులేని జీవాలకు వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు ఇవ్వటం జరిగింది.

**మనుషులకు ఆరోగ్యశ్రీ:పశువులకు పశుఆరోగ్య సురక్ష:** పశువైద్యశిబిరాన్ని పరిశీలించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ముఖ్యమంత్రి దీర్ఘాలోచనను ప్రశంసించారు. ప్రభుత్వం మనుషులకే కాకుండా నోరులేని జీవాలు పశువుల సంక్షేమాన్ని కూడా పరిగణలోకి తీసుకొని వైద్యశిబిరాలను నిర్వహించటం సమాజం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి గల గుర్తింపుకు, మానవత్వానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాల్లో' పశు ఆరోగ్య సురక్ష' ఒకటని దీనిని తిరుపతి పుణ్యక్షేత్రం జిల్లా మరో పుణ్యక్షేత్రం, పాడి పరిశ్రమలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం బండారుపల్లిలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ పశువైద్యశిబిరం విజయవంతం అయ్యిందన్నారు. ఈ ప్రాంతంలో పాడిపరిశ్రమను గుర్తించిన పశుసంవర్థక శాఖ అధికారులు ఏర్పాటు చేయటం వారిలోని వృత్తి ధర్మనానికి నిదర్శనం అన్నారు. గ్రామంలోనూ పరిసర గ్రామాల్లో పశుసంవర్థక శాఖ అధికారులు, వాలంటీర్లు ఇంటింటా తిరిగి పశువులను గుర్తించారన్నారు. రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసారని తిరుపతిజిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎంపిక చేసారన్నారు. ఈ శిబిరంలో పాడిరైతులకు సంబంధించిన పశువులకు ఇంటి వద్దనే నాలుగు రకాల వైద్యపరీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపినట్లు వివరించారు. భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో శిబిరాలు నిర్వహించుటకు పశుసంవర్థకశాఖకు ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఓ వైపు రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తూ వారిని ఆదుకొనుటకు రూ.74కోట్లు ఖాతాల్లో వేసారన్నారు. ఇక మనుషులకు' జగనన్న ఆరోగ్య సురక్ష'కార్యక్రమాలను 45 రోజుల పాటు నిర్వహించారన్నారు. పశుసంవర్థక శాఖ పశువులకు టోకెన్లు జారి చేసి వైద్యపరీక్షలు నిర్వహాస్తారని టోకెన్లు అందని వారు ఽకూడా శిబిరాలకు పశువులను తీసుకొస్తే వైద్యపరీక్షలు జరపటానికి ఆదేశించామన్నారు. ఈ శిబిరాలకు సంబంధించి రైతుల సూచనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే తాము ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఇక రైతుల భూములకు రక్షణ కల్పించుటకు పక్కా హద్దులు ఏర్పాటు చేసామన్నారు.ఽభూరక్ష-భూహక్కు' కార్యక్రమాల ద్వారా వివాదరహిత భూములకు భూ హక్కు పత్రాలు అందజేస్తామన్నారు. పశుసంపద ఆరోగ్య పరిరక్షణ దిశగా జగనన్న పశుఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు,సిబ్బంది మీ ఇళ్ళకు వచ్చి సర్వే చేసారా? అని కలెక్టర్ రైతుల్ని అడిగి తెలుసుకున్నారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా ఇలాంటి వైద్యశిబిరాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కలెక్టర్ వెంకటరమణారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో డిఎల్‌డిఏ ఛైర్మెన్ సంతోష్, మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, జడ్‌పిటిసి తిరుమలయ్య, మండల వైకాపా అధ్యక్షుడు రమణయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్ అధ్యక్షుడు జనార్ధన్‌యాదవ్, బండారుపల్లి సర్పంచ్ జీవిత, మాజీ మండలాధ్యక్షుడు ఎం, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షణ్ముఖునికిషోడశాభిషేకాలు

## సందడిగా సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వ రాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడ షాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరు ముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా



కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.

కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

## స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి హరిప్రకాశ్‌ను తొలగించిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:** స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ఆర్.హరి ప్రకాశ్‌ను తొలిగిస్తూ ఏపీ ప్రభుత వ్యం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రభుత్వ కార్యదర్శి(బి అండ్‌ఐఎఫ్) డాక్టర్ కెవివి సత్యనారాయణ పేరుతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. సేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న హరి ప్రకాశ్‌పై పలు ఆ శాఖ ఉద్యోగుల నుంచే ఆరోపణలు వస్తున్నాయి. ఉద్యోగులను వేధించడం, కొన్ని సందర్భాల్లో అకారణంగా చార్జ్ మోములు ఇవ్వడం చేస్తున్నారనే అభియోగాలున్నాయి. అంతే కాకుండా ఆయన పలు అక్రమ బదిలీలు చేసారంటూ ఉద్యోగులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు. కొందరు ట్రిబ్యునల్‌కు వెళ్ళే ప్రయత్నాల్లోను ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై శాఖపరమైన విచారణలో కొన్ని అభియోగాలకు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ పరిస్దితుల నడుమ ఆయనను స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలిగించింది. ఈ బాధ్యతను స్టేట్ ఆడిట్ విభాగంలోని సంయుక్త సంచాలకురాలు విజయభారతీకి పూర్తి అదనపు బాధ్యతలపై అప్పగించాలని ఏపీ ప్రభుత్వ కార్యదర్శి(బి అండ్‌ఐఎఫ్) డాక్టర్ కెవివి సత్యనారాయణ తన ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## ఓవర్ యాక్షన్ ఎందుకు జోగి?

### - అయ్యన్నపాత్రుడు ట్వీట్



**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓవర్ యాక్షన్ ఎందుకు జోకర్ జోగి? విషయం లేక ప్రజల గుండెల్లో గుండుసున్నాగా మిగిలింది జగన్... ప్రజల పక్షాన నిలబడి హీరో అయ్యింది లోకేష్.. అంటూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్నపాత్రుడు మంగళవారం సాయంత్రం ట్వీట్ చేశారు. జగన్ టెన్త్ పేపర్లు కాపీ కొట్టి ఫెయిల్ అయ్యారని, లోకేష్ స్టార్‌ఫోర్డ్‌లో ఎంబిఏ చేశారన్నారు.. జగన్‌కి జైల్ మేట్స్ ఉంటే లోకేష్‌కు క్లాస్‌మేట్స్ ఉన్నారని తెలిపారు. లోకేష్ ది కాలేజ్ లైఫ్..జగన్‌ది జైల్ లైఫ్ అంటూ పేర్కొనాననరు. జోకర్ జోగి మా వాడు మంత్రిగా పనిచేసిన రెండున్నర ఏళ్లలో25వేల కి.మీ సిసి రోడ్డుతో పాటు అనేక కార్యక్రమాలుచేశారని, మీ వాడు ఏమి పీకాడో చెప్పే దమ్ముందా? అంటూ ప్రశ్నించారు.. నీకో ఓపెన్ ఛాలెంజ్ టైం అండ్ డేట్ నువ్వు ఫిక్స్ చెయ్యి. ఎవరు హీరోనో, ఎవరు జీరోనో తేల్చుకుందాం.. 38 కేసులు, లక్ష కోట్ల అవినీతి చేసిన జగన్ గురించి గొప్పలు చెప్పటం మాని, దమ్ముంటే చంద్రబాబు ఒక్క రూపాయి అవినీతికి పాల్పడ్డారు అని ఆధారం చూపించు..అంటూ అయ్యన్నపాత్రుడు ట్వీట్ చేశారు. ఇపుడిది వైరల్ అవుతోంది.

# వ్యవసాయం పండగ చేసిన ఘనత సిఎం జగన్‌దే

## - మంత్రి మేరుగు నాగార్జున

**యర్రగొండపాలెం, నవంబర్ 7, ప్రభాతవార్త**అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని పండగచేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి




మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. వైయస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకంలో భాగంగా వరుసగా ఐదో ఏడాది రెండో విడత నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్న సందర్భంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. దీనికి అనుబంధంగా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్-బాబుజగ్జీవన్‌రావ్ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ ఏఎస్‌దినేష్‌కుమార్, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి మంత్రి నాగార్జున పాల్గొన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న రైతులకు రూ122.03కోట్ల విలువైన బ్యాంకు చెక్కును వారు ఈ కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి సరికొత్త నిర్వచనం సృష్టించారని ఆయన అన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా విత్తన సరఫరా నుంచి పంట విక్రయం వరకు క్షేత్రస్థాయిలోనే అన్ని సేవలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. ప్రతి పంటకు మద్దతు ధరను ప్రకటించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఏ సీజన్లోని పరిహారాన్ని ఆ సీజన్లోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలలోనే డబ్బులు జమచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం సుబిక్షంగా ఉంటుదని, అందుకే వ్యవసాయరంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. సాగు చేసూ పంటల వివారాలను ఈ క్రాప్ చేయించుకున్న రైతులందరికి రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు. రైతులకు ఏ విధమైన సహాయం కావాలన్నా గ్రామస్థాయిలోనే రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం తీర్చుతున్నట్లు పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాలు రైతుల పాలిట అధునిక దేవాలయాలుగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీళ్ళు పంపిణీ చేసారన్నారు.

# తిరుమల సమాచారం



## పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తాం

### - దాతలు 15 పరదాలు విరాళం

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో కార్తీకబ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలో పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజులు అంగరంగవైభవంగా, భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల ఆరంభానికి ముందు మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అమ్మవారి ఆలయప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు. గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా సంప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, నాగసత్యం, సుబ్బరాజు , ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, విజిఒ బాలిరెడ్డి, ఎఇఒ రమేష్ ,పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్‌లు శ్రీవాణి, శేషగిరి, బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి, మణికంఠస్వామి తదితరులు పాల్గొన్నారు.

-15పరదాలు వితరణ: కార్తీకబ్రహ్మోత్సవాలకు ముందు మంగళవారం జరిగిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం అనంతరం పలువురు దాతలైన అమ్మవారి భక్తులు పరదాలను విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి 11పరదాలు, గుంటూరుకు చెందిన అరుణ్‌కుమార్ .పద్మావతి, తిరుచానూరుకు చెందిన పవిత్ర, రజిని 4పరదాలు విరాళంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి అందజేశారు.

-రేపు అంకురార్పణ: పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం ఘట్టాలు నిర్వహిస్తారు.

## 17న నాగులచవితి

### - ఆ రాత్రికి పెద్దశేషవాహనసేవ

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కార్తీకమాసంలో ప్రత్యేక పర్వదినం దీపావళి తరువాత నాల్గవరోజు నాగులచవితి వేడుకలు శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఆ రోజు రాత్రి తిరుమలలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి ఉత్సవర్లు ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఆలయ మాఢవీధుల్లో విహరించనున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాధునికి నివాస భూమిగా,



తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందిస్తున్నారు. స్వామి దాసభక్తికి మారు రూపంగా నిలిచేప్రియ భక్తుడైన ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కలసి విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 17వతేదీ రాత్రి 7నుండి 9వరకు పెద్దశేషవాహనం సేవ జరగనుంది.

## రాష్ట్రంలో సంక్షేమపథకాలు ప్రజలందరికీ మేలుచేస్తున్నాయి

### -మంత్రి కారుమూరి



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గత నాలుగన్నరేళ్ళుగా సంక్షేమపథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని, దీనివల్ల అన్ని వర్గాల వారికి మేలుజరుగుతోందని రాష్ట్రపౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి దిశగా అన్ని విధాలా ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లుతుందన్నారు. మళ్ళీ సిఎంగా జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## ప్రాచీనమండపం కట్టడాలను ధ్వంసం చేయకండి

### - తిరుమలలో పార్వేటమండపాన్ని పరిశీలించిన బిజెపి నేతలు

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో రాజులు పరిపాలన చేసినపుడు పురాతనకట్టడాలు నిర్మించారని, అప్పట్లో సుమారు 500 సంవత్సరాలక్రిందట నిర్మించిన పార్వేటమండపాన్ని టిటిడి అధికారులు ధ్వంసం చేసి ,పునర్నించడాన్ని తప్పుపడుతూ బిజెపి నాయకులు మండపం పరిశీలన చేశారు. ప్రాచీన కట్టడాన్ని కాపాడి భావితరాల వారికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విజయనగరసామ్రాజ్య రాజులు తిరుమలలో నిర్మించిన పార్వేటమండపాన్ని టిటిడి అధికారులు విధ్వంసం చేసి కట్టడం బాధాకరమన్నారు. హిందూ ధార్మికక్షేత్రం తిరుమలలో పార్వేటమండపాన్ని ప్రాచీన కళాఖండాలను నిర్వీర్యం చేసి టిటిడి అధికారులు భారతదేశం పురాతన చరిత్రను కనుమరుగు చేశారన్నారు. అలాంటిది పార్వేటమండపాన్ని తొలగించి మరొకటి కట్టడం చరిత్రను కనుమరుగు చేశారని భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి నేతలతో కలసి మంగళవారం ఉదయం పార్వేటమండపాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, న్యాయవాది అజయకుమార్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అయితే ఇదిలా ఉండగా తిరుమల, తిరుపతిలో పురాతన



కట్టడాలు, ప్రాచీన మండపాలు శిథిలావస్థకు చేరుకోవడంతోనే పునర్నిర్మాణం చేపడతామని , రెండు మండపాల పునర్నిర్మాణం కూడా పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేసిన విషయం విదితమే. ఇవి పురావస్తుశాఖ పరిధిలో లేవన్నారు. పార్వేటమండపం, అలిపిరి పాదాలమండపం వద్ద విశ్రాంతిమండపాల పునర్నిర్మాణానికి సంబంధించి బిజెపి నేత భానుప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఖండించారు కూడా.

వార్త

మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు, ఆశ్చర్యపరిచేవాడు.

- డేవిడ్ మెకాల్నే

# ఎవరి గోలలో వారు..

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. పార్లమెంటు ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ నేతలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మునిగితేలుతుంటే మరొకపక్క అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలతో సామాన్యులు అతలా కుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నదేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఉన్న చట్టాలను కూడా అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడం, పాలకులు చేస్తున్న ప్రగల్భాలను చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అధికారంలో ఏ పార్టీఉన్నా అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు.కానీ నల్లబజారు వ్యాపారులకు మాత్రం రానురాను భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కొందరు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే సర్దుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు. అక్రమ వ్యాపారులపై మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోల్ వ్యాపారాన్నే తీసుకున్నా,గ్యాస్ ఏజెన్సీలు తీసుకున్నా కాంట్రాక్టు వ్యాపారాలు పరిశీలించిన ఏదో నాయకులకు చెందినవో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. లాభసాటిగా ఉండే అన్ని వ్యాపారాల్లో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల కాలంలో విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందడానికి రాజకీయమే కారణమని చెప్పొచ్చు. ఎందరో రాజకీయ నాయకులు విద్యావ్యాపారంలో కోట్లాది రూపాయలు గడిస్తున్నారు.ఒకవేళ ఎవరైనా తనిఖీల పేరుతో హడావుడి చేస్తే వారికి శంకరగిరి మాన్యాలు తప్పవనే భయాందోళనలు నెలకొన్నాయి. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరోమాటలో చెప్పాలంటే దుర్భిని పెట్టి వెతికినా అలాంటి వారు దొరకకపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ప్రతి ఎన్నికలకు దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మొన్న తెలంగాణలో మునుగోడ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదారువందల కోట్లరూపాయలకుపైగా వెచ్చించారంటే ఎన్నికల వ్యయం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోలీసుల తనిఖీల్లో 130కోట్లు పట్టుబడితే ఈసారి ఇప్పటికీ 400 కోట్ల రూపాయలకుపైగా పెరిగిపోయింది. సరఫరా, పంపిణీ అవుతున్న డబ్బులో ఐదుశాతం కూడా పట్టుబడి ఉండదని అధికారవర్గాలే అభిప్రాయపడుతున్నాయి. ఈఎన్నికల వ్యయం కోసం చందాల రూపంలో కొందరు వ్యాపారులు, నిధులు అందించడంతో ఇద్దరి మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి.ఇలా ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం ఆతర్వాత అవి రాబట్టుకోవడంకోసం ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటిగా మారిపోయింది. చివరికి ఈ భారమంతా ప్రజలపై పడుతుందనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా ఈఅక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి నిత్యావసర సరుకుల ధరలను సైతం సామాన్యులు అందుకోలేనంతగా పెంచుతున్నాయి. పప్పు బెల్లాలే కాదు నిత్యం అవసరమయ్యే బియ్యం, నూనె, పాలు లాంటి నిత్యావసర వస్తువులు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. బియ్యం ధర గతంలో ముప్పై రూపాయల నుండి ఏకంగా అరవై రూపాయల వరకు చేరుకున్నది. నూనెల ధరల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈసారి చింతపండు అందకుండాపోతున్నది. నలభై, యాభై రూపాయలు ఉండే చింతపండు ఇప్పుడు ఏకంగా రూ.150 నుంచి రూ.200లకు చేరుకున్నది. కూరగాయల ధరలు ఆకాశాన్నిఅంటుతున్నాయి. ఎప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో తెలియని గందరగోళ పరిస్థితి. వీటిని అదుపు చేయాల్సిన అధికారులు ఎవరో? ఎక్కడ ఉంటారో? అసలు ఫిర్యాదులు ఎవరికి చేయాలో తెలియని విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులున్నారనేది నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పిప్రజల ఓట్లతో పదవులెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఈ ధరలను అదుపు చేయకపోతే ఏమనుకోవాలి?అలాగే ప్రజాసొమ్మును నెలనెలా జీతభత్యాల రూపేణా తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మేధావి తాను పొందిన వాటికన్నా ఎక్కువ అవకాశాలు కల్పిస్తాడు.



ఫ్రాన్సిస్ బేకన్

## ప్రజావాక్కు



### పాత పెన్షన్‌పై వ్యాఖ్యలు సరికాదు

ఉద్యోగులకు పాతపెన్షన్ విధానం అమలుచేస్తేదేశ ఆర్థికవ్యవస్థ నాశనం అవుతుందని మాజీ ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ వ్యాఖ్యలు సమంజసం కాదు. దేశంలో ఉన్న ఉద్యోగులందరూ సంఘటితంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి పాతపెన్షన్ పునరుద్ధరించాలని పోరాటం చేస్తుంటే ఒక ఉద్యోగిగా, రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ జయప్రకాశ్ మద్దతు ఇవ్వాల్సిందిపోయి ఇలా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరుస్తూ దాదాపు 35 సంవత్సరాలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగులకు పెన్షన్ తీసేసి ఐదు సంవత్సరాలు పదవిలో ఉండే ఎంపి, ఎమ్మెల్యేలకు పెన్షన్ ఇవ్వడం సమంజసంకాదు.ఓపిఎస్ పునరుద్ధరిస్తే దేశం దివాలా తీస్తుందంటూ జెపి వ్యాఖ్యలు చేయడం, ఉద్యోగులకు అన్యాయం చేసేలా మాట్లాడడం తగదు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### పాడిపరిశ్రమను ఆదుకోవాలి

గ్రామాలలో చాలా మంది గేదెల ద్వారా పాలు ఉత్పత్తి చేసి జీవనం గడిపేవారు. అయితే కాలక్రమంలో తమ పిల్లల చదువులు,తమ పిల్లల ఉద్యోగాలనిమిత్తం చాలా మంది పట్టణాలకు వలస వెళ్లిపోతున్నారు.ఈ కారణంగా పాలు ఉత్పత్తి చేసే వారు బాగా తగ్గిపోతున్నారు.పాడిపరిశ్రమ అనేది తగ్గిపోతుండడం బాధాకరం.గతంలో ప్రభుత్వాలు పాడిపరిశ్రమకు సముచిత స్థానం ఇచ్చి, తగురీతిలో ప్రోత్సాహం ఇచ్చారు. ప్రస్తుతం అలాంటి ప్రోత్సాహం పాడి పరిశ్రమకు ఇవ్వాలి. ప్రభుత్వం పాడి పరిశ్రమను నమ్ముకొని జీవనాధారం సాగించే వారికి బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రాంతీయ భాషల్లో బోధన మేలు!

మనదేశంలో ఇటీవల ఇంగ్లీషు మీడియం చదువులకు గిరాకీ ఎక్కువైంది.కాని ఇంగ్లీషు మీడియం వలన విద్యార్థులకు ఏమి ఒరుగదు. విషయ పరిజ్ఞానం పెరగదు. అదే తెలుగు మీడియంలో అయితే విషయాలు విద్యార్థిని విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతాయి. అందువలన ప్రాంతీయ భాషల్లోనే విద్యాబోధన చేయాలి. విదేశీ చదువులు, ఉద్యోగాల మోజుతో విద్యార్థినీవిద్యార్థులు ఇంగ్లీషు చదువులకు ఎగపడుతున్నారు. ఇది మంచిది కాదు. కావునా ప్రభుత్వాలు ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనకే ప్రాధాన్యత ఇవ్వాలి.

- సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

### అభ్యర్థుల గుండెల్లో టెన్షన్

రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో వివిధరాజకీయ పార్టీల్లో టికెట్ల కోసం గాడ్‌ఫాదర్ల చుట్టూ తిరగడం, తిరిగి తిరిగి టికెట్లు సంపాదించుకోవడం ఒక ఎత్తు అయితే అలిగిన వారిని బుజ్జగించడం, జంపుజలానీలకు అడ్డుకట్ట వేయడం, ఆలనా పాలన,ఆర్థిక సామాజిక రాజకీయ హామీలతో అలక విరమింప చేయడంజరుగుతుంది. దాదాపు ఒక నెలరోజులు గడువు ఉన్న సమయంలో ఓట్లను రాబట్టడంకోసం శ్రమించడం ప్రతి ఓటర్‌ను కలవడం, ఎన్నికల వరకు రాజకీయ ఎత్తుగడలు వేయడం, డిసెంబర్ 3న ఫలితాల కోసం వేచి చూడడం అనేది అభ్యర్థుల గుండెల్లో అనుక్షణం ఆలోచనలు, ఆశయాలు అమలు విధానం గురించి ఎప్పటికప్పుడు కార్యకర్తలతో కలిసి సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఐదు సంవత్సరాల్లో హాయిగా ఉన్న నాయకులు ఎలక్షన్ టైం దగ్గర పడుతుండడంతో తినడానికి కూడా తీరిక లేకుండా బిజీబిజీగా ఉన్నారు. ఏదిఏమైనా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే 119నియోజకవర్గాల్లో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలి

ఎన్నికలు రాగానే రాజకీయ పార్టీలకి ప్రజలపట్ల ఎనలేని ప్రేమాభిమానాలు పుట్టుకొస్తాయి.ఆరోగ్యంపట్ల శ్రద్ధ,ఉద్యోగాల నోటిఫికే షన్లు, వగైరా అభివృద్ధి పనులు గుర్తుకొస్తాయి. ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తారు?ఉద్యోగాలు అనేవి లేవు. ఉద్యోగాలు ప్రభుత్వం కల్పిస్తేనే మనీ సర్కులేషన్ సాగుతుంది. ప్రైవేట్ సంస్థల వల్ల మనీ సర్కులేషన్ చాలా తక్కువ. కనుక కనీసం పది శాతం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే కొనుగోలు శక్తి పెరిగి అభివృద్ధి సాధ్యమవుతుంది. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టాలి.

-కె.స్వామి, దొండపర్తి, విశాఖపట్నం

### దర్జీ కులస్తులకు చేయూతనివ్వాలి

రెడీమెడ్ దుస్తుల్లో కంపెనీ కుట్టిన దుస్తులు మానవ శరీరాకృతి అనుసరించి కొలతలు లేకపోవడం, నాసిరకం వస్త్రాలతో డ్రస్సులు ఉండడం వలన త్వరగా బట్టలు చినిగిపోవడం జరుగుతుంది.కుట్టుయంత్రాలపై పనిచేసేవారు తగ్గిపోవడం,కుట్టుకూలీ రేట్లుపెరగడంవలన ప్రజలరెడీమెడ్ దుస్తులకు మొగ్గుచూపడం జరుగుతుంది. కావున ప్రభుత్వం దర్జీ కులవృత్తిని ఆదరించి ఆర్థికసాయం అందించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఐరాస సంస్కరణలతోనే ప్రపంచ శాంతి

*గతం, వర్తమాన పరి ణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నదిస్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజా స్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.*

**ఎన్.సీతారామయ్య**

ప్రపంచంలో శాంతి, దేశాల భద్రత కాపాడేందుకు మారణ కాండలను నివారించేందుకు ఏర్పాటు చేసుకున్న ఐక్య రాజ్యసమితి వైఫల్యం మరోసారి వెల్లడైంది. ఇజ్రాయెల్ జరుపుతున్న మారణకాండ నివారణలో భాగంగా గాజాలో దాడులు నిలిపివేయాలని కోరే తీర్మానాలను భద్రతా మండలిలో అమెరికా అడ్డుకుంది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ హక్కు ఉందని, అందువలన అది చేస్తున్న దాడులు సమర్థనీయమే అంటూ అమెరికా తెచ్చిన తీర్మానాన్ని చైనా,రష్యా వీటో చేశాయి. దాడులను నిరసిస్తూ మెజారిటీ ఆమోదించిన ఐరాస సాధారణ అసెంబ్లీ తీర్మానం దేనికి కొరగాకుండాపోయింది. 1948లో ఐరాస చరిత్రలో ఐరాస సాధించిన విజయం ఇది అని చెప్పుకొనేందుకు ఒక్కటంటే ఒక్కటి లేదంటే అతిశయోక్తి కాదు. ఇదే సందర్భంలో శాంతి పరిరక్షక దళాల మాటున హైతీలో కలరా బాక్టీరియాను విస్తరింపచేసిన దుర్మార్గానికి అది పాల్పడటాన్ని చరిత్ర మరిచిపోదు. ఉద్రిక్తతలు తలెత్తిన ప్రాంతాల్లో శాంతిపరిరక్షక దళాల ఏర్పాటును విజయంగా కొందరు వర్ణిస్తారు. అంతిమంగా సాధించింది ఏమిటన్నదే గీటురాయి. ఇప్పటివరకు గడిచిన ఏడున్నర దశాబ్దాల్లో వివిధ ప్రాంతాలు,దేశాల్లో ఇరవై లక్షల మంది శాంతి దళాలను ఏర్పాటు చేశారు. వివిధ దేశాల్లో జరిగిన దాడులు, ప్రతిదాడుల ఉదంతాల్లో 4,200 మందికి పైగా ఈ దళాల్లోని సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ అరబ్ కాల్పుల విరమణ ఒప్పందాల అమలును పరిరక్షించేందుకు 1948లో భద్రతా మండలి అక్కడికి శాంతి పరిరక్షక దళాలను పంపాలని నిర్ణయించింది. అవి చేసిందేమీ లేకపోగా తరువాత దురహంకారులు ఇరుగు పొరుగు దేశాల మీద, పాలస్తీనా ప్రాంతాల మీద దాడులుచేసి వాటిని ఆక్రమించుకుంటూనే ఉన్నారు. సాధారణ జనాన్ని అణచివేస్తున్నా గుడ్లప్పగించి చూడటం తప్ప ఐరాస చేసిందేమీ లేదు. ప్రచ్ఛన్న యుద్ధం వలన ప్రపంచంలో శాంతి కొరవడిందని అనేక మంది చెబుతారు. దానికి సోవియట్ యూనియన్ అని కూడా నిందించే వారు లేకపోలేదు. దాన్ని 1990 దశకంలో విచ్ఛిన్నం చేశారు. అప్పటికి వివిధ ప్రాంతాల్లో పదకొండు వేలమంది శాంతి పరిరక్షణ దళాలు ఉన్నాయి. పదహారు చోట్ల 2014 నాటికి లక్షా 30వేలకు పెరిగారు. దీనికి అమెరికా దాని మిత్రదేశాలే కారణం. ఆఫ్రికా, ఆసియా,ఐరోపా, మధ్యప్రాచ్య ప్రాంతంలో పన్నెండు సమస్యాత్మక ప్రాంతాల్లో 87వేల మంది పనిచేస్తున్నారు. ఘోరమైన వైఫల్యాలుగా చెప్పుకోవాల్సి వస్తే 1994లో ఆఫ్రికా దేశమైన ర్వాండాలో టుట్సీ హుటు తెగలమధ్య తలెత్తిన హింసాకాండను నివారించుటలో చేతులెత్తేసింది. ఫలితంగా ఎనిమిది లక్షలమంది ప్రాణాలు పోయాయి. ఐరోపాలో 1995లో జరిగిన బోస్నియా దాడుల్లో ఎనిమిదివేల మంది ముస్లింలను చంపివేసినా చేసిందేమీ లేదు. 1950 దశకంలో ఉత్తర కొరియా మీద జరిపిన దాడుల్లో పదిహేను లక్షల మందికిపైగా మరణించగా ప్రతిదాడుల్లో దాదాపు పది లక్షల మంది దక్షిణ కొరియన్లు చనిపోయారు. దీనికి ఐరాస చేసిన నిర్ణయమే కారణం. కమ్యూనిస్టుల పాలనలో ఉన్న చైనాకు బదులు కొద్ది మంది తిరుగుబాటుదారుల్లో తైవాన్‌లో తిష్టవేసిన ప్రభుత్వానికి బదులు ప్రధాన భూభాగంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్నే గుర్తించాలని కోరుతూ సోవియట్ యూనియన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భద్రతా మండలి తిరస్కరించింది. దాంతో తాము 1950 జనవరి 13 నుంచి ఐరాసను బహిష్కరిస్తున్నట్లు సోవియట్ ప్రకటించింది. సరిగ్గా ఆ సమయంలో ఉత్తర కొరియా దురాక్రమణకు పాల్పడిందనే సాకుతో అమెరికా, దాని మిత్రదేశాలు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందడంతో ఉత్తర కొరియా మీద దాడి జరిగింది. దాంతో సోవియట్ చైనా రెండూ ఉత్తర కొరియా రక్షణకు రంగంలోకి దిగాయి.1953 కాల్పుల విమరణ ఒప్పందం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు అదే కొనసాగుతోంది తప్ప సాంకేతికంగా యుద్ధ విరమణ జరగలేదు. ఉభయ కొరియాల విలీనానికి ఇంకా తగిన తరుణం రాలేదనే పేరుతో అమెరికా ఇతర దేశాలు అడ్డుపడుతున్నాయి. చైనాలో తైవాన్ ఒక



రాష్ట్రం తప్ప దేశం కాదంటూ ఐరాస గుర్తించి అంతకుముందు దానికి ఉన్న గుర్తింపును రద్దు చేసి కమ్యూనిస్టు చైనాను గుర్తించి నాలుగు దశాబ్దాలు దాటినా తైవాన్ విలీనం బలవంతంగా జరగకూడదు అంటూ దానికి అడ్డుపడుతున్నారు. ఒక దేశంగా పరిగణించి ఆయుధాలు పెద్దఎత్తున అందచేస్తూ చైనా మీద తిరుగుబాటుకు మద్దతు ఇస్తున్నారు. ఇలా తాను చేసిన తీర్మానాలను అమలు జరిపేందుకు తరువాత తానే వెనక్కు తగ్గడం లేదా అసమర్థంగా ఉండటం, ఇతర అనేక అంశాల పరిష్కారంలో ఐరాస విఫలమైంది.వర్తమాన అంశం పాలస్తీనాలో జరుగుతున్నది కూడా అదే. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న హత్యాకాండ నివారణను అడ్డుకొనేవారే లేరా అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ప్రతిరోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికీ వీటోచేసి మరోసారి తానేమిటో ప్రపంచానికి వెల్లడించింది. ఒక నిర్వాసిత శిబిరం, ఒక ఆస్పత్రి అనిలేదు. జనం ఎక్కడ ఉంటే అక్కడ బాంబులు వేస్తూ మారణకాండ సాగిస్తున్నది. దానికి అమెరికా కూడా ప్రత్యక్షంగా పాల్గొని సాయం చేస్తున్నది. గాజా ప్రాంతం మీద దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ మిలిటరీకి అవసరమైన సమాచారం అందించేందుకు గాజా ప్రాంతం మీద మానవరహిత డ్రోన్లను అమెరికా ఎగురవేస్తున్నది. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారి కోసమే అలా చేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ పెంటగన్ నిర్ధారించింది. మానవతా పూర్వక చర్యగా కాల్పులను విరమించాలన్న తీర్మానాన్ని వీటో చేసిన అమెరికా ఏ అధికారంతో ఈ పనిచేస్తున్నది. దానికి భద్రతా మండలి తీర్మానం లేదా మరొకటి లేదు. ఇది అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. బందీలను విడుదల చేయించాల్సిన బాధ్యతను తీసుకోవాల్సింది ఐరాస. రోజూ వందలమందిని హతమారుస్తుంటే అది తీసుకున్న చర్యలేమీ లేవు. బందీల ప్రాణాలెంత విలువైనవో పాలస్తీనా అమాయక పౌరుల ప్రాణాలు కూడా అంతే విలువైనవి కాదా! డ్రోన్లతో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తే పరిస్థితి మరింత విషమిస్తుంది తప్ప మెరుగుపడుతుందా? ఐరాస చేసిన తర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతున్న అణచివేత ప్రతి ఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు శాంతి నెలకొనేందుకు, ఇజ్రాయెల్‌ను ఖండిస్తూ పాలస్తీనాకుమద్దతుగా ప్రవేశపెట్టిన 42తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇప్పటివరకు భద్రతా మండలి చరిత్రలో అమెరికా చేసిన మొత్తంవీటోలే 83కాగా సగానికిపైగా ఇజ్రాయెల్‌ను కాపాడేందుకు ప్రయోగించిందంటే అమెరికా దుర్మార్గం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. దురహంకారులను సమర్థిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబనాన్‌పైదాడి, సిరియా గోలనగుట్టలను ఆక్రమించుకోవడంతోసహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికాఅడ్డుకున్నది. దుర్మార్గం ఏమంటే జరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాసచేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అనిఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దానిభవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది.1991 నుంచి 2011 కాలంలో అమెరికా 24 వీటోలు చేయగా వాటిలో 15 ఇజ్రాయెల్‌కు కాపుకాసేందుకే. పాలస్తీనా ప్రాంతాల్లో మారణకాండకు పాల్పడుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ. ఉగ్రవాదులు అయినప్పటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపు బొట్టుకూ బాధ్యత నుంచి తప్పించుకోలేవు.గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నది స్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివేయాలని సాధారణ అసెంబ్లీలో 121దేశాలు అనుకూలంగా,14వ్యతిరేకంగా ఓటుచేయగా మనతోసహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి.ఇప్పుడు మెజారిటీ దేశాలు అన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రజాస్వామిక అభిప్రాయాన్ని అడ్డుకొనేందుకు వీటోను ఆయుధంగా చేసుకుంటోంది. అందుకే పైకి ఏమి చెప్పనప్పటికీ ఆచరణలో ఐరాస సంస్కరణలకూ అది ససేమిరా అంటున్నది.●

# ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ బ్యాంకుల పాత్ర

**గుర్రం రాంమోహన్ రెడ్డి**

ప్రభుత్వ బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయి. నష్టాలను అధిగమించి ఆర్థిక వృద్ధి సాధించినప్పటికీ ప్రభుత్వరంగ బ్యాంకులను ఒక పథకం ప్రకారం విధ్వంసం చేసి కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు, ధారాదత్తం చేసేందుకు గత పదేళ్లుగా ముమ్మర ప్రయత్నాలు జరిగాయి. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు సమిష్టి కృషిలో శ్రమించడంతో కొన్ని బ్యాంకులు ఆర్థిక వృద్ధి నమోదు చేసుకొని దేశ అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతిలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు 2014 అధికారాన్ని తొలి కైవసం చేసుకున్న నాటినుంచి ప్రభుత్వ బ్యాంకులను ప్రమాదంలో నెట్టివేశాయి. 2019 మే రెండవసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకున్నతర్వాత బ్యాంకింగ్ రంగంపై కన్నేసింది. ప్రైవేటీకరణ యత్నాలు ప్రారంభించిన క్రమంలో ప్రజల నుంచి నిరసన వెల్లువకావడంతో ఉద్దేశపూర్వకంగా పలు బ్యాంకులను కీలక బ్యాంకుల్లో విలీనం చేసినప్పటికీ ఆర్థిక ప్రగతిని బ్యాంకులు సాధించడం విశేషం. ఎస్.బి.ఐలో ఎస్‌బిహెచ్‌ను ఇండియన్ బ్యాంకులో అలహాబాద్ బ్యాంకును, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును, ఇలా బ్యాంకులను విలీనం చేసినప్పటికీ ఏనాడు కూడా ప్రభుత్వ బ్యాంకింగ్‌రంగం ఒడిదొడుకులు ఎదుర్కోకుండా ఆర్థిక వృద్ధిని సాధించడంతో పాటు, నిరకలాభాలను ఆర్జించాయి. 2020-2021, 2021-2022, 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక ఫలితాలను విశ్లేషిస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్, ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంకు, బరోడా బ్యాంక్ ఇలా కొన్ని బ్యాంకులు 40 నుంచి 43 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకున్నాయి. బ్యాంకింగ్ రంగాన్ని పాలకులు దెబ్బతీయాలని చూసినప్పటికీ గడిచిన నాలుగు, ఐదేళ్ల కాలంలోని మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఆర్థిక ఫలితాలను గమనిస్తే అనూహ్య లాభాలు నికరలాభాలు ఆర్జించాయి. 2021-22, 2022-23 వార్షిక సంవత్సరాలు 40 శాతంపైగా వృద్ధిని నమోదు చేసుకున్నాయి. ఆయా సంవత్సరాలకు భిన్నంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను రెండవ త్రైమాసికంలో 43 శాతం నికరలాభాలను ఆయా బ్యాంకులు ఆర్జించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 40 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు 2023-24 రెండవ త్రైమాసికంలో 1,757 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2021-22 రెండవ త్రైమాసికానికి పోల్చి చూస్తే 4 నుంచి ఐదు శాతం అధికం. గత సంవత్సరం రెండవ త్రైమాసికంలో 41.2 శాతం కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయం గత యేడాదికి పోల్చిచూస్తే 26వేల కోట్ల రూపాయల లాభాలను సాధించింది. ఇండియన్ బ్యాంకులో అలహాబాద్‌ను విలీనం చేసిన తరువాత గణనీయంగా 2023-24 రెండవ క్వాటర్‌లో 1900 కోట్ల రూపాయలు లాభాలు సాధించి 62 శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ ఆదాయం ఎప్పుడూ లేని విధంగా 2023-24లో పది వేల కోట్ల నుంచి 13వేల కోట్ల రూపాయలకుపైగా లాభాలు సాధించింది. కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును విలీనం చేసిన అనంతరం 2వ క్యాటర్ ముగిసే నాటికి 1600 కోట్ల రూపాయలకుపైగా లాభాలు నమోదు చేసుకుంది. ఇలా ప్రభుత్వరంగ బ్యాంకులు లాభాలు ఆర్జించి దినదినం ఆర్థికాభివృద్ధి సాధిస్తుంటే పాలకులు నిర్వీర్యం చేసి ప్రైవేట్‌పరం ప్రయత్నాలు ఆరంభించాయి. దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ బ్యాంకులంటనే జాతి సంపదగా గుర్తించాలి. ●

# ప్రపంచ బ్యాంకు చైనాకి పోటీదారు అవుతుందా?

**బి. లలితానంద ప్రసాద్**

గత సంవత్సర కాలంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ 79 సంవత్సరాలుగా తమ నేతృత్వంలోని ప్రపంచ బ్యాంకుకు కొత్త ఊపిరిలు ఊదాలని, నూతన జవసత్వాలు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలన్నీ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని పేదరిక నిర్మూలనకు, కొవిడ్ మహమ్మారి నుండి కోలుకునేందుకు లాంటి వాటితోపాటు వాతావరణ మార్పులు అరికట్టే పర్యావరణ పరిరక్షణ లాంటి సత్సంకల్పం కొరకు వీటన్నింటితోపాటు మారుతున్న ప్రపంచ పరిణామాలలో చైనా కన్నా తన ఆధిక్యతను చాటుకునేందుకు అనేది సుస్పష్టం. అయితే దక్షిణ ప్రపంచం (గ్లోబల్ సౌత్) ఇదే రీతిలో సమకాలీన పరిణామాల్ని పరిగణించడం లేదనేది వాస్తవం. ఇది గత సంవత్సరం ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించలేకపోవడం, రష్యాపై రుద్దిన ఆంక్షలను బలపరచకపోవడం దీన్ని రుజువు పరుస్తున్నాయి. ఇదే సమయంలో ఈ దాడి లేక చొరబాటు సందర్భంగా అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలన్నీ ఐక్యతారాగం ఆలపించడం ప్రదర్శితమైంది. వారి అందరి తీవ్ర అసంతృప్తికి అసలు కారణం దక్షిణ ప్రపంచం అంతటిమద్దతు వారికి లభించడం లేదనేది. ఈ మద్దతు కొరతకు కారణాలు అనేకం. అందుకు వారిలో కొందరికి గల చారిత్రక సంబంధాలు ఒకటి ముఖ్య కారణం. కొన్ని దేశాల విషయంలో వారికి పశ్చిమ దేశాలపట్ల దీర్ఘకాల నిరాశ, నిస్పృహ చెప్పుకోదగినవి. వారి దృష్టిలో సొంత సమస్యలు అభివృద్ధి కన్నా ఉక్రెయిన్ వారికి ప్రాధాన్యత గలదిగా అవతరించడం, ఆవిర్భవించడం మరొకటి. కొందరికి అయితే సైనిక,జాతీయ భద్రత నియంత్రణ సైతం డాలర్‌తో, అంతర్జాతీయ నిబంధనలతో ముడిపెట్టడంపై తీవ్ర తిరస్కరణ పాలవుతుంది అగ్రరాజ్యం. అంతిమంగా ద్రవ్యమారక చెల్లుబాటు, సర్దుబాట్లు అన్ని విధాల అన్ని స్థాయిల్లో పరస్పర సంబంధాలను పలురీతుల్లో ప్రభావితం గావిస్తాయి. గత దశాబ్దంలో చైనా ప్రపంచ బ్యాంకు కన్నా మిన్నగా సమకూర్చగలిగింది. ఈ అసమానతను సరిదిద్దుటకు యెల్లెన్ లక్ష్యం ఆయన మాటల్లో ఈ దేశాలు కచ్చితంగా సంపన్నదేశాలు తమ దృష్టిని వారిపై కేంద్రీకరించేలా చేశాయి. ప్రపంచ బ్యాంకు వాటాదారులలో అత్యధిక శాతం గల అమెరికా రుణ సామర్థ్య పెంపును రాబోవు దశాబ్దంలో 50 బిలియన్ డాలర్లకు పెంచేలా సమ్మతి తెలిపింది. బ్యాంకు వార్షిక సమావేశం అక్టోబరు నెలలో మొరాకోలో జరిగింది. ఈ సమావేశంలో మరొక 100 బిలియన్ డాలర్లు అదనంగా సమకూర్చేందుకు చర్చలు జరిపారు. ఈ జూన్ నాటికి బ్యాంకు దాని అనుబంధ సంస్థలకు 460 బిలియన్ డాలర్లు రాబట్టవలసిన రుణాలు ఉన్నాయి. ఈ ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి 1944లో బ్రెట్టన్‌వుడ్స్ నెలకొల్పారు. ఐఎమ్ఎఫ్ తాత్కాలిక ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణాలు ఇస్తుంది. ప్రపంచ బ్యాంకు ఆర్థిక అభివృద్ధిని వేగవంతం




చేయడం కోసం దీర్ఘకాల రుణాలు అందిస్తుంది. 1970-80లలో అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు పశ్చిమ దేశాలరుణాల బారిన పడ్డాయి. అవి పునర్వ్యవస్థీకరణతో ముగిశాయి. 1996లో ఈ రెండు సంస్థలు పేదదేశాలలో రుణభారాన్ని సంపూర్ణ రద్దుగావించుటకు చొరవ తీసుకున్నాయి. అనంతరం ఆర్థికసాయం అంతా గ్రాంట్స్ రూపంలోనూ, రాయితీల రుణాల రూపంలోనూ కొనసాగాయి.ఇవి సాపేక్షకంగా తిరిగి సులభ చెల్లింపుల షరతులకు అనుగుణంగా కలవు. ఎంతో నైపుణ్యంతో ఎన్నెన్ని కల్లబొల్లి మాటలతో నగిషీగా చెప్పినప్పటికీ షరతులు పాటించి తీరవలసిందే. ఎంతో మృదువుగా పరస్పర ప్రయోజనాలకు అవి ఎల్లప్పుడూ ఏకపక్షం అనేది అక్షరాల జగమెరిగిన సత్యం.అయితే ప్రపంచ బ్యాంకుకు పేద దేశాల్లో వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పరచడానికి అవసరమైన విధాన నిబద్ధతగాని, బ్యాలెన్స్ షీట్ సామర్థ్యం గాని సానుకూలంగా లేవు. బ్రాడ్ సెట్సర్ అంతర్జాతీయ ద్రవ్యనిపుణులు, విదేశీ సంబంధాల కౌన్సిల్ సమావేశంలో ఆయా పేద దేశాలలో పాతకాలపు హైవేస్ ఏర్పాటు స్థానంలో వైద్యరంగ బలోపేతానికి, బలహీన వర్గాల సమతుల్య అభివృద్ధికి తమ వ్యూహాలలో ప్రాధాన్యతనిచ్చి నిధులు సమకూర్చాలని సంకల్పించింది. అనేక బడుగు దేశాలలో అవసరాలు ఎవరికోసం ఆగవు. ఆశించిన వారి నుండి అవసరానికి కావలసినవి అందనప్పుడు అక్కడ సంక్షోభంతోపాటు శూన్యం ఏర్పడుతుంది. అటువంటి ఆందోళనకర శున్యాన్ని నింపడానికి చైనా సరైనసమయంలో చొరవ తీసుకుంది. సెట్సర్ లెక్కల ప్రకారం 2011 నుండి 2019 మధ్య ప్రపంచ బ్యాంకు, ఇతర బహుళ బ్యాంకులు స్వల్ప,మధ్య ఆదాయ దేశాలకు అందించినది 241 బిలియన్ డాలర్లు. ఇదే కాలంలో చైనా బ్యాంకులు ఇతర దేశాలకు ఇచ్చింది 473 బిలియన్ల డాలర్లు. రెండింటి మధ్య దాదాపు రెట్టింపు వ్యత్యాసం తెలుపుతుంది ఏమి జరిగింది అనేది. మారుతున్న పరిస్థితుల్లో ఎవరి పాత్ర ఏమిటి అనేది కూడా. ప్రపంచ బ్యాంకు వారి ప్రాంతీయ సహ సంస్థలకు భిన్నంగా చైనా బ్యాంకులో రుణసదుపాయాలన్నీ, వాణిజ్యపరమైనవి. అవి సహజసంగానే చైనా సంస్థల ప్రయోజనాలు కాపాడేవి. అంతేగాక వారు పశ్చిమ దేశాలలో వారిలా అవినీతి,మానవహక్కులు, పర్యావరణ ప్రభావాలు లాంటి ఇబ్బందికర ప్రశ్నలు అడగరు. అయితే పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. బహుళపక్ష రుణదాతలు కొవిడ్‌కాలంలో తమకార్యకలాపాలను ముమ్మరంచేశారు. సెట్సెర్ఫ్ డేటాప్రకారం చైనా బ్యాంకులు ఇదే సమయంలో పాత రుణాలు తిరిగి రానందున వెనక్కు తగ్గాయి. కొన్ని పేద దేశాల రుణాల పునఃసమీక్ష ప్రయత్నాలు చైనా బ్యాంకుల తిరస్కరణ కారణంగా ఫలించలేదు. ఈ రెండింట్లో ఎవరైనా రుణదాతలు రుణదాతలే. వారిదే ఎల్లప్పుడూ పైచేయి. రుణగ్రహీతలు గ్రహీతలే. ఎన్నెన్ని రూపాల్లో ఎన్నెన్ని విధాల చెప్పినా వారు ఎల్లప్పుడూ పరాధీనులే. ఎన్నెన్ని వ్యూహాలతో బడుగు బలహీన దేశాల ఉద్ధరణ పేరుతో వారి వారి పబ్బం ఎంతగా గడుపుకున్నారు అనుటకు గత చరిత్ర అంతా సాక్ష్యం.ఈ గత,ప్రస్తుత అనేక చేదు అనుభవాలుఅన్నింటిని పేద దేశాల వారందరూ తప్పక పరిగణ నలోకి తీసుకోవాలి.అంత సులభతరం కాకపోయినా పరాధీనత నుండి తప్పించుకునేందుకు లేక విముక్తి పొందేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలి.●

# ఇజ్రాయెల్ దళాల ముట్టడిలో ఉత్తర గాజా

మిగిలిన ప్రాంతంతో తెగిన సంబంధాలు

భూతల దాడుల విస్తరణకు సైన్యం సిద్ధం

పోరాటానికి హమాస్ సమాయత్తం

భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం

10వేలు దాటిన మృతుల సంఖ్య



**డెయిర్ అల్-బలా, నవంబరు 7:** ఇజ్రాయెల్ దళాలు సోమవారం ఉదయం గాజా నగరాన్ని ముట్టడించాయి. ఉత్తర గాజాతో మిగిలిన ప్రాంతానికి సంబంధాలను తెంచేశాయి. హమాస్ ఉగ్రవాదులు ఉధికంగా ఉండే ఈ ప్రాంతంపై పూర్తిస్థాయి భూతల దాడికి అవి సిద్ధమవుతున్నాయి. మంగళవారం నుంచి దాడులను విస్తృతం చేసే అవకాశం ఉండి. అటు హమాస్ మిలిటెంట్లు పోరాటానికి సిద్ధంగానే ఉన్నారు. దీనితో వీధి వీధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల ప్రాణనష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తం వ్యక్తమవుతోంది. ఆదివారం రాత్రి గాజా మొత్తం కమ్యూనికేషన్ల వ్యవస్థ స్తంభించిపోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మళ్లీ పునరుద్ధరించారు. 'గాజా నగరాన్ని మేం చుట్టుముట్టాం. ఉత్తర గాజా దక్షిణ గాజాగా విభవించాం. ఈ యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశజ మేం మరింత కీలకంగా దాడులు చేయబోతున్నాం' అని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హాగారీ మీడియాకు మీడియాకు వెల్లడించారు. భూతల దాడి మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా 30 మంది సైనికులు మరణించారని తెలిపారు. సోమవారం 450 లక్ష్యాలపై వైమానిక దాడులు చేశామని వెల్లడించారు. దాడుల్లో సీనియర్ హమాస్‌మిలిటెంట్ జమాల్ మూసా చనిపోయాడని తెలిపారు. ఇటు ఇజ్రాయెల్‌పైకి ఇంకా హమాస్‌రాకెట్లను ప్రయోగిస్తూనే ఉంది. ఇప్పటికే సరిహద్దులోని వేలమంది ఖాళీ చేసి వెళ్లిపోయారు. యుద్ధం కారణంగా ఇప్పటిదాకా గాజాలో మరణించిన వారి సంఖ్య 10 వేలను దాటింది. తూర్పు జెరూసలెంలో ఇద్దరు ఇజ్రాయెల్ పారామిలిటరీ సరిహద్దు పోలీసులను పాలస్తీనా వ్యక్తి కాల్చిచంపాడు. అంతకుముందు వారిద్దరినీ ఈడ్చుకుంటూ వెళ్లాడు. జోర్డాన్ సైనిక కార్గో విమానం ఒకటి సోమవారం గాజా ఉత్తర ప్రాంతంలోని అబ్దుల్లా ఆస్పత్రి సమీపంలో వైద్య సామాగ్రి విడిచి వెళ్లింది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం ప్రారంభమయ్యాక ఇలా జారవిడవడం ఇదే ప్రథమం. ఉత్తర గాజాలో రెండు రోజుల్లో ఏడు నీటిసరఫరా వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. అత్యంత శక్తిమంతమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ను పశ్చిమాసియాలో అమెరికా మోహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. పాలస్తీనాకు మద్దతుగా తుర్కియేలోని అంకారాలో చేపట్టిన ర్యాలీ ఉద్రిక్తతలకు దారితీసింది. అమెరికా విదేశాంగ మంత్రి రాక సందర్భంగా నిరసనకారులు, అమెరికా సైనిక బలగాలు ఎయిర్‌బేస్‌కి దూసుకువచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు జంట ఫిరంగులను ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. రెచ్చిపోయిన నిరసనకారులు పోలీసులపైకి కుర్చీలు, రాళ్ల విసిరారు. పరిస్థితి మరింత దిగజారడంతో పోలీసులు బాష్పబాయువును ప్రయోగించారు.

## యుద్ధానికి స్వల్ప విరామాలపై పరిశీలన
## ఇజ్రాయెల్ కాస్త తగ్గుతోందా?

**జెరూసలేం, నవంబరు 7:** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణ మొదలై నెలరోజులు పూర్తయింది. కానీ ఇంతవరకు బందీలు విడుదల కాలేదు. గాజాపై భీకర దాడులు ఆగలేదు. ఈ తరుణంలో దాడులకు స్వల్ప విరామాలు ఇచ్చే విషయాన్ని ఇజ్రాయెల్ పరిశీలిస్తోంది. హమాస్‌ను భూస్థాపితం చేసేవరకు గాజాపై తమ దాడులు ఆపమన్న ఇజ్రాయెల్.. భీకర ఘర్షణలకు ప్రదేశాల వారీగా స్వల్ప సడలింపులు ఇచ్చేందుకు మాత్రం ముందుకు వచ్చింది. మానవతా సాయం, బందీల విడుదల కోసం గాజాలో వ్యూహాత్మక విరామాలను వెల్లడించింది. 'మానవతా సాయాన్ని సులభతరం చేయడానికి, బందీలను విడిపించేందుకు వ్యూహాత్మక స్వల్ప విరామాలను మా దేశం పరిశీలిస్తోంది' అని తెలిపారు. అమెరికా శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ కూడా ఈ విరామాల గురించి ప్రస్తావించారు. ఈ యుద్ధం గురించి అమెరికా అధ్యక్షుడు బైడెన్, నెతన్యాహు మధ్య జరుగుతున్న చర్చల గురించి వివరిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి వస్తున్నప్పటికీ, కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంటోంది. యుద్ధం తర్వాత సుదీర్ఘ కాలం గాజా భద్రతను తాము చూడాల్సి వస్తుందని భావిస్తున్నట్లు నెతన్యాహు అభిప్రాయం వ్యక్తం చేశారు.

గాజాలో ఇజ్రాయెల్ భూతల దాడుల్ని విస్తరిస్తోంది. హమాస్ ఉగ్రవాదులు అధికంగా ఉండే ఉత్తరగాజాలో పూర్తి స్థాయి భూతల దాడికి సిద్ధమవుతోంది. అటు హమాస్ కూడా పోరాటానికి సిద్ధంగానే ఉంది. దీంతో వీధివిధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల భారీగా ప్రాణ నష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోడీ, ఇన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీ సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. గాజాలో ఇజ్రాయెల్ చర్యలకు ముగింపు పలకడానికి భారత్ తన శక్తిని ఉపయోగించాలని రైసీ కోరారు. ఇజ్రాయెల్, పాలస్తీనా విషయంలో ఎంతోకాలంగా అనుసరిస్తున్న విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మోదీ ఆయనకు గుర్తు చేశారు.



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

# పంజాబ్‌లో రైతులు వ్యర్థాల కాల్చివేతను ఆపేయాలి

## ఢిల్లీ వాయుకాలుష్యంతో 'సుప్రీం' ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశరాజధాని ఢిల్లీలో నానాటికీ పెరుగుతున్న వాయు కాలుష్యంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. క్షీణిస్తున్న గాలి నాణ్యత, ప్రజల ఆరోగ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆవేదన చెందింది. ఈ సందర్భంగా వాయు కాలుష్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం నిందలు వేసుకోవడంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఇది రాజకీయ యుద్ధం కాకూడదని సూచించింది. వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న పంట వ్యర్థాల దగ్ధాన్ని తక్షణమే ఆపాలని ఢిల్లీ పొరుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతాల్లో ఆందోళనకర రీతిలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వాల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతి ఏడాది ఢిల్లీ ఇలా కాలుష్యం కోరల్లో నలిగిపోకూడదు. ప్రతిసారి దీన్ని రాజకీయం చేయకూడదు. పొరుగున్న ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దగ్ధాలతో యేటా శీతాకాలంలో ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. ఈ పంట వ్యర్థాల దగ్ధం ఆగాలి. ఎలా ఆపుతారో మాకు సంబంధం లేదు. అది మీ పని. కొన్నిసార్లు కఠిన చర్యల ద్వారా, మరికొన్ని సార్లు ప్రోత్సాహకాల ద్వారా ఎలాగైనా సరే ఇది ఆగాలి. తక్షణమే జరగాలి. ఈ రోజు నుంచే ఆ పని ప్రారంభించండి అని ఆ నాలుగు రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వానికి కూడా కోర్టు పలు సూచనలు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. బస్సులు కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి. వాటిని సగం సామర్థ్యంతో నడపండి. ఘన వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో కాల్చకుండా చర్యలు తీసుకోండి అని కోర్టు స్పష్టం చేసింది. సరి, బేసి విధానంపైన కోర్టు స్పందించింది. ఇలాంటి విధానాలు, కాలుష్య నియంత్రణపై పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చు అని అభిప్రాయపడింది. ఇక, పంట వ్యర్థాల దగ్ధాన్ని ఆపే చర్యలపై చర్చించేందుకు యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రభుత్వాలతో కేంద్రం బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటు, వాహన ఉద్గారాలు, కాలుష్యానికి కారణమయ్యే ఇతర అంశాలపైనా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అనంతరం దీనిపై తదుపరి విచారణను నవంబరు 10వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీలో గాలి నాణ్యత విపరీతంగా క్షీణిస్తోంది. దీంతో కాలుష్య నివారణకు ఆమ్ ఆద్మీ సర్కార్ కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ నెల 13 నుంచి 20 వరకు వాహనాలకు సరిబేసి విధానాన్ని అమలు చేయనున్నారు. అటు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని పాఠశాలల భౌతిక తరగతుల నిర్వహణను రద్దు చేశారు.

## నోయిడాలో నవంబర్ 10 వరకూ పాఠశాలలకు సెలవు

**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యకోరల్లో చిక్కుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ఉత్తరప్రదేశ్ నోయిడాలోని అన్ని పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. నవంబర్ 10వ తేదీ వరకూ ప్రీ స్కూల్స్ నుంచి 9వ తరగతి వరకు పాఠశాల సెలవు ప్రకటిస్తూ జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలు తెరిచే వరకు ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాలని ఆదేశించింది. చలికాలం వచ్చిందంటే చాలా ఢిల్లీ గజగజ వణుకుతోంది. గడ్డకట్టించే చలి ఒక్కటే కాదు, ఊపిరాడనీయని కాలుష్యము అందుకు కారణం. ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కాలుష్యం డబ్ల్యుహెచ్ఒ అనుమతించిన స్థాయి కంటే 100 రెట్లు అధికంగా ఉన్నట్లు వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పంజాబ్, హర్యానా రైతులు పంటలు వేసేందుకు ముందు పొలాల్లోని గడ్డీగాదాన్న తగులబెట్టడం వల్ల ఏర్పడే పొగ గాలిలో కలిసి ఢిల్లీ దిశగా వస్తుంది. ఈ కాలుష్యం కేవలం ఢిల్లీకే పరిమితం కావడంలేదు. చుట్టుపక్కల ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. మరోవైపు ఢిల్లీ కాలుష్య సమస్యపై తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. తక్షణమే పంట వ్యర్థాల కాల్చివేతను నిలిపేయాలని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని వేళలా రాజకీయాలు తగవని వ్యాఖ్యానించింది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత ఆగిపోవాలని మేం కోరుకుంటున్నాం. మీరేం చేస్తారో, ఎలా చేస్తారో తెలియదు. స్టబుల్ బర్నింగ్‌ను నిలిపివేయడం మీ బాధ్యత. తప్పనిసరిగా స్టబుల్ బర్నింగ్ ఆగిపోవాలి. అందుకోసం తక్షణమే ఏదో ఒక చర్య చేపట్టాలి అని సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత



**టెహ్రాన్,నవంబర్7 :** నోబెల్ శాంతి బహుమతి విజేత నార్గిస్ మొహమ్మది సోమవారం జైల్లో నిరాహార దీక్ష చేపట్టారు. ఇరాన్‌లో మహిళల హక్కుల కోసం పోరాతున్న ఆమె ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆనుఆస్పత్రికి తీసుకెళ్లేందుకు జైలు అధికారులు నిరాకరించడంతోనే అధికారుల చర్యను నిరసిస్తూ ఆమె ఈ దీక్షను ప్రారంభించారు. నార్గిస్‌మొహమ్మది ఇరాన్ సంప్రదాయాలకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. న్యాయపోరాటం చేస్తున్న ఆమెను అరెస్టు చేసి జైలు శిక్ష విధించారు. ఈ క్రమంలోనే ఆమెకు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న నార్గిస్ తనను ఆస్పత్రికి తీసుకెళ్లాలని అధికారులను కోరారు. మహిళలు హిజాబ్ ధరించడం ఇరాన్ సంప్రదాయం దీనిని వ్యతిరేకించే ఆమెకు హిజాబ్ ధరించి ఆస్పత్రికి వెళ్లాలని జైలు అధికారులు షరతు విధించారు. దీనికి ఆమె అంగీకరించక జైలులోనే దీక్ష చేపట్టినట్లు స్థానిక మీడియా కథనంలో పేర్కొంది. నార్గిస్‌కు వైద్యసేవలను నిరాకరిచడంపై నార్వేజియన్ నోబెల్ కమిటీ స్పందించింది. ఆస్పత్రిలో చేరాలంటే మహిళా ఖైదీలు తప్పనిసరిగా హిజాబ్ ధరించాలనే నిబంధన అమానవీయమని ప్రకటనలో పేర్కొంది. ఇది అనైతికమని ఆమెకు తక్షణమే వైద్య సహాయం అందించాలని అధికా రులను కోరింది. ఇదిలా ఉండగా మహిళా హక్కుల కోసం తన గళమెత్తిన నార్గిస్ ఇప్పటి వరకు 13 సార్లు అరెస్టు అయ్యారు. ఐదుసార్లు శిక్షలను ఎదుర్కొన్నారు. 154 కొరడా దెబ్బలు కూడా తిన్నారు. ఇరాన్‌లో రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నార్గిస్ జైల్లోనే ఉద్యమం ప్రారంభించారు. ఆమె చేస్తున్న పోరాటానికిగానూ అక్టోబరు 6న నార్గిస్‌ను నోబెల్ శాంతి బహుమతి వరించింది.

# వారంలో 3 రోజులు ఆఫీసుకి రావాల్సిందే: విప్రో

**బెంగళూరు, నవంబరు 7:** కరోనా మహమ్మారి భయాలు పూర్తిగా తొలగిపోయిన నేపథ్యంలో ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను ఆఫీసులకు రావాలని ఆదేశిస్తున్నాయి. ఇప్పటి వరకు ఇంటి నుంచి పనిచేస్తున్న వారు ఇక నుంచి ఆఫీసుకి రావడాన్ని తప్పనిసరి చేస్తున్నాయి. మధ్యే మార్గంగా కొన్ని రోజులు ఇంటి దగ్గర, మరికొన్ని రోజులు ఆఫీసుకు వచ్చే హైబ్రిడ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం విదితమే. అయితే ఈ విధానంలో ఉద్యోగులు ఆఫీసుకు రావడం వారి ఇష్టానికి వదిలిపెట్టారు. కానీ ఇప్పుడు దానికీ స్వస్తి పలికేందుకు కంపెనీలు సిద్ధమయ్యాయి. తాజాగా విప్రో ఈ మేరకు ఉద్యోగులకు మెయిల్ ద్వారా సమాచారం అందించింది. ఇప్పటికే ఇన్ఫోసిస్, టిసిఎస్ ఆ దిశగా చర్యలు తీసుకున్నాయి. నవంబరు 15 నుంచి ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని విప్రో తాజా ఆదేశించింది. వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసులోనే పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. వీటిని ఉల్లంఘించిన వారిపై కంపెనీ పాలసీ ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. ఆఫీసుకు నేరుగా వచ్చి సహోద్యోగులతో కలిసి పనిచేస్తేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వివరించింది. బృంద స్ఫూర్తి, సహచరులతో ప్రత్యక్ష చర్చల వంటివి ఉత్పాదకతను పెంచుతాయని అభిప్రాయ పడింది. టిసిఎస్ ఇప్పటికే వారంలో ఐదు రోజులు ఆఫీసు నుంచి పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. ఇన్ఫోసిస్ కూడా నవంబరు 20 నుంచి వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసుకు రావాలని వారి ఉద్యోగులకు తెలియ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పలు ఐటి కంపెనీల ఆదాయాలు, లాభాల్లో క్షీణత నమోదైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో టీమ్ వర్క్ వల్ల ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం కంపెనీల నుంచి వ్యక్తమవుతోంది.




## మొబైల్ యూజర్లకు త్వరలో కస్టమర్ ఐడి

**ముంబై, నవంబరు 7:** మొబైల్ సబ్‌స్క్రైబర్‌లకు త్వరలో ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన కస్టమర్ ఐడిని కేటాయించనుంది. మొబైల్ యూజర్ల ప్రాథమిక, యాడ్‌ఆన్ ఫోన్ కనెక్షన్‌లకు సంబంధించిన ప్రతిదానికీ ఒకే కస్టమర్ ఐడి ఉంటుంది. వినియోగ దారులను సైబర్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించడంతో పాటు ప్రభుత్వ ప్రాయోజిత ఆర్థిక ప్రయోజనాలను అందించడం కోసం భారత టెలికమ్యూనికేషన్స్ విభాగం దీన్ని తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హోల్త్ అకౌంట్ ద్వారా వ్యక్తి మెడికల్ రికార్డులు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉంటాయి. ఇది వైద్య, ఇన్సూరెన్స్ నిపుణులకు ఎంతో ఉపయోగపడుతుంది. అదేమాదిరిగా యూజర్లకు ఉన్న సిమ్ కార్డులను ట్రాన్ చేయడానికి, సులభంగా వినియోగదారులను గుర్తించడానికి మొబైల్ కస్టమర్ ఐడి ఉపకరిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి తొమ్మిది సిమ్‌కార్డులకు మించి వినియోగించకుండా కూడా ఈ ఐడి నంబర్ ద్వారా తనిఖీ చేయవచ్చు. ప్రస్తుతం లైసెన్స్ పొందిన ప్రాంతాల వద్ద కృత్రిమ మేధస్సు ఆధారంగా ముఖ గుర్తించి సాంకేతికతలను ఉపయోగించి ఆడిట్ చేస్తేనే పరిమితులకు మించిన సిమ్ కనెక్షన్ల సమాచారం తెలిసే వీలుంది. సిమ్‌కార్డు ఉపయోగిస్తున్న వినియోగదారుల గుర్తించి సమస్యలను పరిష్కరించడానికి సిమ్ తీసుకునే సమయంలో కుటుంబంలో కనెక్షన్‌ను ఎవరు ఉపయోగిస్తారనే విషయాన్ని కూడా చెప్పాలినన ఉంటుంది. డేటా పరిరక్షణ చట్టం ప్రకారం పిల్లల డేటా విషయంలో తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి చేయనున్నారు. ఇందుకు ఈ కస్టమర్ ఐడి సహాయపడుతుందని తెలిసింది. ప్రభుత్వం ఇటీవల టెలికామ్ కంపెనీలకు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. వీటి ప్రకారం సిమ్ కార్డు విక్రయించే వారి వివరాలను నమోదు చేయాలి. బల్క్ సిమ్ కార్డుల అమ్మకాలను నిలిపివేయాలి. డిసెంబర్ 1 నుంచి ఈ నియమాలు అమల్లోకి రానున్నాయి. గత ఆరు నెలల్లో ముఖ గుర్తింపు సహాయంతో కేంద్రం దాదాపు 60 లక్షల ఫోన్ కనెక్షన్‌లను నిలిపి వేసింది.

# ఆస్క్ ఆటోమోటివ్ లిస్టింగ్ షురూ

**ముంబై, నవంబరు 7:** ఆస్క్ ఆటోమోటివ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.268-282ను నిర్ణయించారు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్‌గా రానున్న ఈ ఐపిఒతో రూ.834 కోట్లు సమీకరించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.250 కోట్లు సమీకరించారు. నవంబర్‌లో ఇది మూడో ఐపిఒ. ఇప్పటికే ఇఎస్ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ప్రొటీయన్ ఇగవ్ టెక్ ఐపిఒలు ప్రారంభమయ్యాయి. ఒఎఫ్ఎస్ కింద ఆస్క్ ఆటోమోటివ్ 2.95 కోట్ల షేర్లను తాజా ఐపిఒలో ఉంచింది. ఈ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఒఎఫ్ఎస్ అయిన నేపథ్యంలో సమకూరే నిధులన్నీ వాటాదారులు, ప్రమోటర్లకే చెందనున్నాయి. కంపెనీకి ఎలాంటి నిధులు వెళ్లవు. ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో 50శాతం క్వాలిఫైడ్ కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 63 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ఠ ధర వద్ద కనీసం రూ.1,946 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఆస్క్ ఆటోమోటివ్ గురుగావ్ కేంద్రంగా పనిచేస్తోంది. ద్విచక్ర వాహనాల్లో ఉపయోగించే బ్రేక్-షూ సహా అత్యాధునిక బ్రేకింగ్ వ్యవస్థలను ఈ కంపెనీ తయారు చేస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి భారత్ మార్కెట్లో ఈ కంపెనీ వాటా 50 శాతం. అలాగే వాహనాలకు అవసరమైన వివిధ భద్రతా వ్యవస్థలు సహా ఇతర కీలక ఇంజినీరింగ్ సొల్యూషన్లను కంపెనీయే రూపొందించి తయారు చేసి సరఫరా చేస్తోంది. టివిఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్, హీరో మోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో సంస్థలు ఆస్క్ ఆటోమోటివ్‌కు క్లయింట్లుగా ఉన్నాయి. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, యాక్సిస్ కేపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మామాఎర్త్ వంటి బ్రాండ్లతో సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను విక్రయిస్తున్న హోనాసా కన్స్యూమర్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.324తో పోలిస్తే ఎన్ఎస్ఇలో ఈ షేరు 1.85శాతం లాభంతో రూ.330 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. బిఎస్ఇలో మాత్రం రూ.324 వద్ద ఫ్లాట్‌గా ప్రయాణాన్ని మొదలుపెట్టింది. ఐపిఒలో ఈ కంపెనీ షేర్లు 7.61 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.1,701 కోట్లు సమీకరించింది. వీటిని బ్రాండ్ విజిబిలిటీ సహా ప్రత్యేక ఔట్‌లెట్ల ఏర్పాట్లు, అనుబంధ సంస్థ బీబ్లంట్‌లో ఇన్వెస్ట్ చేయడానికి వినియోగించనున్నట్లు తెలిపింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 7:** మూడు రోజుల వరుస లాభాల నుంచి స్టాక్ మార్కెట్లు మంగళవారం బ్రేక్ తీసుకున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు స్వల్ప నష్టాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు మధ్యాహ్నం భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్నప్పటికీ, పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 16.29 పాయింట్ల స్వల్ప నష్టంతో 64,942.40 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 5.05 పాయింట్లు నష్టపోయి 19,406.70 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.27 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్ టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 2.12 శాతం తగ్గి 83.37 డాలర్లకు చేరింది.



# వాణిజ్యం

## కోవర్కింగ్ సంస్థ 'వివర్క్' దివాలా పిటిషన్!

**వాషింగ్టన్, నవంబరు 7:** ఒకప్పుడు దాదాపు 47 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఒక వెలుగు వెలిగిన కోవర్కింగ్ స్టార్టప్ 'వివర్క్' మంగళవారం అమెరికాలో చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలుచేసింది. సంస్థ సిఇఒ డేవిడ్ టోల్లే మాట్లాడుతూ, మా గత లీజులను పరిష్కరించి, బ్యాలెన్స్ షీట్‌ను వేగంగా మెరుగుపర్చి దూసుడుగా ముందడుగు వేయాల్సిన సమయం ఇది. మా ఉత్పత్తుల్లో పెట్టుబడులు పెట్టడానికి కట్టుబడి ఉన్నాం. ప్రపంచ శ్రేణి ఉద్యోగుల బృందం కంపెనీకి మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు. న్యూజెర్సీ కోర్టులో దాఖలు చేసిన దివాలా పిటిషన్ ఆధారంగా ఈ కంపెనీ చెల్లింపులు చేయాల్సిన మొత్తం 10 బిలియన్ డాలర్ల నుంచి 50 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. తాజా పిటిషన్‌తో రుణదాతల నుంచి వివర్క్‌కు రక్షణ లభించడంతో పాటు లీజు ఇచ్చిన వారితో చర్చలుజరిపేందుకు అవకాశం లభిస్తుంది. 2010లో ప్రారంభమైన ఈ సంస్థ 2023 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 700 చోట్ల కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఆఫీస్ వర్క్‌లో విప్లవాత్మక మార్పులను వివర్క్ సంస్థ తీసుకొచ్చేందుకు ప్రయత్నించింది. పని ప్రదేశాల్లో క్రాఫ్టెడ్ బీర్ ఏర్పాటు వంటి నిర్ణయాలు తీసుకొంది. 2019లో సాఫ్ట్‌బ్యాంకు ఈ కంపెనీ విలువ 47 బిలియన్ డాలర్లుగా లెక్కించి 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. అప్పట్లో ఈ సంస్థ ఐపిఒకు వచ్చేందుకు యత్నించే సమయంలో కీలక విషయాలు వెలుగులోకి రావడంతో కష్టాలు మొదలయ్యాయి. ఊహించిన దానికంటే కంపెనీ అధిక లీజులు తీసుకోవడం, కంపెనీ సహవ్యవస్థాపకుడు, నాటి సిఇఒ ఆడమ్ న్యూమాన్ సొంత ప్రయోజనాల కోసం పనిచేయడం వంటివి విమర్శల పాలయ్యాయి. ఆడమ్ నిర్ణయాలు, పనితీరు కారణంగా కంపెనీ వేగంగా వార్తల్లోకెక్కింది. ఈ క్రమంలోనే పెట్టుబడిదారుల ఒత్తిడితో అతడిని పక్కనపెట్టారు. ఆ తర్వాత కొవిడ్ వ్యాప్తితో వర్క్‌ఫ్రమ్ హోం విదానం మొదలై చాలా ఆఫీసులు మూతపడ్డాయి. 2021లో వివర్క్ విలువ మరింత పతనమై 9 బిలియన్ డాలర్లకు చేరింది. ఆ సమయంలో ఐపిఒకు వచ్చింది. మరోవైపు కంపెనీ కార్యాలయాలు, విస్తరణ ఖర్చు భారంగా మారింది. ఈ యేడాది తొలి అర్థభాగంలో కంపెనీ బిలియన్ డాలర్ల వరకు నష్టం చవిచూసింది.

## వోల్టాస్ గృహోపకరణాల వ్యాపారానికి 'టాటా'!

**ముంబై, నవంబరు 7:** ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్లో వ్యాపారాన్ని పెంచుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున వోల్టాస్ లిమిటెడ్ కింద ఉన్న గృహోపకరణాల వ్యాపారాన్ని విక్రయించాలని టాటా గ్రూప్ పరిశీలిస్తోందని విషయం తెలిసిన వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో తన వ్యాపారాన్ని విస్తరించడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందని టాటా గ్రూప్ యాజమాన్యం భావిస్తోంది. మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా టాటా గ్రూప్ మేనేజ్‌మెంట్ ఈ వ్యాపారాన్ని విక్రయించే అవకాశం గురించి చర్చించింది. అయితే జాయింట్ వెంచర్ భాగస్వామి ఆర్సెలిక్ ఏఎస్‌ను ఈ డీల్‌లో చేర్చాలా వద్దా అనేది ఇప్పటి వరకు నిర్ణయించలేదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఈ ఆస్తిని ఎక్కువ కాలం తన వద్దే ఉంచుకోవాలని భావించవచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారంపై టాటా గ్రూప్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. వోల్టాస్ సంస్థ 1954లో స్థాపించబడింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 3.3 బిలి యన్ డాలర్లుగా ఉంది. ఈయేడాది వోల్టాస్ కంపెనీ షేర్లు దాదాపు 3శాతం మేర పెరిగాయి. కంపెనీ ఎయిర్ కండిషనర్లు, వాటర్ కూలర్లు, కమర్షియల్ చిల్లింగ్ యూనిట్లను తయారు చేస్తోంది. ఇండియాలోనే కాక కంపెనీ మధ్య ప్రాచ్యం, ఆగ్నేయాసియా, ఆఫ్రికాలో కూడా తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. కంపెనీ భారతదేశంలో ఆర్సెలిక్‌తో జాయింట్ వెంచర్‌ను కలిగి ఉంది. వోల్టాస్ బెకో బ్రాండ్ పేరుతో దేశంలో అనేక గృహోపకరణాలను విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో వోల్టాస్ బెకో ఆదాయం దాదాపు రూ.96.7 బిలియన్లుగా ఉంది.



# అన్నదమ్ముల ఇళ్ళలో బంగారం, నగదు చోరీ

- ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడిన ముగ్గురు
- పారిపోతూ పట్టుబడిన ఒక దొంగ

**కొత్తపేట :**



కొత్తపేట మండలం అవిడి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఎవరూ లేని సమయం చూసి అన్నదమ్ముల ఇళ్ళలో దొంగలు చోరికి పాల్పడ్డారు. అయితే అదే సమయంలో ఇంటి యజమానులు తిరిగి రావడంతో ఇద్దరు దొంగలు పరారు కాగా ఒకరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట మండలం అవిడి గ్రామంలో అన్నదమ్ములు ధూళి వెంకటేశ్వరరావు , ధూళి సుబ్రహ్మణ్యం కుటుంబాలు ఒకే ఇంట్లో రెండు పోర్షన్లలో నివాసం ఉంటున్నారు. కాగా సోమవారం రాత్రి వారంతా ఇళ్ళకు తాళాలు వేసి బంధువు అయ్యప్ప మాల వేసుకునే కార్యక్రమం నిమిత్తం గుడికి వెళ్ళారు. తిరిగి అర్ధరాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చి వచ్చేసరికి ముగ్గురు దొంగలు వారి ఇళ్ళ తాళాలు పగులగొట్టి లోనికి చొరబడి బీరువాల్లోని మూడున్నర కాసుల బంగారు ఆభరణాలు, రూ.1.40 లక్షల నగదు చోరీ చేసారు. అంతలో గుడి నుంచి వారంతా తిరిగిరావడంతో దొంగలు పరారయ్యారు. అయితే వారిని వెంబడించి ఒక దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి. మణికుమార్ తెలిపారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




## పట్టుకెళ్లారు... మూలన పెట్టేశారు.. చెత్తలో స్వచ్ఛ సంకల్పం రిక్షాలు...

**అమలాపురం రూరల్, నవంబర్ 7, (ప్రభాతవార్త):**




గ్రామాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్న దృఢ ఆశయంతో ప్రభుత్వం పంపిణీ చేసిన స్వచ్ఛ సంకల్పం రిక్షాలను పంచాయితీ అధికారులు పట్టుకెళ్లారు. అయితే వాటిని ఉపయోగించ కుండా నిరుపయోగంగా మూలన పడవేశారు. దాంతో ఆ రిక్షాలు కాస్త చెత్తలో ఎండకు ఎండి వానకు తడుస్తూ తుప్పు పట్టుకుపోతున్నాయి. అయినా సరే పంచాయితీ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. ఈ దృశ్యాలు అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి పాత గ్రామ సచివాలయం వద్ద కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ఈ రిక్షాలను ఉపయోగించి గ్రామాల్లోని తడి, పొడి చెత్తను తరలించేందుకు క్లాప్ మిత్రులను సైతం ప్రభుత్వ నియమించింది. అయినా సరే ఈ రిక్షాలు ఒక్క అడుగు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం పంపిణీ చేసిన ఖరీదైన రిక్షాలను మూలన పెట్టేసి ప్రభుత్వ ఆశయాలకు పంచాయితీ అధికారులు గండి కొడుతున్నారు. పంచాయితీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కూడా కొరవడిందని చెప్పడానికి మూలపడ్డ స్వచ్ఛ సంకల్పం రిక్షాలే నిదర్శనంగా చెప్పవచ్చు. ఇప్పటికైనా ఈ స్వచ్ఛ సంకల్పం రిక్షాలను ఉపయోగంలోకి తీసుకురాకపోతే మొత్తం పాడైపోవడం ఖాయం.

## వైభవంగా కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న 6వ రోజు బ్రహ్మోత్సవాలు.

- ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు.





**ఆత్రేయపురం, నవంబర్ 7( ప్రభాతవార్త )**

కొనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 11వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం6వ రోజు టీటీడీ వేద పండితులు ఖ %శీ% దవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు బ్రహ్మోత్సవంలో ఆలయ అర్చకులు వేద పండితుల బృందం సభ్యులు ఆగమ శాస్త్రానుసారం ఉదయం విశ్వక్షన పూజతో ప్రారంభించి పుణ్యాహవాచనము, సప్త కళాశారాధన, వసంతోత్సవము, అష్టదళ పాదపద్మారాధన, ప్రధాన హెూమములు, నీరాజనం, మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు డోలు డప్పు నృత్యాల నడుమ శ్రీకృష్ణ అలంకరణలో సూర్యప్రభ వాహన సేవ నిర్వహించారు. రాత్రి మోహిని అలంకరణలో కన్నుల పండుగ గా చంద్రప్రభ వాహన సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రుద్రరాజు వెంకట సత్య సూర్యనారాయణ అచ్యుత రామరాజు ( రమేష్ రాజు), ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పెన్మచ్చ సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు,మన్యం సూర్యకుమారి భాను, రొట్ట రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి ఆలయ అర్చకులు సిబ్బంది భక్తుల వసతుల కల్పనకు, ప్రసాదాల వితరణకు, ఉత్సవాల నిర్వహణకు సహాయ సహకారాలు అందించారు. అలాగే ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు. ఈ ఉత్సవాలకు స్థానిక సర్పంచ్ పోచిరాజు బాబురావు దంపతులు, ఎంపీటీసీ సభ్యులు ఏపుగంటి వీర రాఘవులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## బ్యాడ్మింటన్ పోటీలకు మానస్ ఎంపిక..

**అమలాపురం రూరల్, నవంబర్ 7, (ప్రభాతవార్త):**




ఈనెల 8వ తేదీన విశాఖపట్నం స్వర్ణ భారతి స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అల్లు మానస్ ఎంపికయ్యాడు. ఇటీవల కాకినాడ ఎస్ జిఎఫ్ లో జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్-14 బాలుర విభాగంలో మానస్ విశేష ప్రతిభ కనబరిచాడు. ఈ పోటీల్లో ఎంపికైన మానస్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సర్పంచులు నక్కా రాజారత్న నాగవాణి కృష్ణ, పరమట శ్యామ్ కుమార్, హెచ్ఎమ్ నాగ సత్యనారాయణ, పీఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, కరెళ్ళ జగదాంబ, పరమట భీమా మహేష్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## మాక్సివిజన్ కు అంబాసిడర్ గా మహేంద్ర సింగ్ ధోనీ

- మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలు

**రాజమండ్రి బ్యూరో నవంబర్ 7 (ప్రభాతవార్త):**

ఇండియన్ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీని తమబ్రాండ్ అంబాసిడర్ గా ప్రకటించిందని మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలు మీడియా ప్రతినిధి తెలిపారు. క్రికెట్ మైదానంలో తన సాటిలేనినాయకత్వానికి 'కెప్టెన్ కూల్' గా ప్రసిద్ధి చెందినపిలుపుతో సూచించబడే ఎంఎస్ ధోనీ విశ్వసనీయత,నమ్మకం, శ్రేష్టతల వంటి గుణాలకు ఉదాహరణగానిలిచారని ఇవి మాక్సివిజన్ వారి ప్రధానమైన విలువలు, సిద్ధాంతానికి అనుగుణంగా ఉండి, నివారించదగిన అంధత్వం గురించి చైతన్యం కలిగించి, అవగాహన కలిగించే మిషన్ కుపరిపూర్ణమైన అంబాసిడర్నాయకత్వం వహించడానికి కారణమయ్యాయన్నారు కంటిచూపు సంరక్షణ గురించి ముందస్తుగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందనడం అతిశయోక్తి కాదని ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవడం సరిదిద్దే పరిష్కారాలు కంటే ఎక్కువ ప్రభావంగా ఉండటమే కాకుండా సమస్యలు కంటిచూపు వ్యాధులను ఆరంభ దశలలో నివారించడంలో కూడా సహాయపడతాయన్నారు . ఇది ప్రత్యేకించి ప్రధానమైనదని వివిధ ఆరోగ్య పరిస్థితుల వ్యవస్థలైన డయాబిటీస్, అధిక రక్తపోటు, థైరాయిడ్ వ్యాధులు, పొగ తాగడం వంటి జీవన శైలి ఎంపికలు తాత్కాలికంగా లేదా శాశ్వతంగా కంటిచూపు కోల్పోవడానికి తోడ్పడతాయిని ఈ చొరవలో భాగంగా, క్రమం తప్పకుండా కళ్లను పరీక్షించుకోవడం యొక్క ప్రాధాన్యతను మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ చెబుతున్నాయన్నారు.ఎంఎస్ ధోనీని బ్రాండ్ అంబాసిడర్ గా నియామకం చేయడం విస్తృతంగా ఈ కీలకమైన సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ఒక శక్తివంతమైన సాధనంగా పని చేస్తుందని హాస్పిటల్ వర్గాలు తెలిపాయి.




## పరిపాలనాధికారి బదిలీ ఆర్డర్ వేసిన లెక్కచేయని మిల్క్ బాయిలర్స్

**యానం నవంబర్ 7, ప్రభాతవార్త:**

లర్స్ లెక్క చేయడం లేదు. యానాం హై స్కూల్స్ మరియు ప్రైమరీ స్కూల్స్ లో మిల్క్ బాయిలర్స్ గా 21 సంవత్సరాల నుండి 42 మంది పనిచేస్తున్నారు. ఈ 42 మందిని వివిధ స్కూల్స్ కి పరిపాలనాధికారి మునిస్వామి అక్టోబర్ నెలలో ట్రాన్స్ఫర్ చేశారు. పరిపాలనాధికారి వేసిన ట్రాన్స్ఫర్ ఆర్డర్ ను గౌరవించి 35 మంది ఆయా ప్లేసుల్లో జాయిన్ అయ్యారు. ఏడుగురు మాత్రం పరిపాలనాధికారి వేసిన ట్రాన్స్ఫర్ ఆర్డర్ ను లెక్కచేయకుండా అదే ప్లేస్ లో కొనసాగుతున్నారు. దీనిపై రాజీవ్ గాంధీ సానిటరీ వర్కర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కర్రీ నాగమణి ని ఆ ఎనిమిది మంది ఎందుకు ట్రాన్స్ఫర్ అయిన ప్లేస్ లోకి ఎందుకు వెళ్లడం లేదని 35 మంది అడుగుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అసోసియేషన్ ప్రెసిడెంట్ కర్రీ నాగమణి మాట్లాడుతూ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ పై అధికారుల వేసిన ఆర్డర్ ని 7మంది లెక్కచేయక పోవడం కారణంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## వ్యవసాయ రంగం పురోగతే లక్ష్యంగా జగనన్న సంక్షేమ పథకాలు

**కాకినాడ నవంబర్ 7 (ప్రభాతవార్త):**

రైతు అభ్యుదయం వ్యవసాయ రంగం పురోగతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమం క్రింద 2023-24 సంవత్సరానికి రెండవ విడత సహాయం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు లంక ప్రసాద్, జిల్లా అధికారులు, రైతు లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ విధాన గౌతమి హాలులో తిలకించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించి, రైతుల ఖాతాలలోకి నేరుగా సహాయాల జమకు బటన్ నొక్కిన అనంతరం జిల్లాలోని 1,80,434 మంది రైతులకు 2023-24 సంవత్సరపు రెండవ విడత సహాయంగా ఒక్కొక్కరికీ 4 వేల రూపాయల చొప్పున 74 కోట్ల 71 లక్షల సహాయ మొత్తం పంపిణీ చెక్కును ఎంపి, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ఏ రైతూ సాగు చేపట్టేందుకు అప్పు చేయవలసిన పరిస్థితి రానీయకూడదనే ఆశయంతో రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.13,500/- సాగు ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2019 అక్టోబర్ 15న వైఎస్ఆర్ రైతుభరోసా-పియం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా ఈ రైతు భరోసా సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. తొలి విడతగా మే నెలలో 7500 రూపాయలు, రెండవ విడతగా అక్టోబరు నెలలో 4000 రూపాయలు, మూడవ విడతగా జనవరి నెలలో 2000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ఈ పథకం ద్వారా ఏటా 3 విడతల్లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికి రెండవ విడత వైఎస్ఆర్ రైతు భరోసా సహాయం క్రింద జిల్లాలో 1,80,434 మంది రైతులకు 74 కోట్ల 71 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి ఖాతాలకు జమచేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం అంశాలతో పాటురైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంటలు నష్టపోయినపుడు ప్రభుత్వం అదే సీజనలో పరిహారం అందించి ఆదుకోవడం హర్షనీయమన్నారు. విత్తనాల నుండి విక్రయాల వరకూ రైతన్నలకు చేదోడుగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు దేశంలో అదర్శనీయంగా నిలుస్తున్నాయని ఎంపి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ ఈ విడత సహాయంతో కలిపి కాకినాడ జిల్లాలో 2019-20 నుండి 2023-24 వరకూ గడచిన ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్ రైతు భరోసా పథకం క్రింద, మొత్తం 1,085 కోట్ల 50 లక్షల మొత్తాన్ని రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలు, సహాయాలను సద్వినియోగం చేసుకుని మంచి ఉత్పాదనలు సాధించాలని జిల్లా రైతులను కోరారు. జిల్లాలో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని, పటిష్ట నీటి సరఫరా కార్యాచరణతో రబీలో పూర్తి ఆయకట్టుకు నీరు అందించేందకు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు లంక ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడచిన ఐదేళ్లుగా క్రమం తప్పకుండా వైఎస్ఆర్ రైతు భరోసా సహాయాన్ని రైతులకు అందిస్తున్నారని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు బాంధవుడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి ఎన్.విజయ్ కుమార్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, వ్యవసాయ సలహా మండళ్ల సభ్యులు, లబ్దిదారు రైతులు పాల్గొన్నారు.



## ఈవిఎం, వివి పాట్స్ ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**




జిల్లా కు చెందిన ఎన్నికల సామగ్రి భద్రపరిచే గోడౌన్ సందర్శించి, ఓటింగ్ యంత్రాల తొలిదశ చెకింగ్ ప్రక్రియ విధానాన్ని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక లాలాచెరువు సమీపంలో ఎఫ్ సిఐ గోడౌన్స్ లో భద్రపరచిన యూనిట్స్, ఈవీఎంలు, వివి ప్యాట్స్ ఫస్ట్ లెవెల్ చెకింగ్ విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎఫ్ ఎల్ సి ఇన్స్పెక్షన్ ఇంఛార్జి అధికారి, ఆర్డీవో ఏ. చైత్రవర్షిణి, ఇతర అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు డా.మాధవీలత మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం గడువులోపు సజావుగా ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా జిల్లాకు కేటాయించిన ఓటింగ్ యంత్రాల తొలిదశ వెరిఫికేషన్ ప్రక్రియ నేడు పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ సూపర్వైజర్, ఆర్డీఓ ఏ. చైత్రవర్షిణి ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య లో ఘనంగా సి.వి.రామన్ జయంతి

**గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో గల సర్ సి.వి.రామన్ భవనం నందు సివి రామన్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్ అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ భారతదేశానికి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ అని అతను రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టాడని 1930 డిసెంబరులో రామన్‌కు నోబెల్ బహుమతి వచ్చిందని, 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది అని ఆయన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును (ఫిబ్రవరి 28) జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది అని వివరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేశారని,సి.వి.రామన్ చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల అమితమైన ఆసక్తి ప్రదర్శించారన్నారు.ఈ సందర్భంగా విద్యారంగంలో ఆయన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.అశోక్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్. పి.వేణుగోపాల్, వివిధ విభాగాధిపతులు,గ్రంథాలయ సిబ్బంది కె.వెంకటరమణ,జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# యూత్ కాంక్లేవ్ - 2023 లో ఆదిత్య సివిల్ విద్యార్థుల ప్రతిభ

**గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**

విశాఖ గీతం యూనివర్సిటీ నిర్వహించిన 6 వ యూత్ కాంక్లేవ్ - 2023 లో "ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ గ్లోబల్ ఛాలెంజస్" విభాగంలో ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ద్వితీయ సంవత్సరానికి చెందిన కట్టా నవ్య సుభాషిణి, పెద్దిరెడ్డి చక్రవేణి, మంచాల లక్ష్మి హేమ వర్షిణి విశేష ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతి గెలుచుకున్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్, పిల్లా రవి కిషోర్ మార్గదర్శకత్వంలో తయారుచేసిన "సస్టైనబుల్ టెక్ పార్క్" ప్రాజెక్ట్ కి ఈ బహుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి తెలిపారు. సివిల్ విభాగాధిపతి డాక్టర్ బెల్లం రామ్మోహన్ రెడ్డి వీరి యొక్క కృషిని కొనియాడి అభినందించారు. విద్యార్థుల ఇలాంటి విజ్ఞానదాయకమైన ప్రదర్శనలో పాల్గొనడం ద్వారా వారిలోని సృజనాత్మకత పెరుగుతుంది అని డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎస్. రమాశ్రీ తెలిపారు.




# బాణసంచా విక్రయస్థల పరిశీలన

**రౌతులపూడి, నవంబర్ 7 ( ప్రభాతవార్త ):**

మండల కేంద్రమైన రౌతులపూడిలో దీపావళి పండుగకు బాణసంచా విక్రయస్థలాన్ని తాసిల్దార్ జి భీమారావు, డిప్యూటీ తాసిల్దార్ పి వి వి. సత్యనారాయణ సిబ్బందితో కలిపి మంగళవారం పరిశీలించారు. విక్రయానికి ఆరుగురు దరఖాస్తు చేశారు. వారికి స్థానికంగా దుర్గాదేవి గుడి వెనక ఖాళీ ప్రదేశంలో షాపులు ఏర్పాటుకు పలు సూచనలు చేశారు. లాటరీ పద్ధతిలో షాపులు కేటాయిస్తామన్నారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలన్నారు.



# వైభవంగా పవిత్ర మహోత్సవ పూజలు.

**మామిడికుదురు.నవంబర్07 ప్రభాతవార్త.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామంలో కొలువుతీరియున్న శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో పవిత్ర మహోత్సవంలో భాగముగా మంగళవారం రెండవ రోజు ఉదయం నుండి శ్రీ స్వామివారి సన్నిధిలో చతుస్థాన అర్చనలు, అగ్ని ప్రతిష్టాపన, శ్రీవారికి 27 కలశాల స్నపన తిరుమంజనం, ప్రాయశ్చిత్త హోమం, నివేదన అనంతరం తీర్థప్రసాద గోష్టి తదితర పూజా కార్యక్రమాలు గుడివాడ వాస్తవ్యులు చలమచర్ల మురళీ కృష్ణమాచార్యులు శిష్య బృందంచే వైభవంగా నిర్వహించ బడ్డాయి. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్య నిర్వహణ అధికారిణి జి. మాధవి ,ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ,ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్,కొమ్ముల సూరిబాబు, బత్తుల విజయ గంగా రత్నం,ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు దంపతుల సమేతంగా పాల్గొనగా,ఆలయ అర్చక స్వాములు ,వేద పండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాబూ షూరిటీ... భవిష్యత్ గ్యారెంటీ.

**మామిడికుదురు.నవంబర్07 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం లోని పెదపట్నం గ్రామంలో సోమవారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సంబంధించిన కరపత్రాలను పంచారు. తెలుగుదేశం పార్టీని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ బొక్కా చిన్న,గాది వెంకట్రావు,చిట్టూరి నాగేంద్ర, కొమ్ముల సూరిబాబు, కొమ్ముల వెంకట సుధీర్,కంచి మణికంఠ, మంచెం నాగేశ్వరరావు, చిట్టూరి శ్రీనివాసరావు, కంచి వెంకటేశ్వరరావు,మోటుపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# జనసేన నేత వేగుళ్ళ లీలా కృష్ణ అరెస్ట్ అంగర స్టేషన్ కు తరలింపు

**రాజమండ్రి బ్యూరో నవంబర్ 7 (ప్రభాతవార్త):**

కేశవరం కుర్ర వారి మెట్ట ఇళ్ల స్థలాలు లేవిలింగ్ విషయమై అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. కేశవరం లో అక్రమ గ్రావిలింగ్ నిలుపుదల చేయాలని జనసేన నేత వేగుళ్ళ లీలా కృష్ణ డిమాండ్ చేశారు. ఆయన ఉదయమే కేశవరం వెళ్ళాల్సి ఉండగా ఆయన్ను పోలీసులు అడ్డుకున్నారు. గృహనిర్భందించారు. దీంతో పెద్ద సంఖ్యలో జన సైనికులు వల్లూరు లోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా లీలా కృష్ణ మాట్లాడుతూ పేదల పేరు తో ఎమ్మెల్సీ తోట కొండను అక్రమంగా తవ్వేస్తున్నారని ఆరోపించారు. పేదల పక్షం తమదని, మాఫియా పక్షం ఎమ్మెల్సీ తోట దని ఆరోపించారు. నాటకీయ పరిణామాల నేపథ్యంలో లీలా కేశవరం వెళ్ళేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. పోలీసులు ఆయన్ని ఆయన నివాసం వద్ద అరెస్ట్ చేసి అంగర పోలీస్ స్టేషన్ కు తరలించారు.దీంతో వల్లూరు లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



# పేదల ఇళ్లకు అడ్డంకి పెడతారా..

## -మట్టి కొల్లగొట్టి కోట్లు గడించారు

## -ఎమ్మెల్యే వేగుళ్ళ, జనసేన నేత లీలా కృష్ణ ల తీరుపై ప్రజాగ్రహం

## -దిష్టి బొమ్మల పై గుడ్లు, టమాటాలు విసిరి నిరసన

## -కేశవరం లో హై టెన్షన్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 7 (ప్రభాతవార్త):**

మండపేట మండలం కేశవరం లో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇక్కడ ఐదేళ్ల క్రితం లబ్ధిదారులకు కుర్ర వాని మెట్ట లో 13 ఎకరాల్లో 380 మందికి ప్రభుత్వ మెరక గుట్ట లో పట్టాలు ఇచ్చారు. ఎలాంటి లే అవుట్ వేయకుండా ఎగుడు దిగుడు, ఎత్తు పల్లాలు గా ఉండటంతో అక్కడ నివాస యోగ్యం గా లేకుండా పోయింది. దీంతో లబ్ధిదారులకు తీరని అన్యాయం జరిగిందని స్థానికులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దృష్టి కి తీసుకుని వెళ్లారు. దీంతో అక్కడ గుట్ట ను లెవెల్ చేసేందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.అక్కడ ఆ గుట్ట క్వారీ గ్రావెల్ గా ఉంది. దీంతో మెరక లో తీసిన గ్రావెల్ అక్కడే పల్లం ఉన్న చోట పోసి మెరక చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ లు అక్కడ ఎర్ర మట్టి అక్రమంగా తరలిస్తూ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మట్టి మాఫియా కు సహకరిస్తున్నారని ఆరోపించారు.అక్రమ మైనింగ్ ను అడ్డుకోవాలని ఆ ప్రదేశాన్ని మంగళవారం సందర్శించేందుకు సిద్ధమయ్యారు. శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం అయ్యే పరిస్థితి ఉందని పోలీసులు ముందస్తుగా ఎమ్మెల్యే వేగుళ్ళ, జనసేన నేత లీలా కృష్ణ లను వారి వారి గృహాల్లో నిర్బంధించారు. దీంతో తమ స్థలం మెరక పనులు నిలిచిపోతున్నాయని సమాచారం



అందుకున్న లబ్ధిదారులు పెద్దఎత్తున అక్కడి కి చేరుకున్నారు. టెంట్ వేసి నిరసన గళం వినిపించారు. పేదల ఇళ్ల స్థలాలు లెవెల్ చేసి రోడ్ లు వేసి లే అవుట్ గా రూపొందించి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తమకు స్థలాలు కేటాయిస్తామని చెబుతుంటే ఎమ్మెల్యే అడ్డుకోవడం ఏమిటని నిలదీస్తున్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ, జనసేన నేత లీలా కృష్ణ ల దిష్టి బొమ్మల పై కోడి గుడ్లు, టమాట లు విసిరి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అక్రమంగా ఇక్కడ మట్టి ని తవ్వి తరలించి కోట్లు కూడ బెట్టారని ధ్వజమెత్తారు. ఆయన తన సొంత లేఅవుట్ ల్లో ఎక్కడి ఎర్ర మట్టి కప్పారో అందరికీ తెలుసని పేర్కొన్నారు. అప్పట్లో తమకు పట్టాలు ఇచ్చింది ఎమ్మెల్యే నే నని తమను అటు ఇటు కాకుండా నిరుపయోగంగా ఉండే మెట్ట అంటగట్టారని ధ్వజమెత్తారు.

# ఎస్ బీఐ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు...

**అమలాపురం రూరల్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :**

సామాజిక సేవా కార్యక్రమాల్లో అమలాపురం ఎస్ బీఐ ప్రాంతీయ కార్యాలయం ముందు వరుసలో నిలుస్తోంది. సామాజిక బాధ్యతగా అమలాపురం రూరల్ మండలం అంగన్వాడీ కేంద్రానికి టీవీ, ట్యాబ్ ,వాటర్ ఫిల్టర్ లను బహుకరించి తన వంతు సేవా కార్యక్రమాలను చాటుకుంది. ఎస్ బీఐ జనరల్ మేనేజర్ కె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రం అవసరాలను గుర్తించి టీవీ, ట్యాబ్ ,వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఆ గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ సమక్షంలో వీటిని పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి టీవీ, ట్యాబ్, వాటర్ ఫిల్టర్ లను అందజేసిన ఎస్ బీఐ యాజమాన్యాన్ని గ్రామ సర్పంచ్ అరుణా డేవిడ్ అభినందించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మొదటి స్థానంలో ఉందన్నారు. ఖాతాదారుల అవసరాలకు కనుగుణంగా ఎస్ బీఐ సేవలందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఎస్ గుణేశ్వరరావు సూపర్వైజర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.




# మద్యం విక్రయాలు మా ఇష్టం... ఎన్నైనా ఇచ్చేస్తాం

**రౌతులపూడి, నవంబర్ 7 ( ప్రభాతవార్త ):**

ప్రభుత్వ మద్యం దుకాణంలో విక్రయాలు మామూలుగా జరగటం లేదు. ఒక వ్యక్తికి మూడు సీసాలు కంటే అధికంగా విక్రయించ కూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ సంచిలో నింపుకొని తీసుకునే విధంగా సేల్స్ మెన్ వందల సీసాలిస్తున్న వైనం రౌతులపూడి ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద కనబడింది. ఈ సీసాలను బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు విక్రయించి మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉన్నప్పటికీ సెబ్ అధికారులు తనిఖీలు లేకపోవడంతో యదేచ్ఛగా విక్రయాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణం సిబ్బంది ఎమ్మార్పీ ధర కంటే అదనపు రేటు తీసుకొని ఎన్నైనా సీసాలు తీసుకెళ్లండి అనే రీతిలో విక్రయిస్తున్నారని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు. ఏ వ్యక్తికి బిల్లిస్తున్న దాఖలాలు



కనిపించడం లేదు. పైగా అక్కడ స్టాక్ బోర్డు, ధరల పట్టిక దర్శనమివ్వలేదు. ముగ్గురు సేల్స్ మేన్లు, సూపర్వైజర్ పనిచేయాల్సి ఉండగా ఒక్కరే విధుల్లో ఉన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణంలో జరుగుతున్న మద్యం విక్రయాలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, బెల్ట్ షాపులకు అమ్మకాలు నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

# వైద్యాధికారిణి సుజి సేవలు ప్రశంసనీయం. వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ

**రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాత వార్త**

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి పీహెచ్ సి వై ద్యాధికారిణి డా. సుజి సేవలు ప్రశంసనీయమని వైస్సార్సీపీ మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. జడ్డంగి పిహెచ్ సి లో 3 సం. వైద్యాధికారిణిగా సేవలు అందిస్తూ,కాకినాడ పి. జి చదువు నిమిత్తం వెళ్తున్న, డా . సుజి ని ఆసుపత్రి కమిటీ చైర్మన్ ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సింగిరెడ్డి రామకృష్ణ , వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి వెంకటేష్ రాజు, జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ , మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేష్, సింగిరెడ్డి రవిలు పూలమాలలను వేసి సాలువాలను కప్పి సత్కరించారు. ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో చాలా మందికి డా. సుజి విశిష్ట వైద్యసేవలను అందించారన్నారు. డా. సుజి అత్యవసరవైద్యసేవలు పట్ల వెంటనే స్పందించడం జరిగేదని, మరింత ఉన్నతస్తాయిలో ప్రజలకు సేవలను అందించాలని సర్పంచ్ కే. మురళీ కృష్ణ అన్నారు. ఆసుపత్రి వైద్యాధికారిణి %ణతీ%. యామిని ప్రియ సిబ్బంది, డా. సుజిని సన్మానించారు. జడ్డంగి అడిసినల్ ఎస్. ఐ ఎం. ఎస్. ఎన్ రాజు, కిషోర్, గంగాధర్ లు సన్మానించారు రాజవొమ్మంగి, లాగరాయి వైద్యాధికారులు డా.ఉషశ్రీ, డా . రవీంద్ర, డా. సుస్మ లు కలిసి డా. సుజిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్. ఓ పద్మావతి, ఎంపీహెచ్ ఇ ఓ. లక్ష్మణరావు, హెల్త్ఏడ్యూకెటర్ సుధాకర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, సోమరాజురెడ్డి, హెచ్ వి.లు చిన్నయ్యమ్మ, లక్ష్మమ్మ, రమాబాయి, స్టాఫ్ నర్స్ లు శిరీష, నాగలక్ష్మి, సత్య వేణి, ఫార్మసిస్ట్ లు దుర్గ, అర్జున్ జూనియర్ అసిస్టెంట్ సుకుమార్, మణిదీప్, ఎల్ టి లు సత్యనారాయణ, విశ్వరెడ్డి, నాగేశ్వరరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు కంచెం శామ్యూల్, లక్ష్మయ్య, పద్ధరాజు, ఆరోగ్య మిత్ర రాజుబాబు, ఏ. ఎన్. ఎం లు, ఆశలు,ఫీడర్ స్టాఫ్ పాల్గొన్నారు పాల్గొన్నారు.



# రహదార్లు రైల్వే బ్రిడ్జి లకు సేకరించిన భూముల నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

## -కాకినాడ ఎంపి వంగా గీత

**కాకినాడ నవంబర్ 7 (ప్రభాతవార్త):**

జిల్లాలో జాతీయ రహదార్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాల కొరకు సేకరించిన భూముల రైతులకు త్వరితగతిన సొమ్ము చెల్లించేలా చర్యలు చేపట్టాలని కాకినాడ పార్లమెంటు సభ్యులు వంగా గీత అధికారులను కోరారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా, కాకినాడ ఎంపీ వంగా గీత తో కలిసి జాతీయ రహదారులు, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ లకు అవసరమైన భూసేకరణ, సంబంధిత అంశాలపై రెవెన్యూ, రోడ్లు భవనాలు, జాతీయ రహదార్లు, సర్వే, ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ జిల్లాలో వాకలపూడి నుంచి అచ్చం పేట మీదుగా జాతీయ రహదారి-516, పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ సత్వరం పూర్తిచేసి త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. భూ సేకరణ ప్రక్రియను సాధ్యమైనంత మేరకు రైతులకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని, సేకరించిన భూములకు సకాలంలో సొమ్ము చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులు, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ లకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఇందుకు రెవెన్యూ, సర్వే, ఎన్.హెచ్ అధికారులు ఉమ్మడిగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రధానంగా సామర్లకోట ఎడీబి రోడ్ నుంచి రాజానగరం వరకు నిర్మిస్తున్న రహదారి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వేగంగా ల పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రోడ్డు భవనాల శాఖ ఎస్ఈ హరిప్రసాద్ బాబు, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, ఎన్.హెచ్ పీడీ సురేంద్రనాథ్, ఇరిగేషన్ అధికారులు ఆయా మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

## నాడు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రే..

# నేడు రాష్ట్రాభివృద్ధికి నాంది

### -మరోసారి సి.ఎం.జగన్ కావడం తధ్యం

### -మాజీ మంత్రి తోట నరసింహం

**గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**

గత ఎన్నికలకు ముందు దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తి కావడంతో నాయకులు కార్యకర్తలతో జగ్గంపేటలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రామకుర్తి జగాలు నివాసంలో మాజీ మంత్రి తోట నరసింహం ఆత్మీయంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకుని వాటిని కడతేర్చేందుకే జగన్ పాదయాత్ర నిర్వహించారని అన్నారు.మరో మారు జగన్ సిఎం కావడం తధ్యమని నరసింహం ధీమా వ్యక్తం చేశారు.నాడు ఎన్నికల ముందు నవరత్నాల పథకాలతో ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న జగన్ వాటి అమలు తో పాటు నేడు మరిన్ని వినూత్న పథకాలను ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగేలా అమలు చేయబోతున్నారని నరసింహం తెలిపారు.హామీ ఇవ్వడమే కాదు హామీలు అమలు చేసే సత్తా ఉన్న ఏకైక నాయకుడు జగన్ అన్నారు.ఈ కార్యక్రమంలో తోట రాంజీ ,అత్తులూరి సాయిబాబా, దాసరి చిన్నబాబు,పరిమి వెంకటేశ్వరరావు, తులా రాము ,తోట బాబ్జి ,తోట అయ్యన్న,పల్లికెల గంగరాజు,రావుల గణేష్ రాజా గుర్రం అబ్బు ,, పాఠం శెట్టి సుబ్బన్న,ఓలేటి రాజు ,నక్కిరెడ్డి విష్ణు,వరుపుల సూరిబాబు , తదితరులు పాల్గొన్నారు



## రీజినల్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ గా గుర్తింపు పొందిన ఒడిగోస్

**కాకినాడ రూరల్, నవంబర్ 7(ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లాలో నిరుద్యోగులకు ఉన్నత ప్రమాణాలతో సేవలందిస్తున్న వి జే ఎస్ ఏమ్ ర్ ఒడిగోస్ కు రీజినల్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ గా గుర్తింపు పొందిందని సంస్థ మేనేజింగ్ భాగస్వామి వారా వినోద్ మీడియాకు తెలియజేశారు. స్థానిక రమణయ్యపేటలో 3ఏ. పి. ఎస్. పి వద్ద వి.జె. స్.ఎం.ర్. ఒడిగోస్ కార్యాలయంలో వినోద్ అధ్యక్షతన జరిగిన అభినందన సభ కు సివైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మూర్తి రాజు మాట్లాడుతూ నిరుద్యోగులైన విద్యార్థులకు వి.జె.ఎస్.ఎం.ఆర్ ఒడిగోస్ ఎంతగానో దోహదపడుతుందని, ఈ గుర్తింపుద్వారా నిరుద్యోగంతో బాధపడుతున్న వారికి మరిన్ని మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలియజేసారు. రీజినల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అందించిన సర్టిఫికెట్ ను ఆవిష్కరించి కోర్సెస్ లో ఒడిగోస్ చేస్తున్న కృషిని అభినందిచారు. విద్యార్థులందరూ సమయాన్ని వృధా చెయ్యకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలోమేరీ జ్యోతి, ఉష రాణి, నాని ఒడిగోస్ బ్రాంచ్ మేనేజర్ శిరీష, కుమార్, మౌలిక, వర్ష, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## బాణాసంచా విక్రయాల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు

### - ఆర్డీవో కిషోర్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో నవంబర్ 7 (ప్రభాతవార్త):**

దీపావళి పండుగ నేపథ్యంలో భద్రత అంశంపై రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కార్మిక శాఖల అధికారులతో కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్ తమ కార్యాలయంలో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి బాణాసంచా తయారీదారులు, విక్రయదారులు సురక్షితమైన వాతావరణంలో పండుగ జరుపుకునేందుకు అన్ని ప్రామాణిక భద్రతా చర్యలను పటిష్టంగా పాటించాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా దీపావళి బాణాసంచా తయారీ కేంద్రాల్లో వృద్ధులు, మహిళలు, బాలలతో పనిచేయించ కూడదని శిక్షణ పొందిన కార్మికులను మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశిస్తూ, ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు విధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. బాణాసంచా విక్రయాలను అనుమతించిన ప్రదేశాలలో, నిర్దేశించిన సమయంలో మాత్రమే జరుపు కోవాల్సిన ఉంటుందన్నారు.మండల స్థాయిలో తహసీల్దార్, పోలీస్ అధికారులు విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టాలని, నిబంధనలను అతిక్రమించి బాణాసంచా తయారీ, విక్రయాలకు పాల్పడే చర్యలు చేపట్టాలని ఆర్డీవో కిషోర్ ఆదేశించారు. సమావేశంలో కాకినాడ డి.ఎస్.పి పడాల వెంకట మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తయారీ, విక్రయ కేంద్రాలలో నిర్దేశించిన పరిమాణంలో మాత్రమే బాణాసంచా నిల్వలు ఉండాలని, అక్రమ తయారీకి, నిల్వలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారి సమాచారం ఉంటే వెంటనే పోలీస్ రెవెన్యూ సిబ్బందికి తెలియ పరచాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో అగ్నిమాపక అధికారి డి.వి. సుబ్బారావు, కాకినాడ డివిజన్ తహసీల్దారులు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, బాణాసంచా తయారీదారులు, విక్రేతలు పాల్గొన్నారు.



## జగన్ పాలనలో ఒక్కరు కూడా ఆనందంగా లేరు

### -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు

**ఆలమూరు రూరల్ నవంబర్ 7 (ప్రభాతవార్త):**

రాష్ట్రంలో జగన్ పాలనలో ఒక్కరు కూడా ఆనందంగా లేరని అన్ని ధరలు పెరిగిపోయాయని ప్రజలపై బాదుడే బాదుడని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం బడుగువానిలంకలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, క్లస్టర్ ఇన్చార్జ్, జిల్లా రైతు అధికార ప్రతినిధి ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహా శక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బండారు పాల్గొన్నారు. నాయకులు, మహిళలతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి "భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి జరగబోయే లబ్ధిని వివరించారు. రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలను కోరారు. చంద్రబాబుకు ప్రజల్లో ఎంత ఆదరణ ఉందో ఆయన రాజమండ్రి జైలు నుండి విజయవాడ వెళ్లే సమయంలో ప్రజల నీరాజనాలాలు చూస్తే అర్థమవుతుందని అందుకే వైసిపిలో వెన్నులో వణుకు మొదలైందని అన్నారు. ముందుగా ఆ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారు మాట్లాడుతూ ఆర్టీసీ టిక్కెట్లు రేట్లు, ఇంటి పన్నులు పెరిగాయని జగన్ బటన్ నొక్కాను అంటున్నాడు కానీ మరి తన నొక్కుడు గురించి చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో మందు బాబుల బలహీనతను ఆయుధంగా మార్చుకుని నాణ్యత లేని మద్యం అమ్ముతూ మద్యం ధరలు పెంచాడని, మద్యం షాపుల్లో ఆన్లైన్ చెల్లింపులు లేకపోవటమేంటిని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కరికి అయినా ఉద్యోగం వచ్చిందా ఒక్క డిఎస్సి వచ్చిందా అని ప్రశ్నించారు. అందుకే జాబు రావాలి అంటే బాబు రావాలి అంటున్నరని, రాష్ట్రంలో ప్రజల కష్టాలు అలోచించి సూపర్ సిక్స్ అనే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ప్రకటించిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రోడ్లు బాగున్నాయా తెలుగు దేశం వస్తేనే మళ్లీ రోడ్లు బాగుపడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలియజేసిన పార్టీ అగ్ర నేతలు పాల్గొన్నారు.



## ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ పోటీలు

**యానం నవంబర్ 7, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం స్థానిక వైయస్సార్ ఇండోర్ స్టేడియంలో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీలలో అండర్ 14 విభాగంలో రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రథమ స్థానం సాధించగా, కామిశెట్టి వరప్రసాద్రావు నాయుడు గవర్నమెంట్ హై స్కూల్ ద్వితీయ స్థానం సాధించాయి. అండర్ 17 బాలుర విభాగంలో రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రథమస్థానం సాధించగా డాక్టర్ కె ఆర్ నారాయణ హై స్కూల్ ద్వితీయ సాధించింది. ఈ జోనల్ గేమ్స్ లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నక్కల సుబ్బన్న, ఐ వి కె మోహన్, కొప్పనాతి భాస్కర్, వెనకోటి సన్యాసిరావు, జె చంద్రశేఖర్, చింతం రామకృష్ణ, సెక్రటరీ పాము సత్యనారాయణ పాల్గొన్నారు.



## ఉద్యోగులు అవినీతికి తావులేకుండా అంకితభావంతో పనిచేయాలి

### -పవర్ గ్రిడ్ లో విజిలెన్స్ వారోత్సవాలు ముగింపు

### -పెద్దాపురం డిఎస్పీ లతా కుమారి

**గండేపల్లి నవంబర్ 7 (ప్రభాతవార్త):**

సూరంపాలెం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లో అవినీతిపై అవగాహన వారోత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పెద్దాపురం డి.ఎస్.పి కె. లతా కుమారి పాల్గొని మాట్లాడుతూ పవర్ గ్రిడ్ ఉద్యోగులందరూ అవినీతికి తావు లేకుండా అంకిత భావంతో పనిచేయాలని అన్నారు. ప్రతిఏటా అవినీతి అవగాహన వారోత్సవాలు నిర్వహించి అవగాహన కల్పించడం ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరమన్నారు. సైబర్ నేరాల గురించి ఉద్యోగులందరికీ వివరించారు. తమ పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని ఆమె కోరారు. విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగావ్యాసరచన పోటీలు , డ్రాయింగ్ పోటీలు, స్లోగన్ పోటీలు నిర్వహించారు. డి.జిఎం సత్య వర్ధన్ మాట్లాడుతూ విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని,విద్యార్థులకు, సహకరించిన ప్రగతి, ఆదిత్య కళాశాల యాజమాన్యాలకు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు, ఉద్యోగులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.విజేతలకు బహుమతులు అందజేశారు. డి.ఎస్.పి. లతా కుమారి పవర్ గ్రిడ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏ.హెచ్.వి కుమార్, జె. కోటేశ్వరరావు, ఏ.ఎస్.ఎన్.మూర్తి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.




## భవిష్యత్తు గ్యారంటీ - ఇది బాబు గ్యారెంటీ

### జ్యోతుల నెహ్రూ

**గోకవరం నవంబర్ 7 ప్రభాత వార్త**


"బాబు షూరిటీ భవిష్యత్ కు గ్యారంటీ"కార్యక్రమం, రచ్చబండ సమావేశం గోకవరం స్థానిక అంబేద్కర్ పేటలో జరిగినది. భవిష్యత్ గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాల పెట్టిన ప్రమాణ పత్రాన్ని టెలిగ్రామ్ బాట్ లో అప్లోడ్ చేసి ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం జరుగుతుండగా నెహ్రూ తో వీడియో కాల్ మాట్లాడిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.నియోజవర్గంలో పార్టీ కార్యక్రమాలపై లోకేష్ కు వివరించిన నెహ్రూ. ఈ కార్యక్రమం లో జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ ప్రస్తుత ముఖ్యముంత్రి జగన్ మోహన్ రెడ్డి 32 కేసులలో ముద్దాయిగా ఉండి 16నెలలు జైలులో ఉన్నా ఈ క్రిమినల్ ముఖ్యముంత్రి 3031సార్లు కోర్టు వాయిదాలకు ఎగొట్టి సిగ్గు లేకుండా మాట్లాడుతున్న ఈ జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు మచ్చలేని రాజకీయ నేతగా ఉండడం వోర్వలేక చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి వ్యవస్థలను ప్రభావితం చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని తీవ్రంగా కండిస్తూ ఈ ముఖ్యమంత్రికి ప్రజలు రాబోయే రోజుల్లో జగన్ కి గుణపాఠం చెప్పి చంద్రబాబుని ముఖ్యముంత్రి ని చెయ్యాలని ఈ రచ్చబండ కార్యక్రమం లో కోరారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మద్యం పైనే 25 సంవత్సరాలు 25 వేల కోట్లు అప్పు చేసిన ఘనుడు ఈ జగన్ రెడ్డి అని నెహ్రూ తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ,క్లస్టర్ ఇంచార్జ్ లు కన్నబాబు, అడపా భరత్ బాబు, మాజీ జడ్పీటీసీ పాలూరి బోసుబాబు, ఎస్సి సెల్ రాష్ట్ర సెక్రటరీ గునిపే భరత్,టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్,బత్తుల సత్తిబాబు,బదిరెడ్డి అచ్చన్నదొర, బదిరెడ్డి బాబి, మండిగ గంగాధర్, గండ్రేడ్డి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



## పది ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ నవంబర్ 7 (ప్రభాతవార్త):**



విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలను పెంపొందించే విధంగా గతంలో పదో తరగతి, ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణత కాని విద్యార్థులచే తిరిగి పబ్లిక్ పరీక్షలు రాయించడం లేదా నైపుణ్య శిక్షణ కేంద్రాల్లో చేర్చే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా..పాఠశాల విద్యాశాఖ, నైపుణ్య శిక్షణ, ఇంటర్ మీడియట్ అధికారులతో మిషన్ జీఈఆర్ లో భాగంగా 5 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు మధ్య గల విద్యార్థులనందరిని ఎన్రోల్మెంట్ చేయడం, గతంలో పదో తరగతి, ఇంటర్ తప్పిన విద్యార్థులకు పరీక్షల నిర్వహణ, నైపుణ్య శిక్షణ వంటి ఇతర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో గతంలో పదో తరగతి, ఇంటర్ తప్పిన విద్యార్థులను తిరిగి పబ్లిక్ పరీక్షలు రాయించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లేదా ఓపెన్ స్కూల్, నైపుణ్య శిక్షణ కేంద్రాల్లో ఎన్రోల్మెంట్ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2021-22, 2022-23 విద్యా సంవత్సరాల్లో 5,238 మంది విద్యార్థులు పదో తరగతి తప్పారని వీరిలో ఇప్పటి వరకు 4,489 మంది విద్యార్థులతో తిరిగి పరీక్ష ఫీజులు కట్టించడం జరిగిందన్నారు. పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, ఎంఈవోలు మిగిలిన విద్యార్థులకు అవగాహన కల్పించి ఈ నెల 10వ తేదీ లోపు పరీక్షా ఫీజులు చెల్లించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో ఏడు నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఉన్నాయని, ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఆసక్తికనుగుణంగా శిక్షణ ఇప్పించాలని కలెక్టరు తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ, డీఈవో జీ.నాగమణి, ఇంటర్ మీడియట్ ఆర్ఐవో నరసింహరావు, నైపుణ్య శిక్షణ అధికారి డి.హరిశేషు, డిప్యూటీ డీఈవోలు డి.సుభద్ర, డానియల్ రాజ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ లో బీసీ లకు సముచిత స్థానం

### : మాజీ మంత్రి అనిల్ కుమార్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం

### : ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపితే చంపేస్తారా: మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి దంపతులు



**కాకినాడ రూరల్,నవంబర్ 7(ప్రభాతవార్త):**

రాష్ట్రంలో బీసీలను గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతుల పేర్కొన్నారు. మంగళవారం వలస పాకల తమ స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ వైసిపి పార్టీ కాకినాడ బస్సు యాత్రలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, నిరసన తెలియజేస్తే చంపేస్తాం అనడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. వైసిపి ప్రభుత్వంకేవలం పదవుల పంపకం కోసం కార్పొరేషన్లు పెట్టి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను అనగ తొక్కారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు సామాజిక న్యాయం చేసి వారిని చట్టసభలకు తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఈరోజు వరకు మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కన్నబాబు కానీ మేము కాని ఎప్పుడు అభ్యంతరకరమైన విమర్శలు చేసుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు. టిడిపిలో బీసీ మహిళ కు గుర్తింపునిచ్చి అనంతలక్ష్మికి రెండుసార్లు ఎమ్మెల్యే పదవి, రెండుసార్లు టీటీడీ బోర్డు మెంబర్ , ఒకసారి జడ్పిటిసిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మట్టా ప్రకాష్ గౌడ్, తాతపూడి రామకృష్ణ, కొల్లుబోయిన అచ్యుత్, చల్మాజీ, కాళ్ల శ్రీను, వీరబాబు తదితరులు పాల్గొన్నారు

# పురాతన కట్టడాలు పరిరక్షించుకోవాలి

## రాయలసీమ పోరాటసమితి రాష్ట్రకన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారం మారినప్పుడు ధార్మిక సంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంలో డిప్యూటేషన్‌పై వచ్చే అధికారులు ఏకపక్షనిర్ణయాలు తీసుకునిపురాతన కట్టడాలను తొలగించే సంస్కృతికి స్వస్తిపలకాలని రాయలసీమ పోరాటసమితి రాష్ట్రకన్వీనర్, శ్రీవారిభక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి సూచించారు. తిరుమలలో వందల సంవత్సరాల చరిత్రకలిగిన పురాతన మండపాల సంపదను టిటిడి అధికారులు ఓ ఇంటితో పోల్చడం, శ్రీవారి భక్తులందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. గతంలో ఏడుకొండల వెంకన్న ఆలయంలో ఆనందనిలయం అనంతస్వర్ణమయం పేరుతో బంగారు తాపడం చేయాలంటే ఆ గోడకు ఉన్న పురాతన శాసనాలు కనుమరుగైపోతాయని న్యాయస్థానం ఆదేశాలతో ఆ నిర్ణయం విరమించుకున్నారన్నారు. టిటిడి అధికారులు పురాతనమండపాలకు మరమ్మతులు, జీర్ణోద్ధారణ చేయాలన్నా దేశంలో పురాతన సంపదను కంటికి రెప్పలా రక్షిస్తున్న ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో సంప్రదింపులు జరిపి వారి సూచనలను పరిగణలోనికి తీసుకుని తగిన జాగ్రత్తలతో పనులు చేపట్టాలని నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఏకంగా ఇప్పుడు తిరుమలలో ప్రాచీన మండపం పార్వేటమండపాన్ని తొలగించి నూతనంగా నిర్మించడం ఎంతవరకు మంచిదని ప్రశ్నించారు.



# పుట్టపర్తిలో సీఎం జగన్‌కు జర్నలిస్టుల సన్మానం



**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో జర్నలిస్టులకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని ఇటీవల వైసీపీ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశం ద్వారా నిర్ణయం తీసుకోవడంతో పుట్టపర్తి పర్యటనలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పలువురు సీనియర్ జర్నలిస్టులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌కు జ్ఞాపికను అందజేసి శాలువాతో జర్నలిస్టులు సత్కరించారు. పుట్టర్తిలో సభ ము ఉగిసిన అక్కడి న ఉంచి ఎయిర్‌పోర్టుకు వె ళ్లేందుకు బస్సు వద్దకు సీఎం బయల్దేరుతున్న సమయంలో సీఎంను జర్నలిస్టులు శివారెడ్డి (సాక్షి టివి), రామచంద్రారెడ్డి (సాక్షి టివి), రామచంద్రారెడ్డి (సాక్షి), కొత్తపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి (అనంతభూమి), నివాసులు (ఎన్టీవి), నరేష్ (టివి9), సాయినాథ్‌రెడ్డి (వైఎస్ఆర్ టివి) కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర పాఠశాల విద్యా ప్రభుత్వ సలహాదారుడు సాంబశివారెడ్డి కూడా పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో సిఎం సభ విజయవంతం

## భారీ జన సమీకరణ - వైఎస్సార్సీ శ్రేణులకు ఉత్సాహాన్ని ఇచ్చిన సభ

## - దారిపొడవునా ప్లకార్డులు- టిడిపి, జనసేన, సిపిఐ నేతల హౌస్ అరెస్టులు

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, పియం.కిసాన్ పథకం ద్వారా నిధులను విడుదల చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం పుట్టపర్తి విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలోని వై జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సీఎం సభ గ్రాండ్ సక్సెస్ సభకు భారీ ఎత్తున జనం తరలిరావడం ఒకే అయితే సభలో సీఎం ప్రసంగానికి జనం నుంచి మంచి స్పందన రావడం చెప్పుకోదగ్గ అంశం. చంద్రబాబు నేతృత్వంలో టిడిపి ప్రభుత్వానికి వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వ పాలన గురించి, తేడాల గురించి చెప్పినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఎం ప్రసంగంలో పలు సార్లు ఈ లలు, కేకలు వేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం లాంటివి చేశారు. సభకు జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో సభ జనంతో కిక్కిరిసిపోయింది. విమానాశ్రయం నుంచి ప్రత్యేక బస్సులో సభ వద్దకు వచ్చే సమయంలోను, సభ నుంచి ఎయిర్ పోర్టుకు వెళ్లే సమయంలోను దారి పొడవునా ఇరువైపులా జనం నిలుచుకొని జై జగన్ జైజై జగన్ అని ప్లకార్డులు ప్రదర్శిస్తూ చిరునవ్వుతో చేతులు ఊపుతూ జగన్ చూపినప్పుడు ప్రజల ఆనందం వ్యక్తం చేయడం గమనించదగ్గ విషయం. సీఎం ప్రసంగంలో బిజెపి గురించి ఒక మాట అనలేదు. మంగళవారం రోజు అనంతపురం జిల్లా పర్యటనలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రసంగంలో వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. అయినా సభలో సీఎం ఎ క్కడ కేంద్ర ప్రభుత్వంపైన, బిజెపిపైన విమర్శలు చేయలేదు. అదే సమయంలో సీఎం సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు టిడిపి, జనసేన, సిపిఐ నాయకులను శ్రీ సత్యసాయి జిల్లాలో ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేయడం, నిరసన చేసేందుకు వస్తుంటే అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం లాంటి చర్యలు తీసుకున్నారు. టిడిపి నేతలు పల్లె రఘునాథరెడ్డి, గుండుమల తిప్పేస్వామి, కాలవ శ్రీనివాసులు, హనుమంతరాయ చౌదరి తదితర నేతలు, సిపిఐ నేతలు జగదీష్, జాఫర్, మల్లికార్జున లాంటి నాయకులను పోలీస్‌లు ముందస్తుగా అరెస్టు చేయడంపై టిడిపి సిపిఐ నాయకులు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఇదిలా ఉండగా పుట్టపర్తి నియోజకవర్గంతోపాటు కదిరి, పెనుకొండ, దర్మవరం, హిందూపురం, మడకశిర ప్రాంతం నుంచి కూడా వైసీపీ శ్రేణులు, పెద్ద ఎత్తున తరలించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, తదితర ఎమ్మెల్యేలు సభ విజయవంతానికి ప్రత్యేక క ృషి చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పలు సార్లు పుట్టపర్తి ప్రాంతంలో పర్యటించి సీఎం సభ విజయవంతానికి సన్నాహాలు చేశారు. సభ సక్సెస్ పట్ల వైసీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. వైసీపీ నాయకులకు ఉత్సాహాన్ని ఇచ్చింది. సభకు తరలివచ్చిన ప్రజాప్రతినిధులు పుట్టపర్తి శాసనసభులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం, రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎంపి తలారి రంగయ్య, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ సిహెచ్ చేతన్, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి, కదిరి డా.ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహ్మద్, అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, పుడా చైర్మన్ లక్ష్మి నరసమ్మ, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్.జె.రత్నాకర్, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కోసం బస్సు ఆపిన సిఎం జగన్

**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** పుట్టపర్తిలో మంగళవారం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. సభ ముగిసిన తర్వాత సభా వేదిక కింది భాగంలో కొద్దిసేపు ఇతరులతో సీఎం ముచ్చటించాడు అప్పటికే సభ వేదిక వద్ద నుంచి పుట్టపర్తి ఎయిర్‌పోర్టుకు వెళ్లే బస్సులోకి కొందరు ప్రజాప్రతినిధులు ఎక్కి కూర్చున్నారు. సీఎం బస్సుబస్సు లేక కూర్చుని కొద్ది దూరం ముందుకెళ్లే సమయంలో బయట ప్రజలకు అభివాదం చేయసాగారు. ఆ సమయంలో దూరంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సీఎం కనిపించారు. వెంటనే సీఎం బస్సును ఆపమని డ్రైవర్‌కి చెప్తూ మరోవైపు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్‌ని పిలువండి అంటూ బస్సులో నుంచి సీఎం చేతులూపుతూ సైగ చేశారు. జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు బస్సులోకి ఎక్కే వరకు ఆగి బస్సులో తన పక్క నిలబడి తర్వాతే బస్సు ముందు కదలడం చర్చనీయాంశమైంది.

## 'తప్పుడు ప్రచారాలు చేస్తున్న వైఎసార్సీ' టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** మెరుగైన సమాజం కోసం కాదు.. మెరుగైన సంప దకోసమే ఓ టివి ఛానల్ జగన్‌రెడ్డికి బానిసత్వం చేస్తోందని, ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రైవేటు ఛానల్ అంటూ ఆ సంస్థముసుగులో రజనీకాంత్, లోకేష్‌లను వారి కుటుంబాన్ని, బంధనాలు చేస్తుంటే రాజేష్, ఆ తప్పుడు ప్రాచారాన్ని వాస్తవాలతో ఖండించాలని అతనిపై తప్పుడు కేసులు పెట్టారన్నారు. జగన్‌రెడ్డి లాంటి విషసర్పాలతో పోరాడుతున్న మహానేత విషసర్పాలతో పోరాడుతున్న టిడిపి విమర్శించింది.

# మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం

## - డీప్ ఫేక్ దుష్పరిణామాలపై దృష్టిసారించాలి

## - కేంద్ర మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు ఎంపి రామ్మోహన్‌నాయుడు లేఖ

**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికతతో వస్తున్న నూతన ఆవిష్కరణలు ఆహ్వానించాల్సి ఉందని అయితే అది సవ్యమైన రీతిలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఎంపీ రామ్మోహన్‌నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు.. నూతన సాంకేతికత ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ , డీప్ ఫేక్ టెక్నాలజీపై ఆయన తాజాగా స్పందిస్తూ కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్‌కు మంగళవారం లేఖ రాశారు.. విశేషం ఏంటంటే ఈలేఖలో సినీ హీరోయిన్ రష్మిక మందన్న ఉదంతాన్ని ప్రస్తావించారు. డీప్‌ఫేక్ టెక్నాలజీతో మానవ ప్రమేయం లేకుండానే అసాంఘిక కార్యకలాపాలకు తెరదీయవచ్చని పేర్కొన్నారు. సినీనటి ఘటనే దేశంలో సామాన్య యువతికి ఎదురైతే, ఆమె భవిష్యత్, కుటుంబ పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. విపరీత సౌలభ్యం అనేది అటు మన ఇంటి ఆడబిడ్డల ఆత్మగౌరవంతోపాటు దేశభద్రతకు కూడ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పెరుగుతున్న సాంకేతిక అనేది ఉత్పాదనలో అదనపు బలంగా ఉండాలి



మినహా, మానవ సంబంధాలకు ప్రమాదం కల్గించే విధంగా ఉండకూడదన్నారు. దీన్ని దృష్టిలోపెట్టుకుని , దేశంలో డీప్ ఫేక్ సాంకేతికత ఇష్టానుసారంగా వినియోగం, నియంత్రణపై నిపుణులైన వారితో పున:పరిశీలన చేయాలని రామ్మోహన్‌నాయుడు కోరారు.

# విద్యుత్తు షాక్‌తో ఇద్దరు రైతుల మృతి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం పాములంకలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్తు షాక్‌తో ఇద్దరు రైతులు దుర్మరణం పాలయ్యారు. పాములంకలో విజయంబ, చిరంజీవి అనే రైతులు పసుపు తోటకు పనికి వెళ్ళారు. వారు తోటలో పనిచేసుకుంటూ పసుపు తోటకు రక్షణకు వెసిన ఇనుప కంచెకు తగిలారు. దాంతో విద్యుత్తు ఘాతానికి గురయ్యారు. ఈ కంచెకు విద్యుత్తు తీగ జారిపడిన సందర్భంలో గమనించకుండా రైతులు వాటిపై పడటంతో ఈ ప్రమాదం జరిగిందంటున్నారు. రైతుల మృతితో వారి కుటుంబాల్లో విషాదం నెలకుంది.

మృతి చెందిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10లక్షల నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవాలని సహా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎపిపై బిజెపి శీతకన్ను అన్నది అవాస్తవం

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



**అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం సీతకన్ను వేస్తోందని విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి మంగళవారం తొలుత సెంట్రల్ యూనివర్సిటీని పరిశీలించారు. అనంతరం నగరంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసమే నిధులు విడుదల చేస్తున్నా, రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించడం లేదని విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయన్నారు. అయితే ఆ ఆరోపణలు వాస్తవం కాదని వెల్లడించేందుకై జిల్లాలో కేంద్రం నిధులతో చేపడుతున్న పనులను పరిశీలించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే కేంద్రం నిధులతో అనంతపురం నగరంలో జరుగుతున్న సెంట్రల్ యూనివర్సిటీని పరిశీలించడం జరిగిందన్నారు. 491 ఎకరాల్లో సెంట్రల్ యూనివర్సిటీ, రూ.711 కోట్ల వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో తొలిదశలో రూ.299 కోట్లతో రెండు తరగతి గదుల భవనాలు, రెండు బాలుర హాస్టల్ భవనాలు, ఒక బాలికల హాస్టల్ భవనాలు అన్ని విధాలా మౌలిక వసతులతో నిర్మి ంచడం జరుగుతోందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం భూమిని మాత్రమే ఇస్తోందని నిర్మాణం, సిబ్బంది జీతభత్యాలు వంటివన్నీ కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. రాష్ట్రంపై బిజెపి సీతకన్ను వేస్తోందని విపక్షాలు చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. జిల్లా అంతటా కరువు విళయతాండవం చేస్తున్నా కొన్ని మ ండలాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో జిల్లాలో హంద్రీనీవా ద్వారా 3.45 లక్షల ఎకరాకు సాగు నీరు ఇవ్వడంతోపాటు తాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నేడు ఆ నీరు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం, పుంగనూరుకు తరలించే ప్రయత్నం చేస్తున్నారని, వీటిపై జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి సమాధానం చ ప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతు భరోసా రూ.12500 అందిస్తామని చెప్పిన వైఎస్ జగన్ నేడు కేంద్రం అందించే రూ.6వేలతో కలిపి అందిస్తూ రైతులను మోసం చే స్తున్నారనా న్నరు. జిల్లాకొక శీతల గిడ్డంగి కట్టిస్తానన్న హామీ ఏమైందని, రూ.4వేల కోట్లతో ఏర్పాటు చేస్తానన్న, ధరల స్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కరువు, అవినీతిపై ప్రజల దృష్టి మ ళ్లించేందుకే తనపై వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, అలాంటి వాటికి తాను సమాధానంచెప్పాల్సిన అవసరం ఏముందని ఆమె ప్రశ్నించారు. బిజెపిని జిల్లాలో పటిష్ట పర్చడంతోపాటు ప్రజా సమస్యలపై పోరాడాలని ఆమె పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా బిజెపి అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, ప్రదాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, బిజెపి నేతలు కిరణ్‌గౌడ్, లలిత్ తోపాటు కొనకొండ్ల రాజేష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం పురోగతే లక్ష్యంగా

## జగనన్న సంక్షేమ పథకాలు: ఎంపి వంగా గీత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ , నవంబర్ 7, ప్రభాతవార్త :** రైతు అభ్యుదయం వ్యవసాయ రంగం పురోగతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేసో ందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమం క్రింద 2023-24 సంవత్సరానికి రెండవ విడత సహాయం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మంగళవారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు లంక ప్రసాద్, జిల్లా అధికారులు, రైతు లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ విధాన గౌతమి హాలులో తిలకించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించి, రైతుల ఖాతాల్లోకి నేరుగా సహాయాల జమకు బటన్ నొక్కిన అనంతరం జిల్లాలోని 1,80,434 మంది రైతులకు 2023-24 సంవత్సరపు రెండవ విడత సహాయంగా ఒక్కొక్కరికి రూ.4వేల రూపాయలు చొప్పున 74కోట్ల 71 లక్షల సహాయం మొత్తం పంపిణీ చెక్కును ఎంపి, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా వంగా గీత మాట్లాడుతూ ఏ రైతూ సాగు చేపట్టేందుకు అప్పు చేయవల్సిన పరిస్థితి రానీయకూడదనే ఆశయంలో రాష్ట్రంలోని ప్రతీ రైతు కుటుంబానికి ఏటా రూ.13,500 సాగు ఖరు ్చల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2019 అక్టోబర్ 15న వైఎస్ఆర్ రైతు భరోసా -పిఎం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా ఈ రైతు భరోసా సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. తొలివిడతగా మే నెలలో రూ.7500 రూపాయలు, రెండవ విడతగా అక్టోబర్ నెలలో 4000 రూపాయలు, మూడవ విడతగా జనవరి నెలలో 2000 రూపాయలు, చొప్పున ఆర్థిక సహాయాన్ని ఈ పథకం ద్వారా ఏటా 3 విడతల్లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికి రెండవ విడత వైఎస్ఆర్ రైతు భరోసా సహాయం క్రింద జిల్లాలో 1,80,434 మంది రైతులకు 74 కోట్ల 71 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం అంశాలతో పాటు రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తో ందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంటలు నష్టపోయినపుడు ప్రభుత్వం అదే సీజన్‌లో పరిహారం అందించి ఆదుకోవడం హర్షనీయమన్నారు. విత్తనాల నుండి విక్రయాల వరకూ రైతన్నలకు చేదోడుగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసు ్తన్న పలు కార ్యక్రమాలు దేశంలో ఆదర్శంగా నిలుసు ్తన్నాయని ఎంపి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఈ విడత సహాయంతో కలిపి కాకినాడ జిల్లాలో 2019-20 నుండి 2023-24 వరకూ గడిచిన 5 సంవత్సరాలుగా వైఎస్ఆర్ రైతు భరోసా పథకం క్రింద మొత్తం రూ. 1,085 కోట్ల 50లక్షల మొత్తాన్ని రైతేలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిసు ్తన్న ప్రోత్సాహాలు, సహాయాలను సద్వినియోగం చేసుకుని మంచి ఉత్పాదనలు సాధించాలని జిల్లా రైతులను కోరారు. జిల్లాలో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు చపడుతున్నామని, పటిష్ట నీటి సరఫరా కార్యాచరణతో రబీలో పూర్తి ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రతిపాదిసు ్తన్నామని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు లంక ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లుగా క్రమం తప్పకుండా వైఎస్ఆర్ రైతు భరోసా సహాయాన్ని రైతులకు అందిసు ్తన్నారని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు బాంధవుడిగా నిలుసు ్తన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి ఎన్.విజయకుమార్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, వ్యవసాయ సలహా మండళ్ల సభ్యులు, లబ్ధిదారు రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పారశాల సమస్యలపై ప్రభుత్వం సానుకూల స్పందన

## - ఎమ్మెల్సీ కల్పలత, అపుస్మా సెక్రటరీ తులసి విష్ణు

**ఉమ ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ , నవంబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల సమస్యలపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి కోరిక మేరకు ఎమ్మెల్సీ కల్పలత, అపుస్మా నాయకులు విజయవాడలోని సర్వశిక్షా కార్యాలయం విద్యాశాఖ కమీషనర్ సురేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించామని దీనిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రధానగా గతంలో 3 సంవత్సరాలకు ఇచ్చిన రికగ్నిషన్‌ని 8 సంవత్సరాలకు పొడించాలని కోరామన్నారు. కమీషనర్ స్పందిస్తూ గవర్నమెంట్‌కి పంపించామని రాగానే వెంటనే ఆర్డ ర్‌ని ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. పెండింగ్‌లో ఉన్న పాత ఫైల్స్ (రెన్యువల్స్) ఆఫ్ లైన్‌లో చేసే విధంగా కోరామన్నారు. 2024-25 కొత్త ఫైల్స్ ఆన్‌లైన్‌లో సబ్మిషన్‌కు సంబంధించిన ఫీజు తేదీలను, సబ్మిషన్లను పొడిగించమని కోరామని తెలిపారు. 2024-25 కొత్త ఫైల్స్ ఆన్‌లైన్‌లో సబ్మిషన్‌కు



సంబంధించిన ఫీజు తేదీలను సబి ్మషన్లను 31-12-23 వరకు పొడిస్తామని చెప్పారని తెలిపారు. పదవతరగతి పరీక్ష ఫీజు గడువు తేదీలను నవంబర్ 20 వరకు పొడిగించాలని కోరామన్నారు. అన్ని అంశాలకు కమీషనర్ సానుకూలంగా స్పందించి అమలు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. వారి వెంట అపుస్మా జనరల్ సెక్రటరీ తులసి విష్ణు ప్రసాద్, అపుస్మా జాయింట్ ట్రెజరర్ కాటూరి వెంకటేశ్వరరావు, కోఆర్డినేటర్ వంశీ పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధంగా జగన్ పాలన : మంత్రిధర్మాన

**ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా) నవంబర్ 7 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి రాజ్యాంగ బద్దంగా పరిపాలన అందిస్తున్నారని మంత్రి దర్మాన ప్రసాదరావు అన్నారు. కాబట్టే ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించలేని స్థితిలో ఉన్నాయని ఆక్షేపించారు. మంగళవారం ఆముదాలవలసలో వైఎస్సా ర్‌సిపి సామాజిక సాధికార యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి దర్మాన మాట్లాడుతూ విశాఖ రాజధాని పట్ల స్థానికులకు ఆసక్తి లేదని టీడీపీ నేతలు అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. స్థానిక ప్రయోజనాలు టీడీపీకి అవసరం లేదని అందుకే వాళ్లు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని దుయ్యబట్టారు. వలస వచ్చిన టీడీపీ నేతలు మాత్రమే విశాఖ రాజధానిని వ్యతిరేకిస్తున్నారని వ్యాఖ్యానించారు. విశాఖలో రాజధాని వస్తే ప్రజల ఆదాయం పెరగడంతో పాటు వేలాది మందికి ఉపాధి కూడా లబిస్తుందన్నారు.

తెలంగాణలో తప్పుడు పని చేసి అర్థాంతరంగా రాజధాని పేరుతో అమరావతి వచ్చి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేయడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. అమరావతి ధనవంతుల రాజధాని మాత్రమేనని ప్రజలది కాదని మంత్రి ధర్మాన వ్యాఖ్యానించారు. అమరావతి రాజధాని చేస్తే భవిష్యత్‌లో ప్రాంతీయ విబేధాలు తలెత్తి తెలంగాణ తరహాలో తిరగబడే ఉద్యమాలు వస్తాయని హెచ్చరించారు. విశాఖను పరిపాలనా రాజధాని చేయాలని జగన్ నిర్ణయం సరైనదేనన్నారు.

మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలు చంద్రబాబు ఏనాడైనా మేలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు అవుతోంది అనడానికి ఒక మత్స్యకారుడు పార్లమెంటులో అడుగుపెట్టడమే నిదర్శనమన్నారు. చంద్రబాబుకు బానిసత్వం చేసేవారే టీడీపీలో మిగిలారని అపహాస్యం చేశారు.

# ఈటల అమరవీరుల బాణం

- ఫాంహౌస్ కోసమే కాళేశ్వరం కట్టారు
- దళితులను మోసం చేసిన వ్యక్తి కెసిఆర్
- రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



గజ్వేల్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**గజ్వేల్, నవంబరు 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తన ఫాంహౌజ్ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం గజ్వేల్‌లో ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలుచేసిన సందర్భంగా కిషన్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్ళు ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్‌కే వస్తున్నాయన్నారు. దళితున్ని సిఎం చేస్తానని దళితులకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కెసిఆర్ కాదా అని విమర్శించారు. పక్కనే భద్రాచలం రాములోరి కల్యాణానికి కెసిఆర్ వెళ్లరు కానీ మజ్లిస్ నేతలు దావత్‌లకు పిలిస్తే మాత్రం వెళ్తారని ఎద్దేవ చేశారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల జనాలు అమరవీరులు వదిలిన బాణం ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలను కలువడు, ఈటల రాజేందర్ గజ్వేల్‌కు రాగానే కెసిఆర్ కామారెడ్డికి పారిపోయాడన్నారు.

ఎన్నో త్యాగాలు, ఆత్మ బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను ఈరోజు ఓ కుటుంబం పాలైందని, కెసిఆర్ కుటుంబం వేల కోట్ల ప్రజల డబ్బును దోచుకొని మళ్ళీ ఏలాలనుకుంటుందని, భూములు, బిల్డింగ్‌లు కొనాలనుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవినీతిమయం అయ్యిందని, కల్వకుంట్ల కుటుంబం పాలైందని, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కట్టకట్టుకొని బిఆర్ఎస్‌లోకి పోయారని గుర్తుచేశారు. బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీయే అని, బిఆర్ఎస్‌తో బిజెపికి ఇప్పటి వరకు పొత్తు పెట్టుకోలేదు, భవిష్యత్తులో పెట్టుకోబోద న్నారు.

కాంగ్రెస్ పార్టీ అనేక ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడమే కాదు ఢిల్లీలో బిఆర్ఎస్ వాళ్ళకు మంత్రి పదవులు, రాష్ట్రంలో మంత్రి పదవులు ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల రాజేందర్, బిజెపి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు కప్పర ప్రసాద్‌రావు, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జశ్వంత్‌రెడ్డి, ఎల్లు రాంరెడ్డి, శశిధర్‌రెడ్డి, నందన్‌గౌడ్, బండారు మహేష్, మనోహార్ యాదవ్, నాగుముదిరాజ్, గుంటుకు శ్రీను, గాడిపల్లి అనూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం

- సాగునీరు లేక ఎండిపోతున్న పత్తి, మిరప, వరి పంటలు
- రైతుల ఉసురు ఈప్రభుత్వానికి తగులుతుంది : మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులను ఆదుకోవటంలో ఘోరంగా విఫలమైందని, సాగునీరు అందకపోవటంవలన పత్తి, మిరప, వరి పంటలు ఎండిపోయి పెట్టుబడులు నష్టపోయిన రైతులు కన్నీరు పెడుతుంటే ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా, కరువు మండలంగా కూడా ప్రకటించకుండా రైతులపట్ల దారుణంగా వ్యవహారిస్తోందని తెలుగుదేశం పార్టీ నేతలు ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జె అన్నవరం, రెడ్డినాయకతండ గ్రామాల్లో మంగళవారం పర్యటించిన మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సాగునీరు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి సాగుచేస్తున్న రైతుల ఆవేదనను ఆలకించారు. అనంతరం రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ విత్తనం దగ్గరి నుండి ఎరువులు, పురుగుమందులు, నాట్లు, కలుపుతీత పనులకు వరికి రూ.40 వేలు, పత్తికి రూ.50 వేలు, మిరి్చకి లక్ష రూపాయల వంతున పెట్టుబడులు పెట్టిన రైతులు సాగునీరు అందక కన్నీటి పర్యంతం అవుతుంటే ప్రకృతి వైపరిత్యాలకు నిధిని ఏర్పాటుచేస్తామని, పంటల బీమా పథకాన్ని కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లుచెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి రైతులను నట్టేట ముంచుతున్న వైనం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోందన్నారు. రెడ్డినాయకతండలో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన స్కీమ్‌ను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం వలన దాదాపు 200ల ఎకరాల్లో వరి, 150 ఎకరాల్లో పత్తిఎండిపోతుంటే రైతుల గోడును ఆలకించే నాధులు లేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోటార్లుపెట్టి సాగునీరు పంట పొలాలకు ఇవ్వాలన్నా సరిపడే కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం కొట్టుమిట్లాడుతుందని దుయ్యబట్టారు. మొన్న క్యాబినెట్‌లో కనీసం రైతుల గురించి ఆలోచించని జగన్ ప్రభుత్వం రైతులను మాయమాటలతో మోసగిస్తోందని ఆరోపించారు. తన తాబేదార్లకు లంచం చేకూర్చటంలో ఉన్న ఉత్సాహంలో పది శాతమైనా రైతులపట్ల జగన్ చూపిఉంటే ఈపరిస్థితి వచ్చేది కాదన్నారు. చంద్రబాబు హయాంలో ముక్త్యాల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపనచేసి రైతులకు సాగునీరు అందించాలని కృషిచేస్తే, ఈప్రభుత్వం స్కీమ్‌ను కావాలని స్థలం మార్పుచేసి వేదాద్రిలో తిరిగి శంకుస్థాపన చేసి పట్టించుకోకపోవటంతో కంచెల-వేదాద్రి స్కీమ్ నిలిచిపోయిందని విమర్శించారు. జగ్గయ్యపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను పూర్తిగా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

జగ్గయ్యపేట పట్టణంలో కంప్యూటర్ రంగంలో ప్రతి ఒక్క మనిషికి కనీస కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాల్సిన అవసరాన్ని గుర్తించి యువతీ, యువకులు మూడు నెలల ఉచిత శిక్షణను ట్యాలీ కోర్సుతో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ మంగళవారం తెలిపారు. ఈకోర్సులో శిక్షణ పొందటం ద్వారా ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాలు పెరుగుతాయని ఆసక్తికలిగిన వారు స్థానిక తమ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. బికాం డిగ్రీని 2021, 2022, 2023 సంవత్సరాల్లో చదివిన యువత సెల్ : 9912288628 నెంబర్‌ను సంప్రదించాలి.

## ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రజల పక్షాల పోరాడుతూనే ఉంటానని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ కారణం తెలంగాణ ప్రజలను కెసిఆర్ వాగ్దానాలు ఇచ్చి మోసం చేస్తున్నాడన్నారు. కెసిఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా ఎన్నో నిరాహార దీక్షలు, ధర్నాలు చేశామన్నారు. 3800 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశామన్నారు. ఇవన్ని కెసిఆర్ నియంత పాలనను అంతం చేయడానికే అన్నారు. ఇప్పుడు కెసిఆర్‌ను గద్దె దించే అవకాశం వచ్చిందన్నారు. అది మనకు కాకుండా మరో పార్టీకి అవకాశం వచ్చిందన్నారు. అలాంటప్పుడు మనం ఆ పార్టీని బలోపేతం చేద్దామా అంటూ ప్రశ్నించారు. లేకపోతే మన పోటీకి దిగి ఓట్లు చీల్చి మళ్లీ కేసిఆర్‌ను గద్దెనెక్కి ద్దామా అన్నారు. మనకు స్వార్థ రాజకీయాలే ముఖ్యమా? అంటూ ప్రశ్నించారు.

**వైఎస్సార్‌టిపికి నేతల మూకుమ్మడి రాజీనామాలు**

వైఎస్సార్‌టిపికి ఆ పార్టీ నేతలు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన షర్మిల వెంటనే తెలంగాణను విడిచిపెట్టి వెళ్ళిపోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్సార్‌టిపి రాష్ట్ర అధికార ప్రతినిధులు గట్టు రాంచందర్‌రావు, బోయిన్‌పల్లి సత్యవతి, నింబూరి గౌతమ్‌ప్రపసాద్‌తోపాటు వివిధ జిల్లాల కోఆర్డినేటర్లు, రాష్ట్ర నాయకులు పాల్గొని రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్‌షర్మిల ఒంటెద్దు పోకడలతో పార్టీ శ్రేణుల మనోభావాలు పరిగణనలోకి తీసుకోకుండా తన నిర్ణయం ప్రకటిం చారన్నారు. అందరీని ఎమ్మెల్యేలుగా నిలబెడతానని తమతో ఖర్చుపెట్టించి చివరకు తమను రోడ్డుపై నిలబెట్టిందని మండిపడ్డారు. షర్మిల తీరును నిరసిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధులతోపాటు 100మంది 90మంది జిల్లాల కోఆర్డినేటర్లు రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

# తెలంగాణలో పెరిగిన కౌలు ధరలు

## ఎకరానికి రూ.4 వేలు పెంపు

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో కౌలు ధరలు పెరిగాయి. నీటి లభ్యత, భూసారం, సీజన్‌ను బట్టి ఏటా కౌలు ధరలు మారుతున్నాయి. పత్తి ఏడాదికి ఒకే పంటకు ఒకటే కౌలు ధర ఉంటోంది. వరి, ఇతర పంటలు వానాకాలం, యాసంగి సీజన్లకు వేర్వేరుగా ఒప్పందాలు జరుగుతున్నాయి. ఐదేళ్లుగా ఏటా ఎకరానికి 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయల వరకూ కౌలు పెరుగుతుండడంతో కౌలు రైతులకు ఆర్థిక భారం పెరుగుతోంది. రాష్ట్రం లోని సిరిసిల్లా తదితర జిల్లాల్లో నీటి వసతి ఎక్కువగా ఉన్న భూములకు ఎకరానికి 14 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వరకూ కౌలు రేట్లు పెరిగాయి. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో 8 వేల రూపాయల నుండి 10 వేల రూపాయలు వరకూ కౌలు ధరలు పెరిగాయి. మరోపక్క కౌలు రైతులను తెలంగాణ ప్రభుత్వం గుర్తించకపోవడంతో వారు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ పథాన్ని కూడా పొంద లేకపోతున్నామని వాపోతున్నారు. ప్రధానంగా రైతు బంధు, రైతు బీమా వంటివన్నీ భూ యజమానులకే దక్కుతున్నాయి. భూములు కౌలు రైతుల పేర్లు మీద ఉండకపోవడం, కౌలు ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించక పోవడంతో బ్యాంకులు కూడా పంట రుణాలు ఇవ్వడం లేదు. దీంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు అధిక వడ్డీలకు ప్రైవేటుగా అప్పులు తీసుకుంటుండటంతో ఆర్థికంగా నష్టాల పాలవుతున్నారు. దీనికి తగినట్లుగా తాజాగా భూముల కౌలు రేట్లు పెరగడంతో వారి పరిస్థితి దయనీయంగా తయారైంది.

### పౌర సరఫరాల శాఖ, ఎఫ్‌సిఐ అధికారులతో

# రైస్ మిల్లర్లు కుమ్మక్కు

**రూ. వేల కోట్ల బియ్యం విదేశాలకు తరలింపు**

**ఎఫ్‌సిఐ సభ్యులు ఆరోపణ**



**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, ఎఫ్‌సిఐ అధికారులతో కుమ్మక్కైయిన మిల్లర్లు వేల కోట్ల రూపాయలు విలువగల బియ్యాన్ని తమిళనాడు కేంద్రంగా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు తరలిస్తు న్నారని ఎఫ్‌సిఐ కన్సల్టేటివ్ కమిటి (తెలంగాణ) సభ్యులు సత్య మూర్తి, బూర సురేందర్‌గౌడ్, మహ్మద్ రిజ్వాన్, గౌతమ్ ఆరోపించారు. సంవత్సరాల తరబడి వేల కోట్ల రూపాయలు కుంభకోణం జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అప్పుల పాలై ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సివల్ సప్లైయి, ఎఫ్‌సిఐ అధికారులు రైస్ మిల్లర్లతో కుమ్మక్కైయి ప్రభుత్వ గుడౌన్లలో స్థలం లేదనే వంకతో 80 వేల మెట్రిక్ టన్నుల బియాన్ని తమిళనాడులోని నాగపట్నం కేంద్రంగా చేసుకుని విదేశాలకు తరలిస్తూ వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అందిరికి వాటాలు వెళుతున్నాయని, ఎన్నికలను పురస్కరించుకుని నిధులు కూడా సమకూర్చుతున్నారని వారు దుయ్యబట్టారు. ఇదే సాకుతో మిల్లర్లు బ్లాక్ మార్కెట్‌లో బియ్యాన్ని విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారని వారన్నారు. ఈ భారీ కుంభకోణంపై ఈ మేరకు రాష్ట్ర హైకోర్టులో ఫిటిషన్ వేయడం జరిగిందని, తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. ఒక దశలో వారు సిఎం కెసిఆర్‌ను పక్కదారి పట్టించామని ప్రకటించారని బహిరంగంగానే ప్రకటించారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## సిద్దిపేట జిల్లాలో జోరుగా నామినేషన్లు దాఖలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతోపాటు స్వతంత్ర అభ్యర్థులుగా పలువురు నామినేషన్లు దాఖాలు చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో ధర్మాజిపేట ప్రతాప్‌రెడ్డి, పిల్లి సాయికుమార్, రామకృష్ణ, జక్కుల సత్యనారాయణ, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూజల హారికృష్ణ నామినేషన్ దాఖాలు చేశారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి సలకం మల్లయ్య బహుజన సమాజ్ పార్టీ, అది వేణుగోపాల్ యుగ తులసి పార్టీ, రఘునందన్ రావు బిజెపి, దూపాల నరేష్ ప్రజాయక్త పార్టీల నుంచి నామినేషన్లు దాఖాలు చేశారు. గజ్వేల్ నుంచి ఈటల రాజేందర్ బిజెపి, ఈటల జమున బిజెపి నుంచి నామినేషన్లు దాఖాలు చేశారు.

# అసమర్థ పాలకుల వల్లే పూర్తికాని ప్రాజెక్టులు

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అసమర్థ పాలకుల వల్లనే హుస్నాబాద్ ప్రాంతంలోని గౌరవెల్లి,గండిపల్లి ప్రాజెక్టులు పూర్తి కాలేదని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు.మంగళవారం రోజున పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రి కెసిఆర్ కుర్చీవేసుకుని మరీ కట్టిస్తానని గొప్పలు చెప్పుకున్నారే తప్ప పని చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

ప్రాజెక్టు పూర్తి చేయడం పక్కన పెడితే ప్రాజెక్టు కోసం సేకరించిన భూ నిర్వాసితులకు న్యాయం చేయకపోగా వారిపై అక్రమ కేసులు పెట్టి జైల్లో వేశారన్నారు.రానున్న ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దించుతామన్నారు. కాంగ్రెస్, సిపిఐ ఎన్నికలల్లో కలిసి పని చేస్తున్నాయని స్పష్టం చేశారు. సిపిఐకి ఒక్క శాసనసభ సీటుతోపాటు రెండు ఎమ్మెల్సీలు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఒప్పుకుందన్నారు. ఈ సమా వేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శంకర్, వివిధ జిల్లాల అధ్యక్షులు మంద పవన్ ,మద్రి వెంకటస్వామి, బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, శ్రీనివాస్,నాయకులు వెంకటరెడ్డి, అశోక్, జాగీర్ సత్యనారాయణ,వేల్పుల శ్రీనివాస్, కొమురయ్య, జేరిపోతుల జనార్దన్, సుదర్శన చారి, గూడ పద్మ, రజిని, రమాదేవితో పాటు తదితరులు పాల్గొన్నారు.



కూనంనేని సాంబశివరావుకు బి-ఫామ్ అందజేస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ

## కూనంనేనికి బి-ఫామ్ అందించిన నారాయణ

నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో నామినేషన్

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం నుంచి సీపీఐ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి సీపీఐ తరపున పోటీ చేస్తున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, అజీజ్ పాష సంయుక్తంగా బీ ఫామ్‌ను మంగళవారం అందజేశారు. బీ ఫామ్‌ను అందుకున్న కూనంనేని నేడు(బుధవారం) నామినేషన్‌ను దాఖలు చేయనున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా అసెంబ్లీలో పేదలు, కార్మికులు కర్షకులు సామాన్యుల గొంతును వినిపించేందుకు సీపీఐని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విశాలాంధ్ర దినపత్రిక విలేఖరిగా కొత్తగూడెంలో తన ప్రస్తానాన్ని ప్రారంభించిన కూనంనేని సాంబశివరావు ఆ తరువాత కమ్యూనిస్టు పార్టీలో హోల్‌టైమర్‌గా పనిచేస్తున్నారని వారు గుర్తు చేశారు. 1987లో కొత్తగూడెం మండల ప్రజాపరిషత్ అధ్యక్షునిగా విజయం సాధించారని.. 2009లో కూనంనేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో సీపీఐ తరపున కొత్తగూడెం నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారని చెప్పారు. ఆ తరువాత సీపీఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేశారు.

2022 సెప్టెంబర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివ రావు ఎన్నికయ్యారని నారాయణ అన్నారు. ఆయన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా కూడా కొనసాగుతున్నారని వారు తెలిపారు.

## రూ. కోట్ల విలువైన ప్లాట్ల కబ్జాదారు కాంగ్రెస్‌పార్టీ మంచిర్యాల అభ్యర్థి ప్రేమ్‌సాగర్‌రావు

బాధిత కృష్ణానగర్ ప్లాట్ల ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 7, ప్రభాతవార్త:** కోట్లాది రూపాయలు విలువగల ప్లాట్లను అక్రమించుకుని తమపై దాడులకు, వేధింపులకు పాల్ప డుతున్న మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావుపై కాంగ్రెస్ అధిష్టాన వర్గం, ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని బాధిత కృష్ణానగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ డిమాండ్ చేసింది. లేని పక్షంలో ఆయనపై 550 మంది బాధితులు ఎన్నికల్లో పోటి చేస్తారని హెచ్చరించారు. మంగళవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ ప్రతినిధులు వి.సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, భవనేశ్వర్‌రెడ్డి, లక్ష్మి, సువర్ణ, పరుశురామ్, సాల్మన్ తదితరులు మాట్లాడుతూ కాప్రా రెవెన్యూ మండలం పరిధిలోని వంపుగూడలోని 62 ఎకరాల్లో వేసిన వెంచర్లో తాము ప్లాట్స్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రేమ్‌సాగర్‌రావు ఎమ్మెల్సీగా ఉండటంతో ఆయన కళ్లు తమ ప్లాట్స్‌పై పడ్డాయని, తమ ప్లాట్స్ అక్రమించుకోవడమే కాకుండా తమపైన దాడులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## రైళ్లలో టపాసులు, పేలుడు స్వభావ వస్తువులు నిషేధం

**ద.మ.రైల్వే సూచన**

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త :** దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికులు రైళ్లలో టపాసులు, మండే స్వభావం కలిగిన వస్తువులను వెంట తీసుకుని వెళ్లొద్దని ద.మ.రైల్వే సూచించింది. రైళ్లలో, రైల్వే స్టేషన్లలో ఇలాంటి పదార్థాలను తీసుకుని వెళ్లడం వల్ల ప్రయాణికుల భద్రతకు తీవ్ర ముప్పుగా పరిగణించడమే కాకుండా ప్రాణాపాయం ఏర్పడే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంది. ఈమేరకు మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రైళ్లలో పేలుడు స్వభావం కలిగిన పదార్థాలు, టపాసులు వంటి ప్రమాదకర వస్తువులను తీసుకుని వెళ్లడాన్ని నియంత్రించడం కోసం అన్ని ప్రధాన స్టేషన్ల వద్ద రైల్వే భద్రతా సిబ్బంది ప్రత్యేక బృందాలను, క్విక్ రియాక్షన్ బృందాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ బృందాలు సాధారణ దుస్తుల్లో ఉండి స్నిఫర్ డాగ్స్ సాయంతో నిషేధిత వస్తువును తీసుకుని వెళ్లే ప్రయాణికులపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా, నిఘా కోసం సిసిటివిని ఏర్పాటు చేసి 24 గంటల పాటు శిక్షణ పొందిన నైపుణ్యం కలిగిన సిబ్బందితో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రయాణికులకు సురక్షిత రైలు ప్రయాణాన్ని నిర్ధారించడానికి రైలు ప్రయాణికుల సహాయాన్ని కోరుతుందని ద.మ.రైల్వే విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# సంపన్నుల జాబితాలో అడుగుపెట్టారు ..

ఆడవాళ్లేం చేయగలరన్న వారందరి నోళ్లూ మూయిస్తూ.. పదునైన వ్యూహాలతో పోటీ ప్రపంచంలో మేటిగా నిలబడుతున్నారు కొందరు మహిళలు. అవకాశాల్ని అందిపుచ్చుకుంటూ, అడ్డంకులను దాటుకుంటూ సరిహద్దులు దాటేసి మరీ వ్యాపార విస్తరణ చేసేస్తున్నారు. లక్షల కోట్ల సంపదను పోగేస్తూ ఫోర్బ్స్ ధనవంతుల జాబితాల్లో స్థానం సంపాదించుకున్నారు వారిలో...




**వ్యూహారచనతో సాధించారు.... రేణుక జగితియాని**

ఈ ఏడాది ఫోర్బ్స్ వందమంది భారతీయ సంపన్నుల జాబితాలో తొలిసారి అడుగుపెట్టారు రేణుక జగితియాని. రూ. 39,921 కోట్ల విలువైన సంపదతో 44వ స్థానంలో నిలబడ్డారామె. ల్యాండ్ మార్క్ గ్రూపు సంస్థల చైర్మన్ మికీ జగితియానీ ఆమె భర్త. ఒకప్పుడు ఆయన కుటుంబాన్ని పోషించుకోవడానికి లండన్ వీధుల్లో క్యాబ్ నడిపేవారట. తర్వాత అన్న ఆకస్మిక మరణంతో బహ్రెయిన్ చేరి బొమ్మల దుకాణాన్ని నడిపారు. ఆ పదేళ్ల కాలంలో దాన్ని లాభాల బాట పట్టించడమే కాదు.. మరో ఆరు దుకాణాలను తెరిచారు. ఆపై దుబాయ్ కేంద్రంగా ల్యాండ్ మార్క్ గ్రూపుని ప్రారంభించారు. క్రమంగా ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్‌తో సహా ఎన్నో వ్యాపారాల్లోకి అడుగుపెట్టిందీ సంస్థ. వాటిల్లో హోమ్ సెంటర్, బేబీషాప్ మ్యాక్స్ వంటి స్వదేశీ బ్రాండ్లన్నీ ఈ గ్రూపువే. రేణుక 1993లో ఈ గ్రూపు సంస్థల్లో ఉద్యోగినా కెరియర్ ఆరంభించారు. అప్పటికే ఆమె ముగ్గురు పిల్లల తల్లి. 2017లో కంపెనీకి ఛైర్‌విమెన్‌గా ఎంపికయ్యారు. భర్త మరణానంతరం ఆయన నుంచి రూ.40,040 కోట్ల (4.8) బిలియన్ డాలర్ల సంపదను వారసత్వంగా అందుకోవడమే కాదు ఆ సంస్థ పగ్గాలు తీసుకుని లాభాల్లో పరుగెత్తించారు. ముఖ్యంగా మూడు దశాబ్దాలుగా గ్రూప్ కార్పొరేట్ స్ట్రాటజీల్లో కీలకంగా పనిచేశారు. ఇప్పుడు మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలతో పాటు భారత ఉపఖండంలోని 24 దేశాల్లో 2200 స్టోర్లను కలిగి ఉంది. ల్యాండ్ మార్క్ గ్రూపు. దీంతోపాటు ఆమె హోటల్ వ్యాపారం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. రేణుక సంపదా పెరుగుతోంది.




**అతి పెద్ద ట్రాక్టర్ సంస్థగా... మల్లికా శ్రీనివాసన్ ..**

ఫోర్బ్స్ సంపన్నుల జాబితాలో ఈ ఏడాదీ స్థానం సంపాదించుకున్నారు మల్లికా శ్రీనివాసన్. టఫే (ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఆమె 'ట్రాక్టర్ క్వీన్'గానే ఎక్కువ గుర్తింపు పొందారు. 2023 సంవత్సరానికి గానూ 2.84 బిలియన్ డాలర్ల (రూ.23,646 కోట్లు) సంపదతో 100 మంది ధనవంతుల జాబితాలో 83వ స్థానాన్ని అందుకున్నారు. పురుషాధిక్య రంగమైన ఆటోమొబైల్ ఇండస్ట్రీలో మల్లిక ప్రయాణం అంత సులువుగా ఏమీ సాగలేదు. కానీ, పట్టుదలతో అడ్డంకులన్నీ దాటేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి 'ఎకనామెట్రిక్స్'లో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. తర్వాత వార్టన్ స్కూల్ ఆఫ్ పెన్సిల్వేనియా యూనివర్సిటీలో ఎంబిఎ చేసి తిరిగొచ్చారు. వ్యాపార నిర్వహణే లక్ష్యంగా అడుగులేసిన మల్లిక చదువైన వెంటనే టఫేలో జనరల్ మేనేజర్‌గా కెరియర్‌ని ప్రారంభించారు. అతి తక్కువ కాలంలో సంస్థను లాభాల బాటలో నడిపించడమే కాదు.. ఆదాయం, అమ్మకాల పరిమాణంలో భారతదేశపు రెండో అతిపెద్ద ట్రాక్టర్ కంపెనీగా నిలబెట్టారు. 2018లో ఐఎమ్‌టీ, 2022లో ఫ్రెంచ్ సంస్థ ఫారేసియా ఇండియా వ్యాపారల్ని సొంతం చేసుకోవడం ఆమె ప్రయాణంలో మైలు రాళ్లు. మల్లిక ఐఐటి చెన్నై. ఐఎస్‌బి హైదరాబాద్. టాటా స్టీల్, టాటా గ్లోబల్ బెవరేజస్, స్విగ్గీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో బోర్డు మెంబర్‌గానూ ఉన్నారు. ఓ పక్క వ్యాపారం చేస్తూనే మరో పక్క సామాజిక సేవలోనూ సాగిపోతున్నారు. ❑

## ఇది పొదుపు చేయడం కాదు..



ఖర్చు తగ్గించుకోవాలనే తత్వం మన ఆడవాళ్లలో సహజంగానే ఉంటుంది. అందుకే ఏది కొన్నా ఆచితూచి అడుగేస్తాం. అయితే పొదుపు పేరుతో పొర పాట్లు చేయట్లేదు కదా? అందుకు ఉదాహరణలే ఇవి..

▸ సేల్, భారీ డిస్కౌంట్ అని వినగానే షాపులకు పరిగెత్తేస్తున్నారా? కొనుగోళ్లు పెంచుకోవడానికి దుకాణదారులు ప్రయోగించే శాస్త్రవిద్య మనందరికీ తెలిసిందే. ఆఫర్ పెట్టారని అవసరం లేకపోయినా కొన్నారంటే అనవసర ఖర్చు కిందే లెక్క. నిజంగా అవసరం ఉందా? అయితే యాభై, అరవై శాతం తగ్గింపు అని కొనేయక నాణ్యత పరిశీలించుకోండి. తగ్గించిన ధరని కాక అసలెంతో గమనించండి. నిజంగా అందుకు తగినదేనా అని చూసుకున్నాకే కొనండి. లేదంటే పొదుపు కిందకు రాదది. ▸ పెద్ద మొత్తంలో పప్పులు, సరకులు తెచ్చుకోవడం కొందరికి అలవాటు. అలా తెచ్చుకుంటే డబ్బు ఆదా అవుతుందని నమ్మకం. పప్పులు, పిండ్లు త్వరగా పురుగులు పట్టేస్తాయి. కొనేముందే అంత మొత్తం వాడతామా అని చూసుకోండి. తీరా అవి పాడయ్యి పడేస్తున్నామంటే పెట్టిన మొత్తం వృథా అవుతోందనేగా! కాబట్టి, ఎంతవరకూ నిల్వ ఉంటాయి? మనకెంత అవసరం అన్నవి పరిశీలించుకున్నాకే కొనండి. లేదంటే పొదుపు చేయనట్లే? ▸ నాలుగు షాపులు తిరిగి, ఎక్కడ తక్కువ ధరో కనుక్కొని కొంటాం. పక్క పక్కనే ఉండే దుకాణాలైతే కాలి నడకన వెళతాం పర్లేదు. పోనీ బంగారం వంటి పెద్ద వస్తువులైనా తిరగాల్సిందే! కానీ చిన్న చిన్నవాటికీ అదీ ఆటోలు, కార్లలో వెళ్లాల్సి వస్తే వాటికయ్యే ఖర్చూ పరిగణనలోకి తీసుకోండి. రవాణా ఖర్చులు కలిపినా తగ్గితేనే పొదుపు చేసినట్టు మరి. ▸ దేన్నైనా పడేయాలంటే మనకు త్వరగా మనసొప్పదు. దాన్ని తిరిగి ఎలా వాడదామాని ఆలోచిస్తాం. కొన్నిసార్లు వేరే రూపమూ ఇస్తాం. మంచి ఆలోచనే! కట్టుకోని చీరలను డ్రెస్సులుగా కుట్టిస్తాం. తర్వాత ఎన్నిసార్లు వేశారో చూసుకోండి. ఒకట్రెండు సార్ల తర్వాత పక్కన పెట్టారంటే నష్టమే కుట్టినందుకు అయ్యే ఖర్చే ఇప్పుడు ఎక్కువ. పొదుపెక్కడ మరి? ❑

## మీరు చెప్పిందే చెయ్యాలా ?

ఫలానా చదువే చదవాలి. మేం చెప్పిన ఆటలే ఆడాలని పిల్లలపై ఆంక్షలు విధిస్తుంటారు కొందరు తల్లిదండ్రులు. ఈ ప్రవర్తన వారి చిన్న మనసులపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయంటారు నిపుణులు.

▸ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే ఏ పనైనా చురుగ్గా చేయగలరు. ఇందుకు వారు శారీరకంగానే కాదు. మానసికంగానూ బాగుండేలా చూసుకోవాల్సిన బాధ్యత మీదే. ▸ చిన్నారుల భావోద్వేగాలను అర్థం చేసుకోండి.



తరచూ విమర్శించడం, కించపరచడం, కేకలు వేయడం వంటివి వారిలో మానసిక నిర్లిప్తతకు కారణమవుతాయి. స్నేహితుల ముందు తక్కువ చేసి మాట్లాడతే చిన్నబుచ్చుకుంటారు. వారితో స్నేహితుల్లా మెలిగి మంచీ చెడులు చెప్పండి. అప్పుడే మీరు కోరుకున్న మార్పు సాధ్యమవుతుంది. ▸ ఆటపాటల్లో చదువుల్లో చేసే చిన్న చిన్న తప్పులకూ కఠినమైన ఆంక్షలు, మితిమీరిన కట్టుబాట్లూ విధిస్తే.. ఆందోళనకు గురై కుంగిపోతారు. ఈ తీరు వల్ల మీపై వ్యతరేకతను పెంచుకునే అవకాశం ఉంది. ❑

## వెరైటీగా ఫిష్ కేక్..



**కావలసినవి :** శుభ్రం చేసిన చేప ముక్కలు - మూడు కప్పులు (చర్మన,, ముల్లు తొలగించి చిన్న ముక్కలు చేయాలి) , బ్రెడ్ ముక్కలు పొడి -అరకప్పు, నూనె- టేబుల్ స్పూను, స్ప్రింగ్ ఆనియన్ తరుగు - కప్పు, బంగాళ దుంపలు - రెండు మిరియాలపొడి - రెండు టీస్పూన్లు, నిమ్మరసం - రెండు టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు - అరకప్పు, పిచ్చిమర్చి - ఒడు , ఉప్పు- రుచికి సరిపడా

**తయారీ విధానం :** బంగాళదుంపలను ఉడికించి తొక్క తీసి చిదుముకోవాలి. చేప ముక్కలను గిన్నెలో వేసి పచ్చిమర్చిని తరిగి వేయాలి. స్ప్రింగ్ ఆనియన్, కొత్తిమీర తరుగు, ఇదుముకున్న బంగాళదుంపల మిశ్రమం, ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం వేసి ముక్కలు పట్టేలా కలిపి అరగంట పక్కన పెట్టుకోవాలి. అరగంట తరువాత మిశ్రమాన్ని టిక్కీల్లా తయారు చేసుకోవాలి. బ్రెడ్ ముక్కల పొడిలో ఈ టిక్కీలను అద్దాలి. ఇప్పుడు బేకింగ్‌ట్రేకు నూనె రాసి, బ్రెడ్ ముక్కల పొడిలో అద్దిన ఫిష్ కేక్స్‌ను బేకింగ్ ట్రేలో పెట్టి అరగంటపాటు బేక్ చేస్తే ఎంతో రుచికరమైన ఫిష్ కేక్ రెడీ. ❑

## వెజిటబుల్స్ ఎంతో మేలు



అన్ని రకాల పోష కాలు అందాలన్నా, ఆరోగ్యం బాగుండాలన్నా కూరగాయలు ఎక్కువగా తినాలని డాక్టర్లు చెబుతుంటారు. నాన్‌వెజ్ తినేవారితో పోల్సితే వెజిటబుల్స్ తినేవారిలో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు 16 శాతం తక్కువ ఉండడం గమనించారు. వెజిటేరియన్లలో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు తక్కువగా ఉండడానికి కారణం కూరగాయల్లో ఎక్కువ మొత్తంలో ఉండే ఫైబర్ ఈకోలి బ్యాక్టీరియా వృద్ధిని నియంత్రించడమే అని పరిశోధకులు గుర్తించారు. జీర్ణాశయంలో ఉండే ఈకోలి బ్యాక్టీరియా మూత్రనాళంలోకి చేరి మూత్రపిండాలు, మూత్రాశయం పనితీరును దెబ్బతీస్తుంది. ❑

## శ్రీ నింబార్కు

ఆధ్యాత్మికం

**మహాభారత యుద్ధంలో** ఒకానొక సమయంలో తన ప్రియ భక్తుడైన అర్జునుని శపథం నెరవేర్చి అతని ప్రాణాన్ని కాపాడుట కొరకు శ్రీకృష్ణ పరమాత్ముడు తన సుదర్శన చక్రాన్ని సూర్యునికి అడ్డుపెట్టి సూర్యాస్తమయం కాక ముందే సూర్యాస్త సమయమైనట్టు భ్రమింపచేయటాన్ని గూర్చి మనకు తెలుసు. అదే శ్రీకృష్ణ పరమాత్ముడు మరొక్క సందర్భంలో సూర్యుడు అస్తమించిన తర్వాత తన సుదర్శన చక్రాన్ని ఆకాశంలో నిలిపి సూర్యునిలా ప్రకాశింపచేసి ఇంకా సూర్యాస్తమయం కాలేదని ఒక సాధువుని భ్రమింపచేసిన సంఘటనగూర్చి తెలుసుకుందాం.. నియమానంద అను భక్తుడుండే వాడు.ఆయన తల్లి సరస్వతి తండ్రి జగన్నాథుడు వారు తెలుగువారు.ప్రస్తుత బళ్లారి జిల్లాలోనున్న నాయుడు పట్టణంలో నియమానందగా జన్మించాడు. ఆయన పేరు నియమానంద అయినా అతనని 'నింబార్కుడు' అని అంటారు. ఆ పేరు ఎలా వచ్చింది? ఒక రోజు సాయంకాలం ఒక సాధువును నియమానంద తన ఇంటికి భిక్షకు ఆహ్వానించాడు. కానీ సూర్యా స్తమయం తర్వాత భిక్షగైకొనరాదన్న నియమంత తనకున్నదని అందువల్ల రాలేనని ఆ సాధువు చెప్పాడు. ఏ సాధువుకైనా భిక్ష ఇవ్వకుండా తాను, తనవారు భుజించకూడదన్న నియమం నియమానందునికి ఉంది. మరి ఎలా? నియమానిందుడు తన ఇష్టదైవమైన శ్రీకృష్ణుని ప్రార్థించాడు. వెంటనే శ్రీకృష్ణపరమాత్ముడు తన చక్రాన్ని ఆకాశంలో పశ్చిమదిక్కులో ప్రకాశింపచేశాడు. నియమానందుడు ఆ చక్రాన్ని ఒక నింబా వృక్షంపై భాగాన చూపి అదో సూర్యుడు ఇంకా ఉన్నాడు. అస్తమయం కాలేదు అని సాధువును ఒప్పించి భిక్ష ఇచ్చాడు. నింబ అనునది వృక్షం పేరు. దానిపై నుంచి అర్కుడిని (సూర్యుడిని) చూపించాడు. కాబట్టి అతనికి నింబారుకడని పేరు వచ్చింది. ఆయన శ్రీకృష్ణునికి పరమ భక్తుడు. ఆయన జీవితంలో ఎక్కువ భాగాన్ని జన్మస్థానమైన మధురలో గడిపాడు. ధృఢవిశ్వాసమున్న అర్జునుడిని, ప్రహ్లాదుని, నియమానందుడిని ఆపదల్లో ఆదుకొన్న శ్రీకృష్ణ పరమాత్మమనల్ని మాత్రం ఎందుకు ఆదుకోడు? విశ్వాసాన్ని పెంచుకుందాం. దైవ విశ్వాసాన్ని, ఆత్మవిశ్వాసాన్నీ కూడా.

- రాచమడుగు శ్రీనివాసులు

# పూలు తాజాగా ఉండాలంటే..



ఇంటి అలంకరణకు ఎక్కువగా రోజా పూలు, లిల్లీ పూలు.. వంటివి ఉపయోగిస్తూ ఉంటారు. అవి కొన్ని ఇంటికి తీసుకొచ్చాక చూస్తే కొన్ని వాడిపోతూ ఉంటాయి. మరికొన్ని అప్పటికే పాడై ఉంటాయి. అందుకే ఇంటి అలంకరణ కోసం ఉపయోగించే పూలు ఎక్కువ కాలం తాజాగా ఉంటూ పరిమళాలు వెద జల్లాలంటే వాటిని కొనే సమయం నుంచే జాగ్రత్తలు తీసుకోవడం మొదలుపెట్టాలి. అప్పుడే అవి మనం కోరుకున్నట్లు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి.

▸ మీరు రోజాపూలు కొనడానికి వెళ్లినప్పుడు పూల రెక్కలన్నీ కలిసి కాడ పైన ఉబ్బెత్తుగా ఏర్పడే నిర్మా ణాన్ని ఒక్కసారి పరిశీలించండి. దాన్ని నొక్కి నప్పుడు అది మరీ మెత్తగా అనిపిస్తే ఆ పూలు పాతవని అర్థం. అలాకాకుండా కాస్త మెత్తగా, కాస్తా గట్టిగా అనిపిస్తే అవి తాజా పూలని అర్థం. ▸ అలాగే ఎక్కువ రకాల పువ్వులు తీసుకున్నప్పుడు వేటికవి విడివిడిగా ప్యాక్ చేయించుకోవాలి. అలా చేస్తే ఇంటికి చేరుకున్న తర్వాత వాటిని సులువుగా విడదీసుకోవచ్చు. పువ్వులు కూడా నలిగి పోకుండా ఉండటానికి ఆస్కారం ఉంటుంది.



▸ ఫ్లవర్ వాజుల్లో నీళ్లలో ఉంచే పువ్వులకు కాండం ఎంతవరకు నీటిలో మునుగుతుందో చూసుకుని దాని కింద ఉండే ఆకులు తీసేయాలి.ఇలా చేయడం వల్ల నీళ్లుశుభ్రంగా ఉంటాయి. ▸ మీరు తీసుకువచ్చిన పువ్వుల కాండాలు కూడా సరిచూసుకోవాలి. అవి విరిగి ఉన్నా.. లేక చివర్లు కాల్చినట్టు ఉన్నా.. ఎండిపోయినట్టు ఉన్నా.. వాటిని కట్ చేయాలి. కత్తిరించిన తర్వాత వాటిని ఫ్లవర్ వాజ్‌లో పెట్టేంత వరకూ నీటిలో ఉంచాలి. ▸ ఫ్లవర్‌వాజ్‌లు కూడా శుభ్రంగా ఉంటేనే పూలు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి. అందుకే సబ్బు, వేడినీళ్లను ఉప యోగించి ఫ్లవర్‌వాజ్‌లను కడగాలి. ▸ కొన్ని పువ్వులు మొక్కల నుంచి వేరు చేసినా అవి పెరుగుతూ ఉంటాయి. అలాగే కొన్ని రకాల పువ్వు లు ఎక్కువగా నీటిని పీల్చు కుంటాయి. ఈ క్రమంలో- పువ్వుకు అవసరమయ్యే పోషకాలు నీటి ద్వారానే అందుతాయి కాబట్టి వాటికి ఇవ్వాల్సిన పోషకాలను నీటిలో కలిపి ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలి. ఎప్పటికప్పుడు నీటిని మార్చాలి. ▸ వాడిపోతున్న రెక్కల్ని తీసేయాలి. ఫ్లవర్ వాజ్‌లో ఉండే నీళ్లు ఏ మాత్రం జిగురుగా అనిపించినా వెంటనే మార్చేయాలి. ▸ నేరుగా ఎండ పడే చోట, ఎక్కువ ఉష్ణోగ్రత ఉండే చోట పువ్వులు ఉంచకూడదు. ❑

## మొక్కలకి నారింజ తొక్క !



నారింజ పండులోని ప్రతిభాగమూ మనకు మేలు చేసేదే. పండు అందానికీ, ఆరోగ్యానికీ తోడ్పడుతుంది. తొక్కలు చర్మ, కేశ సంరక్షణలో సాయపడతాయి. అంతేకాదు ఇవి మొక్కలకీ మేలు చేస్తాయని తెలుసా?

▸ ఒక గ్లాసు నీటికి కప్పు ఎండిన నారింజ తొక్కలను కలిపి 10 నిమిషాలపాటు మరిగించండి. ఆరిన తర్వాత నీటిని వడకట్టి మొక్కలపై స్ప్రే చేయండి. ప్రతి 3-4 రోజులకోసారి ఇలా చేస్తే చీమలు, గొంగలి పురుగు, తెల్లపురుగు వంటి వాటి నుంచి విముక్తి లభిస్తుంది.ఇండోర్ మొక్కలకీ దీన్ని వాడొచ్చు.

▸ తొక్కల్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి మొక్కల మొదల్లో వేయండి. వీటి నుంచి వచ్చే సిట్రస్ వాసనకి క్రిమి కీటకాలు దరిచేరవు. వేళ్ల తొలిచే పురుగులు నశిస్తాయి. ఇంకా దీనిలో ఉండే న్యూట్రియంట్లు మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి సాయపడతాయి. అయితే ఎండిన ప్రతిసారీ లేదా సుమారు రెండు వారాలకోసారి వీటిని మార్చాల్సి ఉంటుంది. కుళ్లాయి కదా అని గుజ్జుతో సహా మాత్రం వేయకండి. మేలు జరగకపోగా మొక్కల కీడుకే అవకాశమెక్కువ. ❑

# సమయాన్ని వృథా చేస్తున్నారా ..

మనకు తెలియకుండా చేసే కొన్ని ఆలోచనలు, పనుల వల్ల మన సమయం వృథా అవుతుంది. దాంతో అనుకున్నది సాధించలేం. మరి సమయాన్ని మింగేసే ఆ పనులేంటో చూద్దామా..

**ఎదురుచూడొద్దు:** ఎవరో వస్తారని, మనకు స్ఫూర్తి కలిగిస్తారని, ఆశించొద్దు. మీరు చేసే పనులు తీసుకునే నిర్ణయాల నుంచి కొత్త ఆలోచనలు పుట్టుకువస్తాయి. అంతగా ప్రాధాన్యం లేని విషయాల గురించి అతిగా ఆలోచించి సమయం వృథా చేసుకోవద్దు.

**అన్నీ చేయానలుకోవడం :** ప్రతిదీ మీరే చేయాలనుకుంటే చివరకు ఫలితాలు ప్రతికూలంగానే వస్తాయి. నిస్సత్తువతో నీరసించిపోతారు. కాబట్టి పనులను పంచడం నేర్చుకోండి. మీ వంతు సాయం చేయడం, తీసుకోవడం లాంటివి తప్పనిసరి.

**ఏమనుకుంటారో అని :** మీకు ఏది మంచిదనిపిస్తే దాన్ని చేయండి. అంతే తప్ప మీరు చేసే పనుల వల్ల ఇతరులు ఏమనుకుంటారో అని సందిగ్దం వద్దు. మీ మనసుకు నచ్చిన పని చేయండి. అప్పుడే ఆనందంగా ఉంటారు.

**అసంపూర్తి పనులు :** వీటివల్ల శ్రమ, సమయం రెండూ వృథా అవుతాయి. మీరు చేయగలననే పనినే ఎంచుకోండి. లేదంటే వదిలేయండి.



**అందరినీ మెప్పించలేరు:** ప్రతి ఒక్కరినీ సంతోషపెట్టడం సాధ్యం కాదు. ఎవరికివారు ప్రత్యేకం. కాబట్టి అందరినీ మెప్పించాలనుకోవడం మూర్ఖత్వం అవుతుంది. ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోవడం వల్ల చేదు, బాధకర సంఘటనలు తప్ప ఒరిగేదేమీ లేదు.ఇది మీలో అసూయ, అభద్రతను పెంచుతుంది.

**పర్‌ఫెక్షనిజమ్ :** ఒక ప్రణాళిక లేకుండా, ఎలాంటి సన్నద్ధత చేయకుండా పర్‌ఫెక్షన్ కోసం ఎదురుచూడొద్దు. మీకేది వచ్చో, ఎంత వచ్చో ముందుగా ప్రయత్నించాలి. ❑

## ఈ ఐస్‌క్రీమ్‌తో బరువు పెరగరు



ఈ ఐస్ క్రీమ్‌తో బరువు పెరగరు వేసవి కాలంలో చల్లచల్లని నోరూరించే ఐస్‌క్రీమ్ తినాలని ఎవరికి అనిపించదు. అయితే సాధారణంగా బయట తయారు చేసే ఐస్‌క్రీమ్స్‌లో చక్కెర అధిక మొత్తంలో ఉంటుంది. తక్కువ కార్బోహైడ్రేట్లుండే ఆహారం తీసుకుంటూ బరును అదుపులో ఉంచుకునేవారు బయట తయారుచేసే పుల్లీ షుగర్ లోడెడ్ ఐస్‌క్రీమ్స్‌ని తినడం వల్ల మొదటికే మోసం వస్తుంది. మరి, అలా జరగకుండా ఉండాలంటే ఐస్‌క్రీమ్ మానేయాలా అంటారా? ఏం అక్కర్లేదు. చక్కెర వాడకుండా ఇంట్లోనే తయారుచేసే షుగర్ ఫ్రీ ఐస్‌క్రీమ్‌ను తీసుకుంటే అటు ఐస్‌క్రీమ్ తినాలన్న కోరిక తీరుతుంది. ఇటు బరువు పెరుగుతామన్న భయమూ ఉండదు. అలాంటి ఓ షుగర్ ఫ్రీ ఐస్‌క్రీమ్ రెసిపీనే ఇది.

**కావల్సినవి :** స్ట్రాబెర్రీలు -6, అరటి పండ్లు-10, గింజలు - 1 టేబుల్‌స్పూన్ (గుమ్మడి, అవిసె, గింజలు కలిపి తీసుకోవాలి. ఇవి రక్తంలో చక్కెర స్థాయుల్ని తగ్గించడంలో తోడ్పడతాయి) వాల్‌నట్స్- 1 టేబుల్ స్పూన్, వెన్న తొలగించిన పెరుగు - 5 కప్పులు , తేనె-6 టీస్పూన్లు ఐస్‌క్రీమ్ మౌల్డ్ సెట్ - 6 మౌల్డ్స్ ఉన్నది తీసుకోవాలి.

**తయారీ...** ❖ ముందుగా పండ్లు, గింజలు, వాల్‌నట్స్.. అన్నీ మిక్సీ జార్‌లోకి తీసుకొని నీళ్లు పోసుకుంటూ అన్నీ చిన్న ముక్కలుగా (స్మూతీలా కాకుండా) మిక్సీ పట్టుకోవాలి. ❖ ఇప్పుడు ఐస్‌క్రీమ్ మౌల్డ్స్‌లలో సగం వరకు పెరుగు నింపి, అందులో ఒక్కో టీస్పూన్ చొప్పున తేనె వేసి. దానిపైన మిక్సీ పట్టుకున్న పండ్ల మిశ్రమంతో మౌల్డ్స్‌ని నింపాలి. ❖ ఆపై మౌల్డ్ స్టిక్ సహాయంతో ఒక్కోమౌల్డ్‌లోని మిశ్రాన్ని బాగాకలిపి మౌల్డ్‌ని బిగించేయాలి. ❖. ఈ సెట్‌ని డీప్ ఫ్రీజర్‌లో పెట్టి అది పూర్తిగా గడ్డకట్టేంత వరకూ ఉండాలి. అంతే ఎంతో బేస్టీగా, కూల్‌కూల్‌గా, నోరూరించే ఐస్‌క్రీమ్ తయారైనట్టే! దీన్ని ఒకసారి టేస్ట్ చేస్తే మళ్లీ తయారుచేసుకొని తినాలనిపించడం ఖాయం. ❑

## రక్తపోటు అదుపులో..

కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే రక్తపోటు సాధారణంగా ఉండేలా చూసుకోవచ్చు.

▸ సోడియం, పొటాషియం సమతౌల్యం కోసం శుద్ధి చేయని నల్ల ఉప్పు లేదా రాతి ఉప్పు వాడాలి. తెల్లని ఐయో డైజ్డ్ ఉప్పులో సోడియం మాత్రమే ఉంటుంది. ఆ ఉప్పులో పొటాషియం ఉండదు. ▸ బాగా వేగించిన ఆహారపదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్ పోషకాలను గ్రహించనీయవు. ఈ ఫుడ్స్ సోడియం, పొటాషియం శాతాన్ని, నీటి శాతాన్ని మారుస్తాయి. దీని ఫలితంగా రక్తపోటులో హెచ్చుతగ్గులు వస్తాయి.

▸ ఇంటి వద్ద తయారుచేసుకున్న పచ్చళ్లలో ఉండే ఆరోగ్యకర బ్యాక్టీరియా రక్తపోటును అదుపులో ఉంచడంలో సాయపడుతుంది. అలాగే రకరకాల చిరు, పప్పు ధాన్యాలతో తయారైన పాపడ్స్‌లోని నల్ల మిరి యాలు, జీలకర్ర ఆరోగ్యానికి మంచి చేస్తాయి.



▸ రక్తపోటు అదుపులో ఉంటే చాలా అనా రోగ్యాలు దరిచేరవు. సరిపోను నిద్ర, విశ్రాంతి శరీరానికి చాలా అవసరం. ▸ రోజూ కాసేపు నడవడంవల్ల రక్తపోటు సాధరణంగా ఉంటుంది. కార్డియో, యోగ వంటి వ్యాయామాలు దీర్ఘకాలికంగా రక్తపోటును నియంత్రిస్తాయి. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522.,RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.